సమావేశము - VII
వాల్యూము - I
సెం. 1

వెల : రూ. 22-50
11 మార్చి, 2017
శనివారం,
(శక సం. 1938,
ఫాల్గుణం - 20)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | సభా కార్యక్రమము | ... | 1 |
| 2. | ప్రభుత్వ తీర్మానము :<br>తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి | ... | 1 |
| 3. | సభా సమక్షంలో పెట్టబడిన పత్రాలు | ... | 2 |
| 4. | ప్రకటన :<br>గవర్నరు ప్రసంగపు నిజప్రతిని సభాసమక్షంలో ఉంచడం గురించి | ... | 2 |
| 5. | సభా కార్యక్రమము :<br>వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 4 |
| 6. | అంచనాల కమిటీ నివేదిక సమర్పణ | ... | 5 |
| 7. | ప్రకటన :<br>గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానమునకు సవరణల స్వీకరణ గురించి | ... | 6 |
| 8. | గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై -చర్చ | ... | 6 |
| 9. | గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై -చర్చకు<br>ముఖ్యమంత్రిగారి ప్రత్యుత్తరము | ... | 29 |
| 10. | ప్రకటన :<br>గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానమునకు సవరణల గురించి | ... | 44 |

# తెలంగాణ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎన్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## ( ఏడవ సమావేశము – మొదటి రోజు)

## శనివారం, మార్చి 11, 2017

**(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)**

**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

### సభా కార్యక్రమము

MR. SPEAKER:- Please resume your seats.

నిన్న గౌరవనీయులైనటువంటి గవర్నర్‌గారి ప్రసంగం సందర్భంగా, గవర్నర్‌గారిని చాలా హుందాగా రిసీవ్ చేసుకొని, హుందాగా వ్యవహరించాలనే విషయాన్ని స్పీకర్‌గా నేను అన్ని పార్టీల పెద్దలకు అపీల్ చేయడం జరిగింది. మన రూల్స్‌లో కూడా ఉన్నాయి. గతంలో బి.ఏ.సిలో కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది. కానీ, నిన్న కాంగ్రెస్ పెద్దలు వారికి ఉండేటువంటి హక్కును వినియోగించుకొని వాకౌట్ చేసి వెళ్లడం జరిగింది. టి.డి.పి. సభ్యులు మాత్రం గవర్నర్‌గారి ప్రసంగం కొనసాగుతున్నంతసేపు కూడా ఇంటరప్ట్ చేశారు. గవర్నర్‌గారి ప్రసంగం విషయంలో మనం ఏ సాంప్రదాయాన్ని అయితే కొనసాగించాలనుకున్నామో, మనదైనటువంటి తెలంగాణ మొదటి రాష్ట్రంలో, అద్భుతంగా సాగుతున్నదనేటువంటి పరంపరను కొనసాగించాలనేటువంటి విషయానికి భిన్నంగా ప్రవర్తించి అంతరాయాన్ని కలిగించడం మంచిది కాదు.

**శ్రీ టి.హరీష్ రావు (నీటిపారుదల శాఖ మంత్రి):-** బి.ఏ.సి. సమావేశంలో అన్ని పార్టీల వారం కలసి ఒక నిర్ణయం తీసుకున్నాము. మనది కొత్త రాష్ట్రం. మనం ఒక మంచి సాంప్రదాయాన్ని నెలకొల్పుదాము. ఎన్ని రోజులైన చర్చిద్దాము. ఏ అంశాన్ని అయినా చర్చిద్దాము. గవర్నర్ గారు వచ్చినప్పుడు మాత్రం పార్లమెంటరీ సాంప్రదాయాలను కాపాడే విధంగా గవర్నర్ ప్రసంగాన్ని నిర్వహించాలని గతంలో మనం నిర్ణయం తీసుకున్నాము. మీరు ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగా స్వయంగా మీరే అన్ని పక్షాల నాయకులకు ఫోన్ చేసి రిక్వెస్ట్ చేసిన తర్వాత కూడా వారు మీ మాటను గౌరవించకపోవడం అంటే ఆ ఛైర్‌ను అగౌరవపరచడం అవుతుంది. కాంగ్రెస్ పార్టీ వారు వాకౌట్ చేసి వెళ్లారు. కానీ, తెలుగుదేశం పార్టీ సభ్యులు మాత్రం సభలో కూర్చొని రేవంత్‌రెడ్డిగారు, సండ్ర వెంకటవీరయ్య గారు పదే పదే నినాదాలను చేయడం, గవర్నర్ గారి ప్రసంగాన్ని ఇంటరప్ట్ చేసే విధంగా వారు వ్యవహరించడం నిజంగా చాలా బాధాకరం. సభలో ఈ రోజు మీరు ఎంతసేపు అయినా, ఏ సభ్యుడు అయినా మాట్లాడవచ్చు, ఏ అంశం గురించి అయినా మాట్లాడవచ్చు. శాసనసభ చరిత్రలో ఎప్పుడు జరగనంత కాలం మనం వింటర్ సెషన్ జరుపుకున్నాము. నిన్న బి.ఏ.సి సమావేశం మీ సమక్షంలో జరిగినప్పుడు సభను ఎక్స్‌టెండ్ చేయాలని సభ్యులు కోరగా "yes, the Government is ready" అని చెప్పడం జరిగింది. అయినా కూడా ఇంటరప్ట్ చేయడం అనేది కరెక్ట్ కాదు. మంచి సాంప్రదాయాన్ని నెలకొల్పడం కోసం ఆ ఇద్దరి సభ్యుల మీద చర్యలు తీసుకోవలసినదిగా నేను మిమ్మల్ని విజ్ఞప్తి చేస్తున్నాను.

గవర్నర్‌గారి ప్రసంగాన్ని పదేపదే ఇంటరప్ట్ చేస్తూ, గౌరవ స్పీకర్‌గారు కూడా ఫోన్ చేసి ప్రత్యేకంగా రిక్వెస్ట్ చేసిన తర్వాత కూడా స్పీకర్‌గారి మాటను గౌరవించకుండా గవర్నర్ గారి ప్రసంగానికి పదే పదే అంతరాయాన్ని కలిగించినందుకు,

### ప్రభుత్వ తీర్మానము

### తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

I beg to move that under Sub Rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, the following Members be suspended from the service of the House for this Session.

Sri A. Revanth Reddy

Sri Sandra Venkata Veeraiah

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO THE CONGRESS PARTY)

MR.SPEAKER: Motion Moved.

The question is :

"That the Members named by the Minister be suspended from the service of the House for this Session.

(PAUSE)

The motion was carried and the Members named by the Minister are suspended from the service of the House for this Session.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్ః–** కాంగ్రెస్ సభ్యులు ప్రొటెస్ట్ చేశారు. బాయికాట్ చేశారు. కానీ, తెలుగుదేశం పార్టీ వారు ప్రొసీడింగ్స్ మొత్తం ఇంటరప్ట్ చేయడమనేది సరైన విధానం కాదు. ఆ సాంప్రదాయాన్ని కొనసాగించడానికి సభ ఒప్పుకోదు. Please resume your seats.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

I am requesting the Members suspended to vacate the House

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

కాంగ్రెస్ పార్టీగా మీ స్టాండ్ స్పష్టం చేశారు. మీరు వెళ్లిపోయారు. కానీ, రిపీటెడ్‌గా నిన్న గవర్నర్‌గారి ప్రసంగం కొనసాగుతున్నంతసేపు కూడా అదే పనిగా ఇంటరప్ట్ చేశారు. నేను గౌరవ సభ్యులతో, పార్టీల పెద్దలతో కూడా ముందే మాట్లాడి అప్పీల్ చేశాను. స్టాండిగ్ రూల్స్ ఉన్నాయి. బి.ఏ.సిలో కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఒకమాటగా, ప్రొటెస్ట్‌గా డిసెంట్ తెలియజేస్తే తెలియజేయవచ్చు కానీ, రన్నింగ్ కామెంట్రీ లాగా గవర్నర్‌గారి ప్రసంగం కొనసాగుతున్నంతసేపు కూడా అదే పనిగా ఎంటైర్ హౌస్ అటెన్షన్‌ను డిస్టర్బ్ చేసే విధంగా ప్రవర్తించడం మంచిది కాదు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

I am requesting the Members suspended to vacate the House.

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO THE CONGRESS PARTY)

The paper included in the agenda is deemed to have been placed.

### సభా సమక్షంలో పెట్టబడిన పత్రాలు

"A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meting held on 10th March, 2017".

### ప్రకటన :

### గవర్నరు ప్రసంగపు నిజప్రతిని సభాసమక్షంలో ఉంచడం గురించి

I have to acquaint the House that on 10th March, 2017, the Hon'ble Governor was pleased to Address the Members of this House. A true copy of the Address has been laid on the Table of the House.

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO THE CONGRESS PARTY)

10.10 ఉ. **శ్రీ కె.జానా రెడ్డి (నాగార్జున సాగర్)ః–** సభా సంప్రదాయం మరియు సభా మర్యాదల విషయాల్లో ప్రభుత్వం తీసుకునే నిర్ణయం విషయంలో, గతంలో ఇదే గవర్నరు ఆధ్వర్యంలో చాలా సభల్లో జరిగిన తీరును ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఒక నిర్ణయం తీసుకునే ముందర మిగతా పక్షాల అభిప్రాయాన్ని, వారి సలహాల్ని మీరు వినాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకవేళ మీరు దాన్ని అంగీకరించకపోతే అది వేరే విషయం. హిమాచల్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఏదైనా అసమ్మతిని కానీ, అభిప్రాయాన్ని కానీ వెలిబుచ్చడం స్వేచ్ఛా రాజ్యంలో ఆమోదించవలసిన విషయమని అన్నారు. అబ్‌స్ట్రక్షన్ అనేది మీ రూల్స్‌లో ఉన్న డెకోరమ్ అండ్ డీసెన్సీకి సంబంధించినందువల్ల ఆ డెకోరమ్‌ను సరిగ్గా పాటించాలని మీరు పదే పదే విజ్ఞప్తి చేసినా ఉల్లంఘించిన పరిస్థితులు ఈ రెండింటిని గమనించి అప్పుడు ఎలాంటి చర్య తీసుకోవాలన్నది ఆలోచించాలి. కేవలం కక్షతోనో లేదా సభ్యులను భయభ్రాంతులు చేయాలనే ఉద్దేశంతోనో చేసే ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధము, కాబట్టి ప్రభుత్వము పునరాలోచించాలి. అనేక విషయాల గురించి నేను చెప్పాల్సిన అవసరం లేదు. ఇదే సభలో ఎన్నిసార్లు గందరగోళం జరిగింది, అక్కడ కూర్చున్న సభ్యుల్లో ఎంతమంది ఏవిధంగా వ్యవహరించారు, ఆ వ్యవహరించిన తీరుకు నాటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంది, కనీసం వాటి మీద మాట్లాడిన సందర్భం కూడా లేదు. అప్పటికప్పుడు గందరగోళాన్ని సర్దుబాటు చేసి సభను కొనసాగించి, సభ్యులను గమనించే విధంగా, వాళ్లు ఆత్మ పరిశీలన చేసుకునే విధంగా చూసిన విషయం ఈ సభకు తెలుసు. మీ అందరికీ తెలుసు. మాకు సంబంధించినంత వరకు ఈ విషయాన్ని అబ్‌స్ట్రక్ట్ చేయాలని లేదా డెకోరమ్‌ను పాటించకుండా ఉండాలని కానీ మా ఉద్దేశం కానే కాదు. ప్రభుత్వం వైపు నుంచి పాలసీ విధానాల్లో, గవర్నర్ ప్రసంగంలో ఈ అంశాలు రానందున మా బాధను ఆ రూపంలో వ్యక్తపరుస్తూ,

బయటకు వెళ్లాము. కానీ ఆ విషయాన్నే తీవ్రంగా పరిగణిస్తూ, ప్రజలను ప్రజా సమస్యల గురించి మాట్లాడకుండా చేయడమే అని, మా ఇష్టం వచ్చినట్లుగా మీరు మాట్లాడాలి, మాకు అనుగుణంగా మీరు వ్యవహరించాలే తప్ప ఇతర అభిప్రాయాలను వ్యక్తపరచాల్సిన అవసరం లేదనే దానికి సంకేతంగా వెళుతోంది. అందుకే ఈ విషయం మీద పునరాలోచించి ఆ సభ్యుని యొక్క డెకోరమ్ మరియు డీసెన్సీని మెయిన్‌టేన్ చేయడానికి మీరు చెప్పే సూచనలు ఏమిటో ఎవరు ఎలా పాటించకుండా ఉండాలో అలాంటిదే అబ్‌స్ట్రక్షన్ అంటే. గవర్నర్ ప్రసంగములో బల్లలు చరచడము అబ్‌స్ట్రక్షన్ కాదా? ఇక్కడ డెకోరమ్ పాటించినట్లా అధ్యక్షా? అందుచేత ఈ విషయాలను మరొక్కసారి గమనించి ఇతర పార్టీల అభిప్రాయాలను, సలహాలను తీసుకొని తగిన నిర్ణయం తీసుకొని, పునరాలోచించాలని నేను మనవి చేస్తున్నాను.

**శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట)ః–** నిన్న గౌరవ గవర్నరు గారు ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగం సందర్భంగా కొంత మంది సభ్యులు ఉపన్యాసాన్ని అడ్డుకున్నారని ఈ రోజు తీర్మానం పెట్టడం జరిగింది. వాస్తవంగా అనేక చట్ట సభల్లో అనేకమార్లు రాష్ట్రపతి ప్రసంగించినప్పుడు కానీ గవర్నరు ప్రసంగించినప్పుడు కానీ సీట్లో కూర్చొని అనేక రకాలుగా కామెంట్లు చేసే విషయం జరుగుతూనే ఉంది. సభలో ఏదైనా మాట్లాడితే సస్పెండ్ చేస్తామని మీరు ఆ రకంగా రూలింగ్ ఇచ్చినట్లైతే బాగుండేది. అలాంటి రూలింగ్ ఏమీ ఇవ్వకుండా సస్పెండ్ చేయడం అనేది మంచి సంప్రదాయం కాదు. ఇదే శాసన సభలో ఈ రోజు అధికారంలో కూర్చున్న శాసనసభ్యులు కానీ, ప్రతిపక్షాలు కానీ గవర్నర్ గారి వద్దకు వెళ్లి ఆయన టేబుల్‌ను, కుర్చీని, మైక్‌ను విరగొట్టిన సందర్భం కూడా ఈ సభలో జరిగింది. సీట్లో కూర్చొని తమ నిరసన తెలియజేసే హక్కు సభ్యులకు ఉంటుందని నేను మనవి చేస్తున్నాను. ఉదాహరణకు గవర్నరు గారు తప్పులతో కూడిన ప్రసంగం చేస్తున్నప్పుడు సీట్లలో కూర్చొని నిరసన తెలిపే హక్కు సభ్యులకు తప్పకుండా ఉంటుంది. వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడినప్పుడు కూడా లేచి నిరసన తెలియజేసే హక్కు ఉంటుంది. వాళ్లు ఆ రకంగా కూడా సీట్ల నుంచి కదలకుండా అప్పుడప్పుడు కామెంట్ చేసినందుకు గాను ఇంత పెద్ద శిక్ష మంచిది కాదు, మన సభకు కూడా మంచిది కాదు. బయటకు వెళితే కూడా బాగోదు. కాబట్టి నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను, ఒకవేళ ప్రభుత్వం వినకపోతే మీ విచక్షణాధికారాన్ని ఉపయోగించుకొని సస్పెన్షన్‌ను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. రానున్న రోజుల్లో ఈ రకంగా సంఘటనలు రాకుండా మీరు ముందే రూలింగ్ ఇవ్వండి. ఇదే సభలో గవర్నర్ మాట్లాడుతున్నప్పుడు ప్లకార్డులు ప్రదర్శించే వాళ్లము. అనేక రకాలుగా గొడవ చేసే వాళ్లము. అలాంటిదేమీ నిన్న జరగలేదు, చాలా ప్రశాంతంగా జరిగింది. గతంలో గవర్నరు ప్రసంగాలతో పోలిస్తే ఇప్పుడు మన గవర్నర్ ప్రసంగం చాలా బాగా జరిగింది. ప్రజాస్వామ్యంలో ఆ మాత్రం నిరసన తెలిపే హక్కు కూడా ఉండకూడదంటే మంచిది కాదు. కచ్చితంగా ఇది మంచి సంప్రదాయం కాదు, ప్రభుత్వం కూడా పునరాలోచించాలి, ఈ రకంగా చేయడం సభకు కూడా హుందాతనం కాదని నేను మనవి చేస్తున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం)ః–** ఉభయ సభలను ఉద్దేశించి నిన్న గవర్నరు గారు ప్రసంగించారు. అంతకు ముందే మీరు సభ ప్రశాంతంగా నడిచేందుకు గాను అందరికీ విజ్ఞప్తి చేశారు. సభ కూడా ప్రశాంతంగానే నడిచింది. ఈరోజు ఇద్దరు సభ్యులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. పోడియం దగ్గరకు వెళ్లడం గురించి, గతంలో బి.ఎ.సి.లో కూడా మనం అనుకున్న మాట వాస్తవమే. కానీ, నిన్న ఎవరి స్థానాల్లో వారు కూర్చొని కామెంట్ చేశారే తప్ప ఎవరు కూడా ముందుకు వెళ్లలేదు. ఈ సస్పెన్షన్ మీద ప్రభుత్వం పునరాలోచన చేయాలని సి.పి.ఎం. పార్టీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ టి. హరీష్ రావుః–** గౌరవ సభ్యులు రాజయ్య గారు స్పష్టంగా చెప్పారు. గవర్నర్ గారి ప్రసంగంలో మాత్రం మనం డెకోరమ్ మెయిన్‌టెన్ చేద్దామని బి.ఎ.సి. సమావేశంలో మనం చర్చించుకున్నాము. క్రొత్త రాష్ట్రము, క్రొత్త శాసన సభ ఉన్నతమైనటువంటి సాంప్రదాయాలు నెలకొల్పే విధంగా ముందుకు వెళ్లాలని మీ ఆధ్వర్యంలో అందరం కలిసి నిర్ణయం తీసుకున్నాము. ప్రజా సమస్యలను చర్చించకూడదనో, ప్రజా సమస్యల్ని ప్రక్కకు తీసుకువెళ్లడానికో ప్రభుత్వం సిద్ధంగా లేదు. పోయిన సమావేశాల్లో మీరు చాలు అనే వరకు మేము సభ జరిపాము. మీరు ఏ అంశం లేవనెత్తినా, ఎన్ని రోజులు మాట్లాడదామన్నా ప్రభుత్వం మాట్లాడ్డానికి, సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉందని చెప్పాము. డెకోరమ్ మెయిన్‌టెన్ చేయని సభ్యుల మీద ప్రభుత్వం చర్య తీసుకోవలసి వస్తుందని మనం బి.ఎ.సి.లో చెప్పుకున్నాము. ప్రతి సభ్యుడికి మీరు ఫోన్ చేసి విజ్ఞప్తి కూడా చేశారు. మీ పైన కూడా గౌరవం ఉంచక, ఛైర్‌ను కూడా అగౌరవ పరిచే విధంగా వారు చేయడం వల్లనే అలాంటి చర్య తీసుకున్నాము తప్ప వేరే ఉద్దేశము లేదు. గతంలో కూడా ఈ విధంగా జరిగిందని గౌరవ సభ్యులు అంటున్నారు. అప్పుడుండే పరిస్థితులు మీ అందరికీ తెలుసు. మన తెలంగాణ వాణిని వినిపించడానికి మనకు అవకాశం ఉండేది కాదు. కాబట్టి నిరసన చెప్పి ఉండొచ్చు. కానీ ఇప్పుడు ఈ సభలో ఎవరైనా, ఎప్పుడైనా,

ఎంత సేపైనా మాట్లాడే అవకాశం ఉంది. గతంలో తెలంగాణ పదమే ఈ సభలో నిషేధించబడింది. తెలంగాణ అంటే మాట్లాడనీయనటువంటి ఒక ప్రత్యేక పరిస్థితి గతంలో ఉండేది. బి.ఎ.సి.లో మీరు అడిగిన ప్రతి విషయాన్ని చర్చించి సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పుడు ఈ రకంగా గవర్నర్ గారి ప్రసంగాన్ని జరగకుండా అడ్డు తగలడం చాలా దురదృష్టకరము. ఒక మంచి సంప్రదాయాన్ని నెలకొల్పడం కోసమే మా ప్రయత్నం. ఇప్పటికైనా ఆ సభ్యులను బేషరతుగా ప్రభుత్వానికి క్షమాపణ చెప్పమనండి. తప్పకుండా ప్రభుత్వం పునరాలోచిస్తుంది. గౌరవనీయులు కిషన్ రెడ్డి గారు కూడా ఆలోచించాలి. మహారాష్ట్రలో గవర్నర్ గారి ప్రసంగానికి అడ్డు తగిలితే రెండు సంవత్సరాలు సస్పెండ్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీలో ఏమి జరిగిందో గౌరవ సభ్యులు కొంచెం ఆలోచించాలని కోరుతున్నాను. గౌరవనీయులు పెద్దలు జానారెడ్డి గారు కూడా వాస్తవంగా ఆలోచించాలి. నిన్న మీరు వాకౌట్ చేశారు. మీరు ప్రధాన ప్రతిపక్షం వారు.

10.20 ఉ. నిన్న మీరు వాకౌట్ చేశారు. వాస్తవంగా ప్రధాన ప్రతిపక్షం వాకౌట్ చేసింది. ఈ రోజు మీరు మాట్లాడిన తరువాత ప్రభుత్వ సమాధానం సజావుగా లేకపోతే మీరు వాకౌట్ చేయాలి కాని నిన్న వాకౌట్ చేయడమనేది గవర్నర్‌గారిని అవమానపరిచేనట్లే. ఏది ఏమైనా అది మీ విజ్ఞతకే వదిలి వేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో రోజాగారిని ఎన్ని రోజులు సస్పెండ్ చేశారండీ? పక్క రాష్ట్ర శాసనసభలో ఒక సంవత్సరం పాటు సస్పెండ్ చేసిన సందర్భం లేదా? సభలో ఉన్నత సాంప్రదాయాలు నెలకొల్పి సభ సజావుగా జరిగి ప్రజా సమస్యలను చర్చించే వేదికగా ఈ సభ ఉండాలని ప్రభుత్వం కోరుతోంది.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో మేము పాల్గొనము. నిన్న చర్చ చేయడానికి వీలు లేదని డెకోరమ్ పాటించాము. మేము లేచి స్పీకర్‌గారిని ఉద్దేశించి ప్రసంగించే ఉద్దేశ్యము లేదు. ఇంకా నూతన సాంప్రదాయాలు సృష్టించాలని ఈ సభలో గౌరవమైన పరిస్థితులు నెలకొల్పాలని అనుకుంటున్నాము. గతాన్ని దృష్టిలో ఉంచుకొని మేమందరం స్ట్రిక్ట్‌గా మా సభ్యులందరూ ఒకేలా ఉండాలని కోరాము. ఏ మాత్రం చర్చ చేయడానికి వీలు లేదు, లేక గవర్నర్‌గారి ప్రసంగానికి అడ్డు తగలవలసిన అవసరం లేదు. అందులో ఉన్న అంశాలలో ప్రజలకు అవసరమైన అంశాలు లేకపోతే మన బాధను వ్యక్తం చేస్తూ మనం కామ్‌గా వెళ్లిపోవాలని మేము నిర్ణయించుకున్నాము. ఆ ధోరణులలోనే మేము వాకౌట్ చేస్తున్నామని చెప్పలేదు, మాది వాకౌట్ కూడా కాదు. ఆ బాధను వ్యక్తం చేస్తూ ఇది ప్రజల గురించి ప్రభుత్వానికి ఆలోచన కలుగ చేయాలనే దానిలో భాగమే. ఆ ప్రసంగంలో ప్రజలకు అవసరమైనటువంటి అంశం లేదనే ఉద్దేశ్యముతో మేము బయటకు వెళ్లిపోయాము. పైగా బయటకు పోయిన తరువాత మా నిరసన తెలుపుకున్నాము. ఈ సభలో నిరసనలు తెలుపకుండా, వాకౌట్ చేస్తున్నామని, పోడియమ్ దగ్గరకు పోకుండా ఉండాలని నేను మా సభ్యులకు సలహా ఇచ్చాను. నూతన ఒరవడి సృష్టించడానికి పోడియమ్ దగ్గరకు పోవడానికి వీలు లేదని మా సభ్యులందరినీ నివారింప చేశాము.

పుస్తకాలు చించకూడదు, కాగితాలు విసిరివేయకూడదు, కేవలం ఆ గౌరవాన్ని పాటిద్దామనే ఉద్దేశ్యముతో ఆ గౌరవాన్ని నిలపడానికే మేము ప్రయత్నం చేశాము. ఆ తరువాత ఆ నిరసనను బయటకు పోయి తెలిపాము. సభలో తెలపలేదు. ఒకవేళ గవర్నర్ ప్రసంగం మీద నిరసన తెలుపుతున్నానని అనడానికి వీలు లేదని, వాకౌట్ చేస్తున్నానని అనడానికి వీలు లేదని వారికి చెప్పిన విషయాన్ని మీరొక్క సారి ఆలోచించాలి. కేవలం మౌనంగా మేము వెళ్లిపోయి మా నిరసనను తెలిపాము. ఎందుకు బయటకు వచ్చారని అడిగితే ఇది చెప్పడానికి వచ్చాము. కాని ఆఖరి మాటగా, ఇది రాజ్యాంగ విరుద్ధం కాదు. రాజ్యాంగంలో ఈ ప్రసంగానికి ఇలా చేస్తే ఏమైనా ఉందనేది చూపించి చేయండి. అభ్యంతరం లేదు. రాజ్యాంగం తీసి చూపించండి. ఎక్కడ ఉందో చూపించండి. కాని రూల్సులో డెకోరమ్ పాటించాలని సభాసాంప్రదాయంగా వ్రాసుకున్నాము వాస్తవము. అది అంతకుముందు వ్రాసుకున్నాము. రూల్సు పాటించాలని, సాధ్యమైనంతవరకు సాంప్రదాయాలు పాటించాలని ఆ దిశగా మనం మారుతున్నాము. అందులోనే ఆ బాధను, అసంతృప్తిని తెలియపరచేటువంటి విషయం ఇది. సభ్యులు ఒక రూపంలో తమ బాధను తెలియపరిచినా, వాళ్లను ఈ ఒరవడికి దగ్గరలో తీసుకురావడానికి ప్రభుత్వం నుండి గాని, స్పీకర్‌గారి నుండి గాని సరైన సూచన రావాలి కాని అధికారం ఉంది కదా అని ఇదే ప్రయత్నం చేస్తామని అంటే సరైంది కాదని మీకు మనవి చేస్తున్నాను. ఒకవేళ మీరు ఆ నిర్ణయాన్ని పునఃపరిశీలిస్తే సరే . మేము కూడా ఇక్కడ కూర్చోవడం అనేది సరైంది కాదు.

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

మిస్టర్ స్పీకర్: వాయిదా ప్రతిపాదన – శ్రీ జి. కిషన్ రెడ్డి, ఉస్మానియా విశ్వ విద్యాలయ సమస్యల గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైంది.

MR.SPEAKER:- Now presentation of the Report of the Committee.

## అంచనాల కమిటీ నివేదిక సమర్పణ

**SRI SOLIPETA RAMALINGA REDDY (Dubbaka):-** Sir, I beg to present:

"First Report of the Committee on Estimates (2015-2016)."

MR. SPEAKER:- Report presented.

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO THE CONGRESS PARTY)

**శ్రీ కె. జానారెడ్డి:–** ఈ చర్య ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉంది. రాజ్యాంగానికి విరుద్ధం కాదు. తమ అసమ్మతిని కాని అభిప్రాయాన్ని కాని ఏదో ఒకరూపంలో వ్యక్తపరిచినటువంటిది ఎంత మాత్రం కరక్ట్ కాదనుకుంటున్నామో ఈ చర్య కూడా అంత సంబంధమైంది కాదని భావిస్తున్నాము. అందుకని మీరు పునః పరిశీలించాలని, సస్పెన్షన్‌ను వాపస్ తీసుకోవాలని కోరుతున్నాను. అలా చేస్తే ప్రజాస్వామ్యయుతంగా ఉంటుంది, సభకు హుందాగా ఉంటుంది, మీకు గౌరవంగా ఉంటుంది, వారిని వాపస్ తీసుకోవాలి, మీ విచక్షణ ఉపయోగించి దీనిని ఇక్కడితో ఆపివేయాలని మీకు మనవి చేస్తున్నాను. అది కాకపోతే దీనికి మేము నిరసనగా వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు. )

**శ్రీ జి. కిషన్ రెడ్డి:–** గౌరవ శాసనసభా వ్యవహారాల మంత్రి హరీష్‌రావుగారు మాట్లాడుతూ మహారాష్ట్రలో మీ ప్రభుత్వం ఉందీ, అక్కడ గవర్నర్‌ను అవమానపరిస్తే సస్పెండ్ చేశారని అన్నారు. శాసనసభలో గవర్నర్‌ను కొడితే రక్తం కారింది. కాంగ్రెస్ సభ్యుడు కాబట్టి సస్పెండ్ చేశారు. ఖాళీ ఛెయిర్‌లో కూర్చుని నిరసన తెలుపుతుంటే అది తప్పంటే ఎలా? ఈ శాసనసభలో, ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన తెలిపే హక్కు అందరికీ ఉంది. ఖచ్చితంగా, పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధంగానే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. నేను మరొక్కసారి కోరుతున్నాను. ఈ రకమైన నిరసనను తప్పకుండా ప్రజాస్వామ్యంలో తెలియ చేయవచ్చు. గతంలో జరిగిన రికార్డులు తీయండి, మినిట్స్ పరిశీలించండి. కొన్ని వందల ఉదాహరణలు ఉన్నాయి. గవర్నర్‌గారి ప్రసంగంలో ఈ రకమైనటువంటి కామెంట్స్ చేస్తున్నటువంటివి ఎన్నో ఉన్నాయి. కాబట్టి దీనిని పునఃపరిశీలన చేయకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వవైఖరికి నిరసనగా బిజెపి పార్టీ తరపున మేము వాకౌట్ చేస్తున్నాము.

(బిజెపి పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

**శ్రీ సున్నం రాజయ్య:–** అధ్యక్షా, ఈ చర్య ప్రజాస్వామ్యానికి విరుద్ధమైనది. ప్రభుత్వం చేసిన పని పునరాలోచన చేయాలి. ఇద్దరు సభ్యులు సీట్లో కూర్చుని కామెంట్ చేశారే. తప్ప వాళ్లు ముందుకు పోలేదు కాబట్టి ప్రభుత్వం పునరాలోచన చేయనందుకు నిరసనగా సిపిఎమ్ పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాను.

(సిపిఐ(ఎమ్) పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

SRI T. HARISH RAO :- Page 9, Rule 17-A of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly reads as follows :

"When the House Assembles under Article 175 or 176 of the Constitution, every Member shall maintain the dignity and solemnity of the occasion before, during or after the Governor's Address and shall not obstruct or interrupt the Address in any manner."

చాలా స్పష్టంగా రూల్సు బుక్‌లో గవర్నర్‌గారి ప్రసంగంలో ఎలాంటి ఇంటరప్షన్ చేయకూడదని మన సభలో పెట్టుకున్న సాంప్రదాయం . దీనికి తోడు మీ దగ్గర జరిగిన బిఏసి సమావేశంలో కూడా స్పెసిఫిక్‌గా అందరం కలిసి నిర్ణయం తీసుకున్నాము. గవర్నర్‌గారి ప్రసంగం వరకు చాలా డిగ్నిఫైడ్‌గా చేద్దాము. తరువాత రోజు ఎంత సేపైనా, ఏమైనా మాట్లాడండి, మీరు ఏ రకమైన నిరసన చెప్పినా అభ్యంతరం లేదు. సభకు గవర్నర్‌గారు వచ్చినపుడు చాలా బాగా సభ జరుపుకుందామనే విషయాన్ని మీ సమక్షంలో నిర్ణయం తీసుకున్నాము. నిన్న మీరు రెండు సార్లు మీ తరపున మీరే స్వయంగా అన్ని పార్టీలకు ఫోన్ చేసి కోరడం జరిగింది. మీమాటను గౌరవించలేదు. బిఏసిలో జరిగిన నిర్ణయాన్ని గౌరవించలేదు. రూల్సు బుక్‌ను కాని, గవర్నర్‌గారిని కాని గౌరవించలేదు. పైగా ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుందని అంటున్నారు.

**10.30 ఉ.** గౌరవ సభ్యులను బేషరతుగా క్షమాపణ చెప్పమనండి, ఈ విషయంలో ప్రభుత్వం కూడా తప్పకుండా ఆలోచిస్తుందని చెబుతున్నాను. పొరపాటు చేసిన వాళ్లు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ప్రభుత్వంపై ఆరోపణ చేసే విధంగా వ్యవహరించడం చాలా బాధాకరం. టీడీపి, కాంగ్రెస్ పార్టీలు ఒకటై, రెండు పార్టీలు కలిసిపోయే విధంగా మెసేజ్ ఇచ్చారు. అప్పుడు బీజేపి సభ్యులు ఆంధ్రప్రదేశ్‌శాసనసభలో రోజా గారిని సస్పెండ్ చేసినప్పుడు ఎందుకు మాట్లాడలేదు. రోజా గారిని సంవత్సరం పాటూ సస్పెండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపి పార్టీ కూడా ప్రభుత్వంలో భాగస్వామ్యం అధ్యక్షా. ఆ రోజు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అక్కడ ఒకసాంప్రదాయం,

ఇక్కడ ఒక సాంప్రదాయం ఉండదు. సభ బాగా జరగాలని మేము కోరుకుంటున్నాము. ప్రజలకు ఉపయోగపడే చర్చలు జరగాలని మా పార్టీ సభ్యులు కోరుకుంటున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ వర్గాలలోని పేద ప్రజలకు సంబంధించిన చర్చలు జరిగి, పరిష్కారం దొరకాలని, చర్చలకు వేదికగా ఈ సభ ఉండాలని ప్రభుత్వ సంకల్పం తప్ప మరొకటి కాదు. వారిని బేషరతుగా క్షమాపణ చెప్పమనండి, వారు సభలోకి వచ్చినా మాకు అభ్యంతరం లేదు.

## గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై – చర్చ

MR. SPEAKER: I request Sri Vemula Prasanth Reddy to move the Motion on address by the Governor.

SRI VEMULA PRASHANTH REDDY: Sir, I beg to move:

"That an Address be presented to the Governor as follows:

That the Members of Telangana Legislature Assembly assembled in this Seventh Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Legislative Assembly on 10.03.2017."

SRI V. SRINIVAS GOUD: Sir, I second the Motion:

"That an Address be presented to the Governor as follows:

That the Members of Telangana Legislature Assembly assembled in this Seventh Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Legislative Assembly on 10.03.2017."

MR. SPEAKER: Motion moved.

Now, Discussion on the Motion of Thanks.

శ్రీ వి. ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగం పైన ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు తమరికి, తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి, మంత్రివర్యులు హరీష్‌రావు గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగంలో, రాష్ట్రంలో, ఇప్పుడు నెలకొన్న పరిస్థితులకు...

అధ్యక్షా, గవర్నర్ గారికి క్రింది విధంగా అభినందన పత్రాన్ని సమర్పింపకోరుతున్నాను. 10.03.2017న తెలంగాణ శాసన సభ సభ్యులను ఉద్దేశించి గవర్నర్ గారు దయతో చేసిన ప్రసంగానికి, 7వ సమావేశానికి హాజరైన తెలంగాణ శాసనసభ్యులు ప్రగాఢ కృతజ్ఞతాబద్ధులై ఉన్నారు.

## ప్రకటన

## గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానమునకు సవరణల స్వీకరణ గురించి

MR. SPEAKER: I am to announce to the House that Amendments to the Motion of Thanks to the Address by the Governor will be received by the Secretary to Legislature upto 1.00 PM today.

## గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై –చర్చ

శ్రీ వి. ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా తమరికి, తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి, గౌరవ మంత్రి హరీష్ రావు గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. గవర్నర్ గారి ప్రసంగం - రాష్ట్రంలో ఇప్పుడు నెలకొన్న పరిస్థితులకు పూర్తిగా అద్దం పట్టే విధంగా ఉందని నేను సంపూర్ణంగా భావిస్తున్నాను. ప్రజలు తమ కళ్ల ముందు చూస్తున్న విషయాలను గురించి నలుగురూ ఒకే దగ్గర గుమిగూడి, కేసీఆర్ ప్రభుత్వంపై ఏమి మాట్లాడుకుంటున్నారో అవే విషయాలు గవర్నర్ గారి ప్రసంగంలో ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా సుపరిపాలనతో ముందుకు తీసుకుపోతున్న విషయాన్ని గవర్నర్ గారి ప్రసంగంలో స్పష్టంగా చెప్పారని నేను భావిస్తున్నాను. గతంలో అనేక ప్రభుత్వాల పరిపాలనలను చూశాము. దేశంలో అనేక రాష్ట్రాలలోని పరిపాలనలను కూడా చూస్తున్నాము. ప్రభుత్వం అంటే అధికారం అన్న భావన ఉండేది, ప్రభుత్వం అంటే పెత్తనం చెలాయించాలనే భావన ఉండేది, ప్రభుత్వం అంటే పన్నులు వేసే యంత్రాంగం లాగ ఉండేది. కాని, కేసీఆర్ గారు ఆలోచిస్తున్న విధానం వేరు. ప్రభుత్వం అంటే అధికారం కాదు, ప్రభుత్వం అంటే బాధ్యత, సమాజంలో ఎవరి బాధైనా అది ప్రభుత్వ బాధగా గుర్తించాలి, ఎవరికి కష్టం వచ్చినా ప్రభుత్వ హృదయానికి తాకాలి, ఎవరు ఆకలితో అలమటించినా, పాలకుల నోట్లోకి ముద్ద దిగొద్దు, దేశం అంటే మట్టి కాదోయ్ దేశం అంటే మనుషులోయ్ అని ఒక మహాకవి చెప్పినట్లుగా ప్రభుత్వం ఏమి చేసినా మనుషుల కేంద్రంగా జరగాలి, ప్రజల సమస్యలు పరిష్కారమవ్వాలి అని కేసీఆర్ గారు ఆలోచించారు. మానవీయ కోణంలో ప్రభుత్వ పరిపాలన ఉండాలని అన్నారు. ఆ విధంగా కేసీఆర్ గారి పాలన ఉంది. అందుకే గవర్నర్ గారు, తన ప్రసంగంలో చెప్పినట్లుగా, దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ రాష్ట్రంలో కేసీఆర్ గారు దాదాపు రూ.35

వేల కోట్ల రూపాయలతో, ముప్పైకి పైగా సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న 80 శాతం బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, ఈ పథకాల వల్ల లాభం జరగడం లేదా? ఇది వాస్తవం కాదా? మనం గతాన్ని చూశాము, వర్తమానాన్ని చూస్తున్నాము. తేడా కనిపించడం లేదా? ప్రతిపక్ష పార్టీల ఎంఎల్ఏల నియోజకవర్గాలలో ఈ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదా? ఒకసారి వారే ఆత్మపరిశీలన చేసుకోవాలి. వయసు మీద పడి, సంపాదించుకునే శక్తి లేక అల్లాడుతున్న వృద్ధులకు ఒక కొడుకుగా అండగా ఉండాలని ఏ ముఖ్యమంత్రైనా ఆలోచించారా? అదే విధంగా భర్త చనిపోయి ఒంటరి జీవితం గడుపుతూ సంసారాన్ని ముందుకు తీసుకెళ్లడం కష్టంగా ఉన్న సమయంలో అన్నగా ఉండాలని ఏ ముఖ్యమంత్రి అయినా ఆలోచించారా? బీడీలు చుట్టీ, ఆరోగ్యం పాడవుతూ, కాయకష్టం చేసినా, ఇళ్లు గడవడం కష్టంగా ఉన్న బీడి కార్మికుల గురించి, మహిళల గురించి ఏ ముఖ్యమంత్రి అయినా ఆలోచించారా? అంగవైకల్యంతో బాధపడుతూ దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్న వికలాంగులకు తోడుగా ఉండాలని ఎవరైనా ఆలోచించారా? యస్ అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు మనసున్న మారాజు కాబట్టివారి కష్టాలకు చెలించి ఒక అన్నగా, కొడుకుగా వారికి అండగా ఉండాలని భావించి, ఇంతకు ముందు రూ.200, రూ.500ల చొప్పున ఇస్తున్న పెన్షన్‌ని ఒకేసారి రూ. 1000, రూ. 1500 లకు పెంచి ముప్పై ఆరు లక్షల మందికి, సంవత్సరానికి రూ. 4700 కోట్లు పెన్షన్స్ ద్వారా ఇస్తున్న మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. గత ప్రభుత్వాలు, 29 లక్షల మందికి మాత్రమే రూ. 835 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. రూ. 835 కోట్లు ఎక్కడ, రూ. 4700 కోట్లు ఎక్కడ అధ్యక్షా? సంక్షేమం, పెన్షన్స్ ద్వారా అంత డబ్బు ఖర్చు పెట్టారంటే ఒకసారి గమనించాలి. నా పర్సనల్ ఎక్స్‌పీరియెన్స్ ఒకటి చెబుతాను. మా సొంత ఊరు వేల్పూరులో మా ఇంటి పక్క. ఒక గొల్ల కుటుంబం ఉండేది. ఆ కుటుంబంలో ఒక ముసలావిడ ఉండేది. గొల్ల గంగు అని ఆవిడని పిలుస్తుంటాము. తెలంగాణ రాక ముందు మా అమ్మ దగ్గరకు ఆ ముసలావిడ వచ్చి తన బాధలు చెప్పుకునేది. కోడలు సరిగ్గా చూడడం లేదు, కొద్దిగా అన్నం పెట్టమ్మా, కొంచెం ఛాయ్ ఇవ్వమా అని అడిగేది. వారిది పేద కుటుంబం. కోడలు పిల్లలను, భర్తను చూసుకోడానికే ఇబ్బంది అయి ఈ ముసలావిడను సరిగ్గా చూసుకునేది కాదు. మా అమ్మ వారికి సహాయం చేసేది. తెలంగాణ వచ్చిన తరువాత నేను ఎంఎల్ఏ అయిన ఆరు నెలలకు ఒకసారి ఆమెను కలిసాను. గంగమ్మ ఎలా ఉన్నావు అని అడిగితే, మంచిగా ఉన్నాను, కేసీఆర్ గారికి దండం, వెయ్యి రూపాయల పెన్షన్ వస్తోంది, మా కోడలకి ఇస్తున్నాను, మా కోడలు నాకు ఛాయ్ ఇస్తుంది, అన్నం పెడుతుంది, మేము మంచిగా ఉన్నాము, బ్రహ్మాండంగా ఉన్నాము అని చెప్పింది. కేసీఆర్ గారికి నా దండం చెప్పండి సార్ అని చెప్పింది. ప్రజల నుండి ఆ విధంగా ఫీడ్‌బ్యాక్ వస్తోంది. అదే విధంగా సంక్షేమ హాస్టల్స్, స్కూల్స్‌లో దొడ్డబియ్యంతో అన్నం, నీళ్ల చారుతో భోజనం పెట్టేవారు.

**10.40 ఉ.** గతంలో హాస్టల్ విద్యార్థులు దొడ్డుబియ్యం అన్నం తిని కడుపునొప్పితో బాధ పడటంతోబాటు అది కూడా గ్రాముల లెక్కన కొలిచి విద్యార్థులకు సగం కడుపుకే అన్నం పెట్టేవారు. గౌరవ ముఖ్యమంత్రిగారు హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో కడుపునిండా భోజనం పెడితేనే విద్యార్థులు మంచిగా చదువుకుంటారని భావించి హాస్టల్ విద్యార్థులందరికీ సన్నబియ్యంతో కడుపునిండా భోజనం పెడుతున్న మహనీయుడు మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారన్నది వాస్తవం కాదా అనేది ప్రతిపక్షాలు ఒకసారి ఆలోచించుకోవాలి.

అలాగే పేదవారు వారి ఆడపిల్లల వివాహం చేయలేక ఆడబిడ్డలను అమ్ముకున్న సంఘటనలను ఎన్నో చూశాము, తమరికి కూడా తెలుసు. లేదంటే వివాహం చేయడానికి అప్పు చేసి ఆ అప్పును తీర్చడానికి గ్రామాలలో సంవత్సరాల పాటు పాలేర్లుగా ఉండాల్సిన దుస్థితి ఉండేది. పేదవాడు తన ఇంట్లో తన కుమార్తె వివాహం చేసుకుంటే ప్రభుత్వం తరపున సహాయం చేయాలని గత పాలకులు ఎవరూ ఆలోచించలేదు. కానీ టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు "కళ్యాణలక్ష్మి" "షాదీ ముబారక్" పేరిట రూ.51వేలు అందిస్తున్న విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఈ సందర్భంగా మన అటవీ శాఖామాత్యులు జోగురామన్నగారు వారి నియోజకవర్గంలో జరిగిన ఒక సంఘటన గురించి చెబితే నాకు చాలా ఆశ్చర్యమేసింది. వారి నియోజకవర్గం మహారాష్ట్ర బార్డర్‌లో ఉంటుంది, వారి నియోజకవర్గంలోని ఒక గోండుల అమ్మాయికి వివాహం జరిగింది, అత్తగారేమో మహారాష్ట్ర, ఆ అమ్మాయి వివాహం గురించి ప్రభుత్వం నుంచి రూ.51వేలు అందింది. గోండు జాతిలో వివాహానికి కొంచెం తక్కువ ఖర్చు ఉంటుంది కాబట్టి కేవలం రూ.30వేలు మాత్రమే ఖర్చుకాగా మిగిలిన రూ.20వేలతో బంగారం కొనిచ్చారట. ఆ అమ్మాయి వివాహం జరిగిన తరువాత జోగురామన్నగారు వారి నియోజకవర్గ మంత్రి కాబట్టి వారిని కలువడానికి వచ్చినప్పుడు వివాహం గురించి రూ.51వేలు అందిదని చెప్పడంతోబాటు తాను అత్తారింటికి వెడుతున్నానని మంత్రిగారి కాళ్లకు నమస్కరించి అయ్యా

నేనిప్పుడు మహారాష్ట్ర పోతున్నాను కానీ నా ఓటరు పేరు, నా రేషన్ కార్డు ఈ రాష్ట్రంలోనే ఉంచమని అడిగితే మంత్రిగారు మాట్లాడుతూ నీ భర్త మహారాష్ట్రకు చెందిన వాడు కాబట్టి నీ ఓటరు, రేషన్ కార్డు అక్కడే ఉంటుందని మంత్రిగారు చెబితే వద్దయ్యా నీ కాళ్లు మొక్కుత, నీకు దండం పెడుత అని అంటుంటే మంత్రిగారు ఎందుకమ్మా అని అడిగితే అయ్యా నా వివాహం గురించి ఇంత సహాయం చేసిన గౌరవ ముఖ్యమంత్రిగారికి మరలా నేనొచ్చి ఓటు వేయాలి కదా, ఓటు వెయ్యకపోతే నేను మనిషినా అని ఆ అమ్మాయి అన్నదట. ఈ విషయాన్ని మంత్రిగారు చెబితే నేను ఆశ్చర్యపోయాను. ఒక మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకున్న ప్రభుత్వానికి గానీ ప్రభుత్వ అధినేతకు గానీ ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనే దానికి ఉదాహరణగా చెప్పాను.

గత సమైక్య పాలకులు 60 సంవత్సరాల నుంచి సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేయలేకపోయారు? అదే ప్రభుత్వ యంత్రాంగంతో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఎలా సంక్షేమ పథకాలను అమలు చేయగల్గుతున్నారనేది ప్రతిపక్షాలు ఆలోచన చేయాలి. గవర్నర్‌గారు వారి ప్రసంగంలో విద్యుత్ గురించి ప్రస్తావిస్తూ విద్యుత్ శాఖ పనితీరును మెచ్చుకున్నారు. నిజంగానే గత 60 సంవత్సరాల సమైక్య పాలనలో విద్యుత్ కోతలతో కష్టాలుండేవి. ఫ్యాక్టరీలకైతే వారానికి ఒకటి, రెండు రోజుల పవర్ హాలీడేస్ ఉండేవి. కరెంట్ లేకపోతే జనరేటర్లు, ఇన్వర్టర్లు, డీజిల్ కొనుక్కోవాలంటే ప్రజలకు అధిక భారం పడుతుండేది. అదే విధంగా రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉండేది. లో ఓల్టేజీతో మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి పంట చేతికొచ్చే సమయానికి పంటలు ఎండిపోయిన బాధలను ఈ రాష్ట్రం గతంలో అనుభవించింది. కానీ కేసీఆర్‌గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొమ్మిది మాసాల కాలంలోనే కరెంట్ కష్టాలన్నీ మాయమయ్యాయి. మొదటి శాసనసభలో కరెంట్ కష్టాలను అధిగమించడానికి అధ్భుతాలు చేస్తారా అని కొంతమంది సభ్యులు మాట్లాడారు. మా ప్రభుత్వం చెప్పిన విధంగానే తొమ్మిది మాసాల కాలంలోనే అద్భుతం సృష్టించి తొమ్మిది మాసాల కాలంలోనే కరెంట్ కష్టాలు తీరిన విషయాన్ని గుర్తుచేస్తూ కేసీఆర్ గారు కేవలం తొమ్మిది మాసాల కాలంలో కరెంట్ కష్టాలు మాయం చేయగల్గినప్పుడు 60 సంవత్సరాల కాలంలో సమైక్య పాలకులు ఎందుకు చేయలేకపోయారనేది ప్రతిపక్షాలు ఆలోచించుకోవాలి. ప్రజల కరెంట్ కష్టాలు తీర్చాలనే దృఢ సంకల్పం, పట్టుదల ఉన్న వ్యక్తి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో చీకటిని పారదోలి వెలుగు నింపుకున్నామని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. గత 60 సంవత్సరాల కాలంలో ప్రజలు పడిన కరెంట్ బాధలు, నష్టాలు, ఖర్చులిన్నింటికి ఈ సమైక్య పాలకులు, కాంగ్రెస్, టిడిపి నాయకులు బాధ్యత వహించాలా వద్దా అనేది మనం ఆలోచించాలి.

గవర్నర్‌గారు మిషన్ కాకతీయ గురించి కూడా ప్రస్తావించడం జరిగింది. ఇది చాలా గొప్ప కార్యక్రమం. తెలంగాణ రాష్ట్రంలో గొలుసుకట్టు చెరువులుంటాయి. తెలంగాణలో వ్యవసాయం ప్రధానంగా మైనర్ ఇరిగేషన్ మీద ఆధారపడి ఉంటుంది. తెలంగాణ పల్లె బ్రతుకు గ్రామంలో ఉన్న చెరువు మీద ఆధారపడి ఉంటుంది. సమైక్య పాలకుల నిరాదరణ వల్ల చెరువులన్నీ ధ్వంసమైనందున వాటన్నింటిని పునరుద్ధరించుకోవడం గురించి ఈ రాష్ట్రంలో మొత్తం 45వేల చెరువులుంటే సంవత్సరానికి 9వేల చెరువుల చొప్పున బాగుచేసుకోవాలనే ఉద్ధేశంతో ఇప్పటికే ఈ రాష్ట్రంలో 17వేల చెరువులను పునరుద్ధరించుకున్నామన్నది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఈ సోయి అప్పటి సమైక్య పాలనలో ఉన్న పార్టీలకు ఎందుకు లేదని నేను ప్రశ్నిస్తున్నాను.

మిషన్ కాకతీయ కార్యక్రమంలో బాగుపడిన చెరువులు ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎమ్మెల్యేల నియోజకవర్గాలలో లేవా అని అడుగుతున్నాను. భగవంతుడి దయవల్ల వర్షాలు బాగాపడి మిషన్ కాకతీయ కార్యక్రమంలో బాగుపడిన చెరువులు మొత్తం నీళ్లతో కలకలలాడుతుంటే ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎమ్మెల్యేల నియోజకవర్గాలలోని చెరువులలో నీళ్లు లేవా? అక్కడి రైతులు సంతోషంగా లేరా? ఇదే పనిని గత పాలకులు వారి 60 సంవత్సరాల పాలనలో ఎందుకు చేయలేకపోయారని అడుగుతున్నాను. గౌరవ ఇరిగేషన్ శాఖా మంత్రి హరీష్‌రావు గారికి ఈ సందర్భంగా నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారు మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని ఒక ఉద్యమం మాదిరిగా ముందుకు తీసుకెళ్లి విజయవంతం చేసినందునే తెలంగాణ రైతాంగం చాలా సంతోషంగా ఉన్నారు.

ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయానికొస్తే గత పాలకులు ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టాలంటే కనీసం పదిహేను, ఇరవై సంవత్సరాల సమయం తీసుకునేవారు. తెలంగాణ ప్రాజెక్టులను సాగదీసి పండబెట్టారు. కానీ కేసీఆర్‌గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత కేవలం రెండున్నర సంవత్సరాల కాలంలోనే 2003-04, 2004-05, 2005-06 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలు స్థాపించిన ప్రాజెక్టులు అది కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కావచ్చు, నెట్టెంపాడు కావచ్చు, కోయిల్‌సాగర్ కావచ్చు, భీమా కావచ్చు

మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాలలో గడ్డెన్నవాగు కావచ్చు, ఎల్లంపల్లి కావచ్చు పది, పదిహేను సంవత్సరాలు వాటి పనులు కొనసాగుతూనే ఉన్నాయి. కానీ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కేవలం రెండున్నర సంవత్సరాలలోనే వాటిని పూర్తి చేయాలనే పట్టుదల, సంకల్పంతో హరీష్‌రావు గారిని ఆదేశిస్తే హరీష్‌రావు గారు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు దగ్గర అయిదు రాత్రులు అక్కడే బసచేసి పనుల పురోగతికి పాటుపడి చివరికి దానిని పూర్తి కూడా చేయించారు.

**10.50 ఉ.** ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయి రైతులకు ఈ సీజన్‌లో బ్రహ్మాండంగా నీళ్లు వచ్చాయి. ఈ ప్రాజెక్టుల మూలంగానే మహబూబ్‌నగర్ జిల్లాలో 455 చెరువులను నింపుకున్నారు. ఎస్.ఆర్.ఎస్.పి ద్వారా తుంగతుర్తి నియోజకవర్గంలో 150 చెరువులను నింపుకున్నారు. గౌరవ ముఖ్య మంత్రి గారు మిషన్ కాకతీయ అంశాన్ని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ప్రాజెక్టులన్ని నిండినందున ఆ నీటిని చెరువుల్లో నింపుకోవాలని సూచిస్తూ వాటర్ మేనేజ్‌మెంట్ విషయంలో ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరణ చేపట్టిన చెరువులన్నింటిలోనూ నీటిని నింపుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన దుబ్బాక మాజీ శాసన సభ్యుడు ముత్యం రెడ్డి గారు ఇటీవల ముఖ్యమంత్రి గారిని కలిసిన సందర్భంలో, దుబ్బాకలో వ్యవసాయం పరిస్థితి ఏవిధంగా ఉందని వారిని అడగగా, చెరువులన్ని నీళ్లతో నిండుగా ఉన్నందున ఇంచు భూమిని వదలకుండా రైతులు పంటలను అధికంగా సాగు చేశారని, పంటలు బాగా పండుతాయని, ఆ వచ్చే పంటను నిల్వ చేసేందుకు కావాల్సిన గోదాముల విషయంలో మరియు చాలా మంది కొనుగోలు దారులు అవసరమౌతారనే విషయంలో నాకు కొద్దిగా బాధ కలుగుతోందని చెప్పడం జరిగింది. మిషన్ కాకతీయ ద్వారా ఈ ప్రాజెక్టులన్నింటిని త్వరితగతిన పూర్తి చేయడం వలన రైతులందరూ చాలా సంతోషంగా ఉన్నారు.

గవర్నరు గారి ప్రసంగంలో తెలంగాణ రాష్ట్రంలోని కొత్త రహదారుల గురించి ప్రస్తావించడం జరిగింది. అవును. ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో కొత్తరెండు లైన్ల రహదారుల నిర్మాణం జరగలేదా, ఆ రహదారులు ప్రతి పక్షనాయకులకు కనబడటం లేదా, ప్రతి పక్ష నాయకులు తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని, కొత్త రహదారుల నిర్మాణం జరగలేదని అంటున్నారు. రోడ్లను ఎవరు ఎత్తుక పోలేరు, రోడ్లను ఎవరు మాయం చేస్తారు? వేసిన రహదారులు కనబడుతాయి అధ్యక్షా. గత ప్రభుత్వాల, పాలకుల హయాంలో పంచాయతీ రాజ్ మరియు ఆర్ అండ్ బి శాఖలు కలిపి సంవత్సరానికి రూ.800 కోట్లకు ఎక్కువగా ఖర్చు పెట్టలేదు. ఈ ప్రభుత్వం మరియు మన ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో రోడ్లు మరియు కనెక్టివిటి బాగుండాలని ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలోనే పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మూడు వేల కోట్ల రూపాయలు, రహదారులు మరియు భవనాల శాఖ ద్వారా రూ.8000 కోట్లు మొత్తంగా పదకొండు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. సాలీనా ఐదున్నర వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. రహదారుల విషయమై గతంలో సంవత్సరానికి 800 కోట్ల రూపాయలు ఖర్చు చేయగా ప్రస్తుతం సంవత్సరానికి ఐదున్నర వేల కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇది అభివృద్ధి కాదా? ప్రతిపక్ష నాయకులు ఈ విషయాన్ని ఆలోచించుకోవాలి.

గత 60 సంవత్సరాల కాలంలో మన రాష్ట్రంలో 2,500 కిలోమీటర్ల మేరకే జాతీయ రహదారులు ఉండగా, కేవలం ఈ రెండు సంవత్సరాల కాలంలో గౌరవ ముఖ్యమంత్రి గారి విజ్ఞప్తి మేరకు, రహదారుల మరియు భవనాల శాఖ మంత్రి గారి అవిరామ కృషి వల్ల, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి గారి సహకారంతో 2,800 కిలోమీటర్ల జాతీయ రహదారులను శాంక్షన్ చేసుకోవడం జరిగింది.

గత 60 సంవత్సరాలుగా తెలుగుదేశం మరియు కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉండి 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులను మాత్రమే సాధించగా, టి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వం మరియు కేసీఆర్ గారి నాయకత్వంలో రెండు సంవత్సరాల కాలంలోనే 2,800 కిలోమీటర్ల జాతీయ రహదారులను సాధించుకోవడం జరిగింది. ఈ కృషి చేసినందుకు నేను ప్రభుత్వానికి అభినందలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమాలన్ని ఈ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనాలు. ఇది ప్రభుత్వ సామర్థ్యం అని తెలియజేస్తున్నాను.

(బెల్)

గతంలో ప్రజలు కలుషిత నీటిని తాగి రోగాల భారిన పడటం వాస్తవం కాదా, వేసవి కాలం రాగానే బావుల్లో నీళ్లన్ని ఎండిపోయి, గుక్కెడు నీళ్ల కోసం తెలంగాణ ఆడబిడ్డలు నెత్తిపై బిందెను మోసుకుంటు మైళ్ల దూరం నడవడం వాస్తవం కాదా, గత అరవై సంవత్సరాలుగా కాంగ్రెస్ మరియు తెలుగు దేశం పార్టీలు నీళ్ల కష్టాలకు శాశ్వత పరిష్కారాన్ని ఎందుకు చూపించలేదు? వీరెందుకు ప్రజల కష్టాలు పట్టలేదు, తెలంగాణ ఆడ బిడ్డల నీళ్ల కష్టాలను దూరం చేయడానికి, శాశ్వత పరిష్కారంగా జీవనదుల నుంచి రిజర్వాయర్ల నుంచి ఉపరితల నీటిని తీసుకు వచ్చి తెలంగాణలో ఇంటింటికి నల్లా ద్వారా శుద్ధి చేసిన త్రాగు నీటిని ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి

గారు తన స్వీయ పర్యవేక్షణలో మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పటికే 40 శాతం పనులు పూర్తైన విషయం వాస్తవం కాదా, ప్రతిపక్షనాయకుల నియోజకవర్గాల్లో మిషన్ భగీరథ పైప్ లైన్ల నిర్మాణ పనులు, ఇన్‌టేక్ వెల్స్ నిర్మాణాలు, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణాలు జరగడం లేదా, ఈ పనులన్ని వారికి కనిపించడం లేదా? ఈ ప్రాజెక్టు పనితీరుని ప్రధానమంత్రి గారు మరియు కేంద్ర ప్రభుత్వ సంస్థ వారు నీతి ఆయోగ్ మెచ్చుకొంటున్నారు. అదే విధంగా పశ్చిమ బెంగాల్, రాజస్థాన్ మరియు ఇతర రాష్ట్రాలు మన కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని కార్యక్రమాలను చేపడుతున్నారు.

ఈ కార్యక్రమ తీరుతెన్నులు తెలుసుకోవడానికి ఇటీవల వచ్చిన మహారాష్ట్రమంత్రి గారిని సింగూరు ఇన్‌టేక్ వెల్‌ని చూపించగా కేవలం తొమ్మిది నెలల కాలంలోనే ఇంత పెద్ద స్ట్రక్చర్లను ఏవిధంగా నిర్మించారని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఈ నోబుల్ కార్యక్రమాన్ని గొప్పగా చేపడుతున్నారనీ, ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ చేయడానికి దేశంలోని జాతీయ బ్యాంకులన్ని పోటీలు పడి ముందుకు వస్తున్నాయి. ఇంతమంది మెచ్చుకున్నా, అభినందించినప్పటికీ మా సోదర కాంగ్రెస్ మరియు తెలుగు దేశం పార్టీల నాయకులకు ఈ ప్రాజెక్టుల పనులు కనిపిస్తున్నప్పటికీ ఈ ప్రాజెక్టు పనులు పూర్తైతే వాళ్ల పాదాల కింద భూమి కదిలిపోతుందని వారు భయపడుతున్నారు, నటిస్తున్నారు. ప్రాజెక్టులకు అడ్డంకులు కలిగించాలని చూస్తున్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారు. నగరాల్లో, పట్టణాల్లో, ధనికుల పిల్లలు ఎటువంటి విద్యను అభ్యసిస్తున్నారో, ఎలాంటి మేలైన వసతులు కలిగిన వసతి గృహాల్లో నివసించి చదువు కుంటున్నారో,

మిస్టర్ స్పీకర్ : ఐదు నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి: గ్రామాల్లోని పేద బడుగు, బలహీన వర్గాల, మైనారిటీల పిల్లలు అలాంటి పాఠశాలల్లో మరియు వసతి గృహాల్లో ఎందుకు చదువుకోకూడదని, సరైన విద్యాభ్యాసాలు లేకుండా విద్యార్థులు కూలీలుగా, పాలేర్లుగా, డ్రైవర్లుగా, మెకానిక్‌లుగా ఎందుకు ఉండాలనే విషయాన్ని గత పాలకులెవరైనా ఆలోచించారా? గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ పేద పిల్లలందరికి మేలైన విద్యను ఉచితంగా అందించాలనీ, పట్టణాల్లో ఈ రోజు ధనికుల పిల్లలు ఏవిధంగా అయితే ఆంగ్ల మాధ్యమంలో మేలైన విద్య మరియు వసతి గృహాల్లో సౌకర్యాలు పొందుతున్నారో అలాంటి విద్యే వీరికి అందించాలనీ, సమాజంతో వారు పోటీ పడాలి, భవిష్యత్తులో వారు మంచి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగానో, డాక్టర్లుగానో, ఐఏఎస్‌లుగానో మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని.

**11.00 ఉ.** విద్యార్థులు రాబోయో రోజుల్లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్.లుగా మంచి ఉద్యోగాల్లో స్థిర పడాలనే ఉద్దేశంతో, సంకల్పంతో దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకేసారి 103 ఎస్.సి రెసిడెన్షియల్ స్కూల్స్, 51 ఎస్.టి రెసిడెన్షియల్ స్కూల్స్, 200 మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్‌కిగాను ఇప్పటికే 71 స్కూల్స్ ప్రారంభమయ్యాయి. వచ్చే సంవత్సరం ఒక్కొక్క నియోజకవర్గానికి ఒకటి చొప్పున 109 బి.సి రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించబోతున్నాము. ఎస్.సి. బాలికల కోసం 30 డిగ్రి కాలేజీ హాస్టళ్లను శాంక్షన్ చేయగా 23 ఇప్పటికే మొదలయ్యాయి. ఒక్కొక్క పాఠశాలకి రూ.20కోట్ల ప్రొవిజన్‌తో ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.80వేలు ఖర్చు పెట్టి బ్రహ్మాండమైన వసతులతో ఇంగ్లీషు మీడియం విద్యను ప్రభుత్వం అందిస్తున్నది. మొత్తం సమాజమంతా ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తోంది. ఈ సందర్భంగా ఒక విషయం తమరికి తెలియజేస్తాను. సిద్ధిపేట ఎం.ఎల్.సి. ఫారుఖ్ హుస్సేన్ గారు గజ్వేల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించినప్పుడు, అక్కడ పేరెంట్స్ మీటింగ్ జరుగుతున్నది. కేసిఆర్‌గారు మైనారిటి రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టారు అవి ఏలా ఉన్నాయని ఆయన అక్కడి పేరెంట్స్‌ని అడగకముందే అక్కడున్న మైనారిటీ పేరెంట్స్ ఏడ్చుకుంటూ

ఫారుఖ్ హుస్సేన్ ఎం.ఎల్.సి గారు ఈ విషయం నాకు చెబుతుంటే నా కళ్లకు నీళ్లు వచ్చాయి. గ్రౌండ్ నుంచి ఇటువంటి ఫీడ్ బ్యాక్ వస్తున్నది. ఇంత గొప్ప చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ఆ వర్గాల పిల్లల తరపున వారి తల్లిదండ్రుల తరపున నా హృదయపూర్వక పాదాభివందనాలు తెలియజేసుకుంటున్నాను.

గవర్నర్‌గారు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి ప్రస్తావించారు. ఏ ప్రభుత్వం అయిన తాము చేపడుతున్న సంక్షేమ పథకాలు తాము చేస్తున్న అభివృద్ధి ప్రజల గడపకు చేరాలంటే, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, పరిపాలన పారదర్శకంగా ఉండాలి, అలాగే పరిపాలనా వికేంద్రీకరణ జరగాలి. గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ గారు Corruption less – Transparent ప్రభుత్వానికి ప్రాధాన్యత ఇస్తున్నారు కాబట్టి టి.ఎస్–ఐ.పాస్ అనే చట్టాన్ని చేసుకొని Single window without grills అనే విధానం అవలంభించడం వల్ల, గౌరవ మంత్రి కేటిఆర్ గారి నిర్విరామ కృషివల్ల ఈ రోజు అనేక పరిశ్రమలు తెలంగాణ రాష్ట్రానికి తరలివస్తున్నాయి. ఉదాహరణకు దాదాపు ఇప్పటివరకు 3,451 పరిశ్రమలు రూ.54వేల కోట్లు పెట్టుబడితో తెలంగాణ రాష్ట్రానికి వచ్చాయి. దాని ద్వారా రెండు లక్షల మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉన్నది.

అలాగే కేటీఆర్‌గారి కృషితో ప్రపంచంలోనే ఐటి దిగ్గజాలైనటువంటి పెద్దపెద్ద కంపెనీలు వాళ్ల First Office, Main Office అమెరికాలో ఉంటే, 5 ఐటి దిగ్గజ కంపెనీల రెండవ ఆఫీసును హైదరాబాద్‌లో పెట్టారు. ఈ రోజు తెలంగాణ రాష్ట్రం షేర్ ఇండియాలో 12శాతం ఉన్నది. దాదాపు 75వేల కోట్లు రూపాయలు విలువ గల ఐటి ఎక్స్‌పోర్ట్స్‌ను తెలంగాణ రాష్ట్రం చేస్తున్నది. ఈ ఐ.టి. సెక్టారు ద్వారా నాలుగు లక్షల మంది ఉద్యోగులకు డైరెక్ట్‌గా ఎంప్లాయిమెంట్ వస్తున్నది.

పవర్‌కు సంబంధించి ఉదయ్ స్కీమ్ ఉన్నది. దాని కోసం మూడు నాలుగు రోజుల క్రితం మ్యాండిటరీగా తెలంగాణ ప్రభుత్వం బాండ్స్ ఇష్యూ చేసింది. దాదాపు రూ.7వేల కోట్లకు బాండ్స్ ఇష్యూ చేస్తే మొత్తం దేశంలోని బ్యాంకులన్నీ కూడా పోటీలు పడి సబ్‌స్క్రైబ్ చేశాయి. ఈ రోజు ఒక బాండ్ కూడా మిగలలేదు. మొత్తం సబ్‌స్క్రైబ్ అయిపోయాయి. ఇది వాళ్లకు ప్రభుత్వ Fiscal prudence మీద ఉన్న నమ్మకం. కేంద్రప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్.1 స్టేట్‌గా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రకటించింది. 60 సంవత్సరాల నుంచి పాలించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎప్పుడైనా ఈ ఘనత దక్కిందా? కేవలం రెండు సంవత్సరాల పసిగుడ్డు అయిన తెలంగాణ రాష్ట్రం గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో, గౌరవ కేటీఆర్ గారి నాయకత్వంలో ఈ రోజు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ముందంజలో వెళుతోంది.

వందల కిలోమీటర్ల దూరం ఉన్న జిల్లా కేంద్రాలకు పోవడానికి ప్రజలు పడుతున్న బాధను గత పాలకులు ఎవ్వరూ పట్టించుకోలేదు. వారికి అప్పుడు కొత్త జిల్లాల ఆలోచన ఎందుకు రాలేదు. ఎక్కడ చర్ల, ఎక్కడ ఖమ్మం, ఎక్కడ కౌటాల, ఎక్కడ అదిలాబాద్, ఎక్కడ మంగపేట, ఎక్కడ వరంగల్, ఎక్కడ మహబూబ్ నగర్ ఎక్కడ అలంపూర్, వాళ్లు ఎలా రావాలి, ఎలా పోవాలి, వాళ్లు ఎందుకు ఇన్ని రోజులు ఆలోచన చేయలేదు. సూర్యపేట, సిద్ధి పేట, మంచిర్యాల, జగిత్యాల వాళ్లు జిల్లా చేయమని ఇంతకు ముందు అడగలేదా? ఎందుకు వాళ్లను పట్టించుకోలేదు. అందుకే గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ గారు ప్రజల మనిషి కాబట్టి, ప్రజలు కోరిన విధంగా కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారు, తమరికి కూడా ఒక జిల్లాను ఇచ్చారు. ప్రజలు కోరిన విధంగా 21 కొత్త జిల్లాలు, 25 కొత్త రెవెన్యూ డివిజన్లు, 125 కొత్త మండలాలను, ఏర్పాటు చేసి ప్రభుత్వాన్ని ప్రజల ముందుకు తీసుకుపోయింది ఈ తెలంగాణ ప్రభుత్వం. దీని ద్వారా ప్రతి పేదవాడి కుటుంబాన్ని గుర్తించడానికి అవకాశం ఉంటుంది. ఆ కుటుంబాన్ని పేదరికం నుంచి బయటకు తీయడానికి ఆస్కారం ఉంటుంది. ఆ ఉద్దేశంతో కేసిఆర్ గారు ఈ పని చేశారు. జిల్లాలు చేయవద్దని, మండలాలు చేయవద్దని, గత పాలకులకు ఎవరు అడ్డు వచ్చారు. ఎందుకు చేయలేకపోయారు. కేసిఆర్‌గారు ఎలా చేయగలిగారనే విషయాన్ని ఆలోచించుకోవాలి.

గవర్నర్‌గారు ఉద్యోగాల గురించి కూడా వివరించారు. చాలా సంతోషం. కానీ కొందరు పని కట్టుకొని ప్రభుత్వంపై గుడ్డి వ్యతిరేకతతో రహస్య ఎజెండాతో యువకులను రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. వారు గుండె మీద చేయి వేసుకొని వాస్తవాలను గమనించాలి. ప్రభుత్వం లక్షమందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన మాట వాస్తవం. గవర్నర్‌గారు ప్రసంగంలో చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి రెండున్నర సంతవ్సరాలైంది. సంవత్సరంపాటు అధికారులు రాష్ట్రంలో సరిగా లేరు. మిగతా సంవత్సన్నర కాలంలోనే టి.పి.ఎస్.సి ద్వారా 5936 ఉద్యోగాలు, సింగరేణిలో 4500 ఉద్యోగాలు, ట్రాన్స్‌కోలో 2681 ఉద్యోగాలు, ఆర్‌టిసిలో 3950 ఉద్యోగాలు, పోలీసులో 10442 ఉద్యోగాలు అంటే 27481 ఉద్యోగాలను ఈ ప్రభుత్వం భర్తీ చేసింది. ఇంకా రెండున్నర సంవత్సర కాలంలో మిగతా 72వేల ఉద్యోగాలు దాదాపు భర్తీ చేయబోతున్నాము. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేసే కార్యక్రమం ఉంది. ట్రాన్స్‌కోలో ఔట్‌సోర్సింగ్ వాళ్లను రెగ్యూలరైజ్ చేసే కార్యక్రమం ఉంది. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో దాదాపు 24వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయి.

**11.10 ఉ.** ఇంకా టీచర్లకు కూడా ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉంది. ఈ విధంగా లక్ష మందికి ప్రస్తుత టెర్మ్ లోపలే ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం సమాయుక్తమవుతోందని గవర్నరు గారు చెప్పినందుకు గాను గవర్నరు గారికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. గత పాలకులు 11 సంవత్సరాల పాటు పాలించి ప్రభుత్వోద్యోగాలు భర్తీ చేయకుండా కాంట్రాక్ట్ ఉద్యోగాలను ప్రవేశ పెట్టి శ్రమ దోపిడి చేసి, వెట్టి చాకిరి చేయించుకున్నారు. కాని, గౌరవ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ గారు మానవత్వం ఉన్న మనిషికాబట్టి, కాంట్రాక్ట్ ఉద్యోగాలకు, అంగన్‌వాడి సిబ్బందికి, ఐ.కె.పి. సిబ్బందికి, విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లకు వేతనాలు పెంచి ఆయన మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రజలు, పనులు, యంత్రాంగం, ఉద్యోగులు అందరూ వారే అయినప్పటికీ ప్రజలే కేంద్రంగా, ప్రజల సమస్యలే పరిష్కార లక్ష్యంగా కే.సి.ఆర్ గారు పని చేస్తున్నారు. కాబట్టి, అరవై సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యలు ఈ రెండున్నరేళ్లలో ఒక్కొక్కటిగా పరిష్కరింపబడుతున్నాయి. సంక్షేమం మరియు అభివృద్ధి

రెండింటిని సమాంతరంగా సుపరిపాలనతో ముందుకు తీసుకుపోతున్నందుకు ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ, యావత్ భారత దేశం తెలంగాణ రాష్ట్రం మరియు కే.సి.ఆర్ గారి వైపు చూస్తున్నారని తెలియజేస్తూ, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఏ విధంగా తెలంగాణ రాష్ట్రం సాధించారో అదే విధంగా బంగారు తెలంగాణ సాధన దిశగా ముందుకు సాగాలని కోరుకుంటున్నాను. ఈ రాష్ట్ర వాస్తవ పరిస్థితి, ప్రగతి కళ్లకు కట్టేలా ప్రసంగించిన గవర్నరు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ :–** అధ్యక్షా, ఉభయ సభలను ఉద్దేశించి గవర్నరు ప్రశంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. నిన్న ప్రతిపక్ష నాయకులు, టిడిపి నాయకులు వ్యవహరించిన తీరు చాలా బాధ కలిగించింది. సొంత రాష్ట్రంలో, సొంత పరిపాలనలో ఇంత ఘనంగా తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి గురించి గవర్నరు గారు మాట్లాడుతుంటే అసలు ఆ ప్రసంగం వినకుండానే వాకౌట్ చేయడం ఎంత వరకు సమంజసం? ఈ విధంగా చేయడం తెలంగాణ ప్రజలను, రాజ్యాంగాన్ని అవమానించడం కాదా అని నేను అడుగుతున్నాను. గవర్నరు గారు చాలా అసత్యాలు చెబుతున్నారు, చాలా బాధ అనిపిస్తుందని ఒక పెద్ద మనిషి వాకౌట్ చేశారు. ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్, భూ–పంపిణీ, మైనారిటీలు, గిరిజనుల గురించిన అంశాలే లేవని మరో పెద్ద మనిషి వాకౌట్ చేశారు. అసలు ప్రశంగం వినకుండానే, ఆ పేజీలు రాకుండానే ముందే ప్రిపేరై వచ్చి వాకౌట్ చేయడమనేది ప్రజలందరూ గమనించారు. వాళ్ల పరిపాలించిన ఇన్నేళ్లలో ఈ అంశాలపై ఏమి ఉద్ధరించారు? నిజంగా వాళ్ల ఉద్ధరించి ఉంటే ఆయా వర్గాలకు ఈ రోజు ఈ పరిస్థితి ఉండేదా అని అడుగుతున్నాను. ఇన్ని సంవత్సరాలు పరిపాలించి ఈ ప్రాంతాన్ని సర్వనాశనం చేసి ఆనాటి ప్రభుత్వంలో ఒక్క మాట కూడా మాట్లాడని వీళ్ల ఈ రోజు జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వాకౌట్ చేయడం చాలా బాధాకరం. గవర్నరు ప్రసంగంలో ఏమి అబద్ధం ఉంది? గవర్నరు ప్రసంగం మీది ఏ ప్రశ్నలు వేసినా సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎన్నడూ లేని విధంగా శీతాకాల సమావేశాలను పొడిగించి వాళ్లకు మాట్లాడడానికి అవకాశం ఇస్తే ఒకాయన వెళ్లిపోయాడు, మరొకాయన మాట్లాడడానికి ఇంకేముంది ముగించండని అన్నారు. ఈ విధంగా మాట్లాడడానికి అవకాశం ఇస్తామన్నా వినియోగించుకోరు. ఈరోజు ప్రసంగానికి ముందే వాకౌట్ చేస్తున్నామని చెప్పడం చాలా బాధాకరం. తెలంగాణ సాధించుకున్న తరువాత వాళ్లలో మార్పు వస్తుందని అనుకున్నాము కాని ఏ మాత్రం మార్పు రాలేదు. ఏ ప్రాజెక్టు కట్టినా అడ్డుకుంటారు. ప్రక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, తమిళనాడు మరియు కర్ణాటక రాష్ట్రాల్లో తమ రాష్ట్ర ప్రయోజనాల గురించి అందరూ ఐక్యమై ప్రాజెక్టులు కట్టుకున్నారు. కట్టిన ప్రాజెక్టులు అక్రమమా, సక్రమమా అని ఎవరూ మాట్లాడలేదు. మా రాష్ట్ర ప్రాజెక్టుల గురించి పార్టీలకు అతీతంగా ఐక్యమవుతామని అన్ని పార్టీలు ఆయా ప్రభుత్వాలకు మద్ధతునిచ్చాయి. కనీసం వాళ్లను చూసైనా వీళ్ల నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. ఎప్పుడు చూసినా, చెడుకు చేతులు మోపుతారు, ప్రక్క రాష్ట్రంపై చేతులు మోపుతారు, ప్రాజెక్టులు కడుతున్నామంటే కేసులు వేస్తారు. ఈనాడు ప్రాజెక్టులు కడుతున్నందుకు 32కేసులు వేశారు. అభివృద్ధి జరుగుతున్నప్పుడు సంతోషపడకుండా అడుగడుగునా అడ్డుకుంటున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రెస్ మీట్లు ఏ విధంగా పెట్టాలి, ప్రభుత్వాన్ని ఏ విధంగా తిట్టాలి, ఏమి మాట్లాడాలని ఆలోచించడమే తప్ప వాళ్లకు మరో పని లేదు. ప్రాజెక్టులు కట్టడానికి ఇరిగేషన్ మంత్రి గారు రాత్రింబవళ్లు నిద్ర లేకుండా కష్టపడుతుంటే వారిని దూషిస్తారు. సభల్లో ముఖ్యమంత్రిగారు లేకపోతే లేరని అంటారు, ముఖ్యమంత్రి గారు సభలోకి వచ్చి మాట్లాడితే అన్యాయంగా మాట్లాడుతున్నారని అంటారు. ప్రతి విషయానికి విమర్శిస్తారు. ఇదే గవర్నరు గారు ఆంధ్ర ప్రదేశ్కి కూడా గవర్నరుగా ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్లో గవర్నరు గారు చాలా బాగా ప్రసంగించారని ఆ పార్టీకి సంబంధించిన వాళ్ల అంటారు. తెలంగాణలో గవర్నరు గారు ప్రసంగించినప్పుడు అదే పార్టీకి సంబంధించిన వాళ్ల వెకిలి చేష్టలు చేస్తారు. ఇదెక్కడి న్యాయం? ఉమ్మడి రాష్ట్రాలకు సంబంధించిన గవర్నరు ప్రసంగాన్ని అక్కడ అభినందిస్తారు, ఇక్కడ ఛీ కొడతారు. ఈ కుట్రలు కుతంత్రాలు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. విద్యార్థులను, ప్రజలను ఎక్కడికక్కడ రెచ్చగొట్టడమే వారి పని. ఉద్యోగ నియామకాలు జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కానీ ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. షీలాభిడే కమిటీ సరైన విభజన చేయలేదు. కమలనాథన్ కమిటీ ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లను కూడా సరిగా నియమించలేదు. ప్రభుత్వం ఒక్కొక్క సమస్యను తీర్చుకుంటూ ముందుకు పోతోంది. ఐదేళ్లలో కచ్చితంగా లక్ష ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న ప్రభుత్వం ఇప్పటికే దాదాపు 20వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేసి, కొత్త ఉద్యోగాల నియామకాల గురించి కసరత్తు చేస్తోంది. ఎక్కడ ప్రజలు అసహనంగా ఉన్నారో, ఎక్కడ కోపంగా ఉన్నారో అక్కడ వాళ్ల అగ్నికి ఆజ్యం పోసే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారికి నిరుద్యోగ

సమస్య గురించి తెలుసు. విద్యార్థులు మాట్లాడారంటే ఒక అర్థం ఉంది. కానీ వీళ్ల మధ్యలో దూరి మాట్లాడించడం, రెచ్చగొట్టడం చాలా బాధాకరం. ప్రక్కనే ఉన్న చత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, జార్ఖండ్ రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రానికి పురోభివృద్ధిలో వ్యత్యాసం చూడండి. సింగరేణి వంటి సంస్థలను బలోపేతం చేయడానికి ప్రయత్నం చేస్తుంటే అక్కడికి కూడా వెళ్లి రాజకీయాలు చేస్తున్నారంటే ఎంత బాధాకరమైన విషయం. అందరూ భయ పెడితే భయపడే ముఖ్యమంత్రి కాదు. ఆయన సింహం లాంటి వాడు, ఎంత మంచివాడో అంత జగమొండి కూడా. ఎన్నో రోజులుగా పాతుకుపోయిన సమైఖ్య పాలకులను కూకటి వేళ్లతో పీకేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వాడు. ఏదో మాట్లాడేస్తాము, ఏదో చేసేస్తాము, గట్టిగా అరుస్తాము అంటే మాత్రం ముఖ్యమంత్రి ఇంకా గట్టిగా నిర్ణయాలు తీసుకుంటారన్న విషయం వాళ్లు గుర్తు పెట్టుకోవాలి. ఒకట్రెండు పార్టీ నాయకులు కుప్పిగంతులు వేస్తున్నారు. అవన్నీ ఇక్కడ నడవవు.

**11.20 ఉ.** కుప్పిగంతులు వేస్తున్న ఒకటి రెండు పార్టీల నాయకుల ఆటలు ఇక్కడ నడవవు. కొండనైనా ఢీకొట్టే ధైర్యం మా ముఖ్యమంత్రికి ఉంది. ఆయన వెనక తెలంగాణ ప్రజలున్నారు. ప్రజలంతా కూడా బ్రహ్మరథం పట్టి ముఖ్యమంత్రిగా పూర్తి అధికారాలనిచ్చినందుకు 5 సంవత్సరాల్లో జరిగే అభివృద్ధిని రెండున్నర సంవత్సరాల్లో చేసినందుకు ఏ ఎన్నికలు పెట్టినా ప్రజల అండతో బ్రహ్మాండమైన మెజారిటీ వస్తోందని ఓర్వలేక ప్రజలను రెచ్చగొడుతున్నారు. చాలా మంది ముఖ్యమంత్రులు అరచేతిలో స్వర్గం చూపించారు. మోచేతికి బెల్లం నాకించారు. ఎన్నో అక్రమాలు చేశారు. అసెంబ్లీలో తెలంగాణ పదాన్ని ఉచ్ఛరించకూడదన్నప్పుడు కూడా ఎవరూ మాట్లాడలేదు. అనేక రకాల దోపిడీలు చేసినప్పుడు ఏమీ మాట్లాడలేదు. కరెంటే ఉండదనే వారికి గూబ గుయ్యిమనేలా ఈరోజు పరిపాలన కొనసాగుతోంది. ఒక్క పైసా కూడా ఇవ్వము ఏమి చేసుకుంటారో చేసుకోమని బెదిరించిన ముఖ్యమంత్రులను మనం ఇక్కడ చూశాము. ఇన్ని రోజులు పరిపాలించిన నాయకులు అప్పుడు మాకు స్వేచ్ఛ లేదు, మాకు పదవులే ముఖ్యం కనుక, అవి ఎక్కడ పోతాయో అనే భయంతో ఆ రోజు మేము చేయలేకపోయాము, ఈ రోజు మీరు చేస్తున్నారు సంతోషమనీ, ఏదైనా సలహాలు, సూచనలు ఇచ్చి ఉంటే ప్రజానీకం కూడా మీరు చేసిన తప్పులను మర్చిపోయి మిమ్మల్ని కూడా ఆదరించేవారు. మీరు ఎవరు కూడా ఆ ప్రయత్నం చేయడం లేదు. నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే గవర్నరు గారి ప్రసంగంలో ఏ అంశంలో తప్పులున్నాయి, ఏ ప్రాజెక్టులో తప్పులున్నాయి, సంక్షేమ పథకాల్లో ఏమి తప్పులున్నాయనే విషయాలు మాట్లాడ్డానికి ఇది ఒక వేదిక. ఎక్కువ సమయం మాట్లాడ్డానికి మనకు అవకాశం ఉంది.

ప్రక్క రాష్ట్రంలో సంవత్సరాలు సంవత్సరాలు సభ్యులని సభ నుండి సస్పెండ్ చేసినా ఎవరూ మాట్లాడ్డానికి లేదు. అక్కడ ప్రతిపక్ష నాయకులకు మాట్లాడే అవకాశం లేదు. ఇక్కడ ప్రతిపక్షనాయకుడికి ప్రతి ఒక్కరికీ మాట్లాడే అవకాశం ఉన్నా ఉపయోగించుకోకుండా దుర్వినియోగం చేస్తూ రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకొన్నారు కాబట్టే వారిని సస్పెండ్ చేయడం జరిగింది. దీన్ని తెలంగాణ ప్రజలంతా గమనిస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధి అంటే అద్దాల మేడలు, గోడలకు రంగులు వేసి చూపించడం కాదు. సామాన్య ప్రజానీకం, బీద బడుగు, బలహీన వర్గాల వారు, అట్టడుగు జాతుల వారు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ముందుకు వెళితేనే అభివృద్ధి జరుగుతుందని డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. ఒకాయన హైటెక్ సిటీ చూపించి నేనే కట్టానంటాడు, ఇంకొకతను బంజారాహిల్స్‌లో, జూబ్లిహిల్స్‌లో రోడ్లు నేనే వేయించానంటాడు. గ్రామీణ ప్రాంతాల్లో లక్షల మంది ఇతర ప్రాంతాలకు వలసలు పోయి బ్రతుకుతున్నారు. మా 13 జిల్లాలు పేద జిల్లాలని ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తీసుకొచ్చిన వాళ్లు బాగు పడ్డారు, కానీ ప్రజలు మాత్రం బాగు పడలేదు. గవర్నర్ ప్రసంగం మీద చర్చించడానికి సభ ఉంది. దయచేసి దాన్ని ఉపయోగించుకోవాలి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మాత్రం మా ప్రభుత్వం ఊరుకోదు. క్రొత్త జిల్లాలు ఏర్పాటు చేస్తే దానికి కూడా రాద్ధాంతమే. ఏ నాయకుడైతే ప్రాతినిధ్యం వహిస్తున్నాడో, కాంగ్రెస్ నాయకులు గాని, మిగతా నాయకులు కాని వారు వారి నియోజక వర్గాలు జిల్లా కేంద్రాలు కావాలని పైరవీలు చేస్తారు, మాట్లాడితే దీక్షలు చేస్తారు. జిల్లాల విభజన కరెక్ట్‌గా లేదని ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడతారు. మీకు జిల్లాలు కావాలి, రాజకీయం కావాలి. ఎక్కడైనా న్యాయం ఉందా అధ్యక్షా, ఒక రాజకీయ నాయకుడు కల్వకుర్తికి వచ్చి ఇది పెద్ద రెవెన్యూ డివిజన్ కావాలని దీక్ష చేస్తాడు. రెవెన్యూ డివిజన్ ఇచ్చిన తరువాత జిల్లాలు బాగోలేవంటాడు. మీకు చిత్తశుద్ధే ఉంటే రెవెన్యూ డివిజన్లు కావాలని, జిల్లాలు కావాలని ఎందుకు వినతి పత్రాలు ఇస్తారు, ఎందుకు ధర్నాలు చేస్తారు. ప్రజలు మిమల్ని గమనిస్తున్నారు. అవకాశం వచ్చినప్పుడు ఎక్కడ వాత పెట్టాలో అక్కడ వాత పెడతారు.

గతంలో సామాన్య ప్రజలు ఎస్.పి. దగ్గరకు వెళ్లాలన్నా, కలెక్టర్ దగ్గరకు వెళ్లి వినతి పత్రం ఇవ్వాలన్నా అవకాశం లేకపోయేది. ఈ రోజు మామూలు వ్యక్తులు కూడా అన్యాయం, అక్రమాలు జరిగినా

అధికారుల దగ్గరకు వెళ్లి మాట్లాడుతున్నారు. దరఖాస్తులు ఇస్తున్నారు. గతంలో పోలీస్ స్టేషన్ను చూడని వారు కూడా కలెక్టరేట్ను చూస్తున్నారు. సామాన్య ప్రజలు మా గురించే పడిగాపులు పడాలి, పంచాయితీలైతే మా దగ్గరకే రావాలి కానీ, అధికారుల దగ్గరకు వెళ్లొద్దనే ఒక అహంకార పూరితమైన స్వభావం కల్గిన నాయకులే ఈ రోజు జిల్లాలు వద్దని మాట్లాడుతున్నారు. ఇదంతా ఓర్వలేని తనమే.

రాష్ట్ర ఎదుగుదలకు ప్రామాణికం జి.ఎస్.డి.పి. కేవలం అంకెలు వేయడంతోనే జి.ఎస్.ఒ.పి. పెరుగుదల అనేది రాదు. అంకెలు వేసుకొని ఇష్టం వచ్చినట్లు చేస్తే దేశంలోని ఆయా సంస్థలు మీ లెక్కలు తప్పు అని చెప్పవా? జాతీయ స్థాయిలో 11.5 శాతం ఉంటే ఇక్కడ 13.7 శాతం ఉంది. ఇది తప్పు వీళ్లే అంకెలు వేసుకున్నారని మాట్లాడతారు. వ్యవసాయాధారిత రంగాల్లో 17.2 శాతం ఉంటే, పరిశ్రమలలో 9.8 ఉంటే సేవల రంగంలో 14.6 శాతం ఉంది, దానికి ఆధారాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా ఆధారాలతో సహా సమర్పిస్తేనే భారతదేశంలో ఈ రేటింగ్ ఉందని వాళ్లు చెబుతారు. కరెంటు గురించి మాట్లాడితే పారిపోతారు. నీళ్లు, నిధులు, విస్తారమైన బొగ్గు, కరెంటు ఉత్పత్తి కావడానికి ఇవన్నీ ముడి పదార్థాలు. ఇవన్నీ ఉన్న ప్రాంతాల్లో విద్యుత్తును ఉత్పత్తి చేయకుండా, ఆంధ్ర ప్రాంతాల్లో విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నప్పుడు ఈ నాయకులు మంత్రులుగా ఉండి ఒక్క రోజు కూడా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, వర్షాలు రాక ముందే, నదులు ప్రవహించక ముందే రైతులకు కరెంట్ ఇచ్చిన మాట వాస్తవం కాదా అధ్యక్షా. వర్షాలు వచ్చి నదులు, ప్రాజెక్టులు నిండినప్పుడు కూడా కరెంట్ లేదు, కానీ ఏమీ లేనప్పుడు మేము కరెంట్ తెచ్చాము. కరెంట్ రావడానికి కొద్దిగా ఆలస్యమైతే కె.సి.ఆర్. గారు మీరు ఛత్తీస్‌ఘడ్ నుంచి స్తంభాలు వేసి వైర్ గుంజి కరెంట్ తీసుకు వస్తానన్నారు కరెంట్ ఎక్కడ పోయిందని వీళ్లు వ్యంగ్యంగా మాట్లాడారు. మూడు నెలల్లో కరెంట్ తెచ్చి ఈ రైతాంగాన్ని ఆదుకున్న పరిస్థితి మీకు తెలియదా?

ఈరోజు యాసంగి పంటలు ఎక్కడ, ఎండిపోయిన వరి కొమ్మలు ఎక్కడ, కంకులు ఎక్కడ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌లు ఎక్కడ, కాలిపోయిన మోటార్లు ఎక్కడ ధర్నాలు ఎక్కడ, మీ ప్రభుత్వ హయాంలో బషీర్‌బాగ్‌లో కాల్పుల సంఘటన ఈ ప్రజానీకానికి గుర్తు లేదా? ఆ రోజుల్లో సెల్‌ఫోన్ ఛార్జింగ్ కూడా అయ్యేది కాదు. చాలా మంది కరెంట్ లేక కరెంట్ తీగల మీద బట్టలు ఆరేసుకునే వారు. చాలా లో ఓల్టేజీ ఉందని పేపర్లలో కూడా వచ్చేది. మూడు సంవత్సరాల క్రితం విషయాలను అప్పుడే వీళ్లు మర్చిపోయి ఈ రకంగా మాట్లాడ్డము ఎంత వరకు సమంజసము. రాత్రిపూట గంట రెండు గంటలు మాత్రమే కరెంట్ ఉండేది. ఎప్పుడు వస్తుందో అని ఎదురు చూసుకుంటూ కూర్చునేవారు. కరెంట్ రాగానే హడావిడిలో మోటర్ ఆన్ చేయడానికి వెళ్లి షాక్ కొట్టి చనిపోయిన వాళ్లను కూడా చూశాము. రాత్రి పూట బావుల దగ్గర పడుకొని పాములు, తేళ్లు కుట్టి చచ్చిపోయిన వారెందరి గురించో పేపర్లలో వచ్చింది. పగలు కూడా కరెంట్ లేక ఉక్కపోతతో విసనకర్రలతో ఊపుకుంటూ ఉండే సమస్య ఆరోజు చూశాము. అసలు మన బ్రతుకుదెరువే కరెంట్ అయిపోయింది. పరిశ్రమలకు కరెంటు. వ్యవసాయానికి కరెంటు, మిగులు కరెంటు.

రెండున్నర సంవత్సరాల్లో 4వేల 190 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయడం తెలంగాణ ప్రభుత్వం యొక్క విజయంగా భావిస్తున్నాను. ఇదంతా వీళ్లకు కళ్లు ఉండి కూడా కనపడనట్లుగా ఉంది. 1994 నుంచి 2004 వరకు టి.డి.పి. ప్రభుత్వం, 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు పరిపాలించాయి. ఆరోజు కరెంట్ సరఫరా ఎలా ఉండేది, వ్యవసాయం ఏ రకంగా ఉండేది, పరిశ్రమలు ఏ రకంగా నడిచేవి. ప్రజానీకం ఎలా ఉండేది, ఇవన్నీ కూడా ప్రజలంతా చూశారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత నా ప్రజానీకం బాగుపడాలంటే, నా రైతులు బాగుపడాలంటే తక్షణమే నేను వర్షాలు తీసుకురాలేను కానీ, విద్యుత్తును తీసుకురాగలుగుతానని, విద్యుత్తును తీసుకు వస్తే, మీరు ఎ.సి.లు వాడుకుంటారు, రాజభోగం అనుభవిస్తారు, ఒక్కనాడైనా ఈ ప్రభుత్వం వల్ల కరెంట్ వచ్చిందని మాట్లాడిన పాపాన మీరు పోయారా. ప్రతి దానికి విమర్శించడం, కుటిల రాజకీయాల కోసం మీ తపన అంతా, ఇంతా కాదు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మీద మొదటి స్థానాన్ని మన ప్రభుత్వం సాధించడం మన సమర్థతకు నిదర్శనమని చెబుతున్నాను.

**11.30 ఉ.** ఇది కూడా అవాస్తవమా? సింగిల్ విండో విత్‌ఔట్ గ్రిల్స్ అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి దరఖాస్తు చేసుకున్న పదిహేను రోజుల్లో ఎటువంటి అనుమతులు లేకుండా కావలసిన సమాచారాన్ని తరువాత అందించమని అనుమతులు ఇస్తుంటే, ప్రపంచంలో ఉన్న పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు తెలంగాణ ప్రభుత్వాన్ని హర్షించి, ఈ రకమైన సంస్కరణలు తేవాలనుకుంటుంటే, ప్రతిపక్షాలకు కడుపునొప్పి లేచింది. ఈ సంస్థలన్నీ ఇక్కడకు వస్తే మాకు, మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి, మాములుగా ఉన్న వ్యక్తులు డబ్బులు సంపాదించుకుంటారు. దేశంలోనే ఐ.టి. రంగం రెండవ స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలోకి వస్తే, అప్పుడు వారి ప్రభుత్వాన్ని నిలబెట్టి నిలదీస్తే, అప్పుడు ఏమి చేయాలని వాటిపై కూడా ఇప్పుడు

విమర్శలు చేయడం నిజం కాదా? విమర్శలు కూడా మేమే వేసుకుంటున్నామా. దేశంలోనే రెండవ స్థానమని మేము రాసుకున్నామా అనే విషయాలను తెలపాల్సిన అవసరం వారికి ఉందా, లేదా?

ఈ రోజు ముప్పైఐదు వేల కోట్ల రూపాయలతో ముప్పైవేల సంక్షేమ పథకాలను పెట్టిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను. గతంలో మీ ప్రభుత్వాలు రోడ్లు వేసినా, ఏ కార్యక్రమాలు చేపట్టినా, పెన్షన్ ఇచ్చినా, ఇళ్లు ఇచ్చినా మా పార్టీ కార్యకర్తలా కాదా అని చూసేవారు ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. కాని ఈ రోజు రోడ్లు, నీరు నిధులు ఇచ్చినా ఎవరి నియోజక వర్గం, ఏ ఎమ్.ఎల్.ఏ అని అడగలేదు అధ్యక్షా. ఏ నియోజకవర్గమైనా ప్రజలు మన ప్రజలనుకుని సమాంతరంగా నిధులు కేటాయించి, అభివృద్ధి జరుపుతున్న మాటా వాస్తవమా, కాదా? తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత సర్వేని చేపడితే ఉన్న పెన్షన్లన్నీ తీసేస్తారని, కొత్త పెన్షన్లు పదిమందిలో ఒకరికి ఇస్తారని ప్రచారం చేశారు. గతంలో దాదాపు ఇరవైతొమ్మిదివేల మందికి పెన్షన్స్ ఇచ్చింటే, ఈ రోజు మా ప్రభుత్వం నలభై లక్షల మందికి పెన్షన్‌ను అందిస్తున్నామని తెలియజేస్తున్నాను. గతంలో రెండు వందల రూపాయల పెన్షన్ ఆరు నెలలకో, లేకసంవత్సరానికో ఎప్పుడు వచ్చేదో తెలిసేది కాదు. కొంతమంది పెన్షన్ గురించి తిరిగి తిరిగి మూర్ఛ వచ్చి పడిపోయేవారు. కొత్తగా పెన్షన్ రావాలంటే, ఎవరైనా ఒకరు చనిపోతేనే వచ్చేది, అలా అప్పుడు అందరూ నాకు ఎప్పుడు పెన్షన్ వస్తుంది, అంటూ వేచి ఉండేవారు. అంత ఘోరంగా బీదరికం ఉండేది. కాని మా ప్రభుత్వం టార్గెట్ లేకుండా ఎంతమంది పెన్షన్ కావాలని ఎన్ని లక్షలమంది అర్హులైన వారున్నా కూడా ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తామని, కటాఫ్ డేట్ లేకుండా దాదాపు నాలుగైదు వేల కోట్ల రూపాయల పెన్షన్లను అందిస్తుంటే, గతంలో మాట్లాడిన మాటలకు క్షమాపణలు చెప్పి వాస్తవాలను ప్రజలకు చెప్పవలసిన బాధ్యత ప్రతిపక్షాలకు ఉందా, లేదా? గవర్నరు ప్రసంగంలో ఉన్న ఆసరా పెన్షన్లు అబద్ధమా అని అడుగుతున్నాను. గౌరవ సభ్యులు మా ఎమ్.ఎల్.ఏలు, ప్రతిపక్ష పార్టీ వారు ఒంటరి మహిళలకు వెయ్యి రూపాయలు పెన్షన్ ఇవ్వమని అడిగితే, వాస్తవాన్ని అంగీకరించి వారిని ఆదుకునేందుకు జీ.ఓ. ఇచ్చారు. కాని జీ.ఓ. ఇచ్చిన తరువాత ఒకరు కూడా ఈ విషయమై మాట్లాడలేదు. ప్రతిపక్ష పార్టీల వారు పెన్షన్ గురించి ప్రజలతో దరఖాస్తులను పెట్టించి, శాంక్షన్ చేయించి, వారితో ఫోటోలు దిగి పత్రికల్లో వేయించుకుంటారు. సభలో వ్యతిరేకంగా మాట్లాడుతారు. మేము వద్దన్నా టి.ఆర్.ఎస్.ప్రభుత్వం పెన్షన్లు, మరియు సి.ఎమ్.ఆర్.ఎఫ్ నుంచి వైద్యం కోసం ఆరు లక్షలు ఇస్తున్నది, వద్దన్నా కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో కాకుండా ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయిస్తున్నందున చెక్‌లు మేమివ్వమని వారిని చెప్పమనండి. అక్కడ షోపుటప్ చేసుకోవడంలో, రాజకీయ లబ్ధి పొందడంలో మా ప్రభుత్వాన్ని, పార్టీని ఉపయోగించుకుంటున్నారు. సభలోకి వచ్చినప్పుడు మాత్రం సంబంధం లేకుండా వాకౌట్ చేస్తాము, ప్రజలకు అన్యాయం జరుగుతోందని మాట్లాడుతున్నారు. ఈ విధంగా మాట్లాడ్డం ఎంత వరకూ సమంజసమని అడుగుతున్నాను. గవర్నరు ప్రసంగంలో ఇవి తప్పులా అని అడుగుతున్నాను.

యాభైరెండు శాతం గల బి.సి కులాలకు, గత ప్రభుత్వం ఏదైనా మంచి చేయాలని ఆలోచన చేసిందా? మైనారిటీ వర్గాలకు ఏమైనా చేయాలని ఆలోచన చేసిందా, ఎస్.సి, ఎస్.టి వర్గాలు బ్రతికేందుకు దారి చూపాలని ఆలోచన చేశారా? కాని అన్ని విషయాలను మా ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి ప్రగతి భవన్‌ను ఏర్పాటు చేసి రోజుకి వంద నుండి వెయ్యి మందిని కలవడమే కాకుండా, లక్ష మందికి లబ్ధి జరిగే విధంగా ఉండాలని, రాత్రింబవళ్లు సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ ప్రగతి భవన్‌ను వేదికగా చేసుకుని అధికారులతో సమావేశాలు జరుపుతూ, ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుంటే, వాటిని కూడా వేరే విధంగా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో యాభైరెండు శాతం జనాభా గల వారిని ఓటు బ్యాంకుల్లా మాత్రమే ఉపయోగించుకున్నారు తప్ప వారికి బ్రతుకు తెరువు చూపించాలనే ఆలోచన చేయలేదు. ఒక పార్టీ బి.సిల పార్టీ అంటోంది, మరో పార్టీ పేదల పార్టీ అంటోంది, కాని యాభై నుంచి అరవై సంవత్సరాలు పరిపాలించిన పార్టీలు అట్టడుగు వర్గాల సంగతుల విషయంలో ఆ గ్రామాల్లో ఎటువంటి కార్యక్రమాలను చేపట్టారు. ఏ కులవృత్తి వారైనా వారి కుల వృత్తులపై బ్రతుకుతున్నారా, ఏ జాతైనా వారి వృత్తిపై బ్రతుకుతున్నారా అని అడుగుతున్నాను. మా ప్రభుత్వం ఆ జాతులకు ఏమైనా సంక్షేమ కార్యక్రమాలను చేయాలనుకుంటే, వాటిని కూడా కుల రాజకీయాలని మాట్లాడుతారు. కుల రాజకీయాలు మీవా, మావా అని అడుగుతున్నాను. మీ పార్టీల కులవృత్తే కుల రాజకీయాలు చేయడమని తెలియజేస్తున్నాను. కాని మా ప్రభుత్వ వృత్తి పేద ప్రజల సంక్షేమ వృత్తి. ఈ రోజు ఎంతోమంది అట్టడుగు వర్గాల వారున్నారు.

(బెల్)

సభకు వచ్చేప్పుడు నా బిడ్డ, నా భార్య సభలో నిదానంగా మాట్లాడమని, లేకపోతే మాకు అర్థం కావడం లేదని చెప్పారు. కనుక నిదానంగా చదువుతున్నాను. తమరు నాకు కొంత సమయం

ఇవ్వాలని అడుగుతున్నాను. మాట్లాడేవారు, ప్రతిపక్షాలు ఎవరూ లేనందున నేను నిదానంగా మాట్లాడుతానని తెలియజేస్తున్నాను.

ఎమ్.బి.సి కులాలు వెనుకబడిన కులాలు అధ్యక్షా. ఊళ్లలో ఒరేయ్ దొమ్మరోడా, అరె పింజరోడా, అరె డొక్కలోడా అని మాట్లాడేవాళ్లు. మేము చిన్నప్పుడు ఇవి తిట్లని అనుకునేవాళ్లము. కాని పెద్దగా ఎదుగుతున్న కొద్దీ ఇవి కులాలని అర్థమయ్యాయి, వీళ్లు మనుషులని, జాతులని తెలిశాయి. కాని ఏనాడు కూడా వీరిని గౌరవించలేదు. వీళ్లు ఎక్కడ తిని, ఎక్కడ పడుకుని, ఎలా బ్రతుకుతారో తెలియదు. వీళ్లకి ఓటు హక్కు కూడా లేదు. కొన్ని కులాలకైతే గుర్తింపే లేదు. కులాలపేర్లతో తిట్లుతిట్టి, కులాల పేరుతో ఓట్లు దండుకున్నారు. కాని ఈ రోజు చిన్న వర్గాల వారికి భోజనం పెట్టి పక్కలో కూర్చోబెట్టుకుని కుమ్మరోళ్లు, కమ్మరోళ్లు, హాస్లోళ్లు, చేపలు పట్టేవారు, కల్లుగీసేవారు, గోల్లోళ్లు, ఎరికలు, మేదరోళ్లు, బోయలు, పద్మశాలీలు, ఈ విధంగా కులాలవారిగా వారి క్షేమాలను తెలుసుకుంటుంటే, ప్రతిపక్షాలు వీరిని పలకరించలేదు. అదేవిధంగా వీరి సంక్షేమం కోసం ఎన్ని కోట్ల రూపాయలు కేటాయిస్తారో అని ప్రతిపక్షాలకు కడుపు మండుతోంది. ఎందుకంటే, వీరందరూ కూడా మంచిగా ఖద్దరు బట్టలు వేసుకుని, వాహనాలు కొని, మీరు (ప్రతిపక్షాలు ) ఇన్ని సంవత్సరాలుగా మమ్మల్ని పట్టించుకోలేదు. మా ముఖ్యమంత్రి పట్టించుకున్నాడని మాట్లాడుతారని దానిపై కూడా రాజకీయం చేస్తున్నారు. వీరు మనుషులు కాదా? ఈనాటి వరకు శాసనసభ మొహం చూడని వారున్నారు.

ఈ రోజు మార్కెట్ కమిటీల్లో రిజర్వేషన్లు పెట్టి ఎక్కడెక్కడ అవకాశాలు ఉంటే అక్కడ నామినేటెడ్ ఉద్యోగాలకు అవకాశం ఇస్తూ వీరిని ఏ విధంగా పైకి తేవాలని మా ప్రభుత్వం ఆలోచన చేస్తుంటే, ప్రతిపక్షాల పార్టీల అనుభవాలను మాకు తెలిపి, ఆ విధంగా కార్యక్రమాలు చేయమనండి, కాని మేము చేస్తున్న కార్యక్రమాలను, అంటే, "తినే అన్నంలో రాళ్లు వేసినట్లు" మీ వ్యవహారశైలి ఏమిటని అడుగుతున్నాను. కొన్ని కులాల సమావేశాలకు మేము వెళ్లినప్పుడు చాలా బాధ కలిగింది. ఎందుకంటే, మా వృత్తులు పోయాయి, మేమే కూలీలుగా మారమని, ఉప్పరోళ్ల జాతి ఎక్కడ ఉందో తెలియదు. భగీరథ వంశం నుంచి వచ్చినామన్నారు. కాని మా బ్రతుకులు ఈ విధంగా అయిపోయాయని ఏడ్చారు. వీరి సంక్షేమాలకు వెయ్యి కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తుంటే, ఈ రోజు రాజకీయం చేయడం, దురదృష్టకరమని తెలియజేస్తున్నాను.

ఎస్.సి, ఎస్.టి వర్గాలు రాబోయే రోజుల్లో అన్ని విషయాల్లో అవకాశం కల్పించి వారిని ఆర్థికంగా ఏ విధంగా అభివృద్ధి పథంలోకి తేగలమని అధికారులు చూస్తున్నారు. మైనారిటీ వర్గాలను ఏనాడైనా పట్టించుకున్నారా అని అడుగుతున్నాను. కాని ఈ రోజు వారి కోసం ఇఫ్తార్ విందు కావచ్చు, కబ్రస్థాన్‌లకు స్థలాలు కావచ్చు, మైనారిటీ వర్గాలకు లోన్లు ఇవ్వడం కావచ్చు, మైనారిటీ వర్గాలు చదువుకోనందునే బీదరికంలో ఉన్నారని భావించినందున, వీరికి చదువు ముఖ్యమని మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలను మా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంటే, వారికి (ప్రతిపక్షాలకు ) కడుపు మండి ఇన్ని రెసిడెన్షియల్ కళాశాలల, వీరు స్కూలుకెల్లి చదువుకోవడమా అనుకుంటున్నారు. ఈ వర్గాల వారు కేవలం పండ్లు అమ్ముకోవడం, డ్రైవర్ పని చేయడం, ఫుట్‌పాత్‌లపై పనులు చేసుకుంటూ బ్రతుకుతూ ఉండాలనే విధంగా, ఏ విధంగా బాగు పడతారని, వీళ్లు చదువుకుని కలెక్టర్లు అవుతారా అనే రీతిలో మాట్లాడడం మంచి పద్ధతి కాదని తెలియజేస్తున్నాను.

11.40 ఉ. వీళ్లు ఎలా బాగుపడతారని ప్రతిపక్షంలోని వారు మాట్లాడుతున్నారు. అది మంచి పద్ధతి కాదు. చేపల పెంపకం గురించి అసెంబ్లీలో మాట్లాడితే, రోజంతా దాని మీదనే మట్లాడుతారా అని ఒకాయన అంటున్నాడు. చేపలు పట్టేవాళ్లు మనుష్యులు కారా? లక్షల మంది బెస్తవారు, గంగపుత్రులు, ముదిరాజులు రోడ్డు మీద పడ్డారు. వారంతా చేపలు, పండ్లు అమ్ముకుని బ్రతికేవారు. అడవులు నాశనమయ్యాయి, పనులు లేవు, చెరువులు పోయాయి, చేపలు లేవు. ఈ రోజు చేపలు ఉత్పత్తి అయితే చేపలమ్ముకుని బ్రతుకుతారు. చేపల పెంపకానికి నిధులు ఇచ్చి అభివృద్ధి చేస్తే కోట్ల రూపాయల వ్యాపారం చేసుకోవచ్చు. వాటి మీద కొన్ని కుటుంబాల వాళ్లైనా బాగుపడతారని మత్స్యకారులకోసం వచ్చే సంవత్సరంలో రూ. 60కోట్లు కేటాయించి, తరువాతి సంవత్సరంలో రూ.100కోట్లు కేటాయిస్తామంటే ప్రతిపక్షాల వాళ్లు భయపడిపోతున్నారు. వారు సమైక్య రాష్ట్రంలో రెండు మూడు కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించేవారు.

మేము చేపల ఉత్పత్తి పెంచి యువకులకు ఉపాధి కల్పించాలని చూస్తున్నాము. ఇప్పుడు చెరువులన్నీ కళకళలాడుతున్నాయి. చేపలు పెంచడం కూడా వ్యవసాయమే. అదొక గొప్ప వృత్తి. ముదిరాజ్ సోదరులంతా సంతోషిస్తుంటే వీళ్లు మాత్రం బాధ పడుతున్నారు. ఓట్లప్పుడు మాత్రం వీళ్లు వెళ్లి రాజకీయం చేస్తారు. చేపలు తింటే ఏ రోగాలు రావు, కొలెస్ట్రాల్ ఉండదని దాని విస్తృతంగా ప్రచారం చేసి చేపల ఉత్పత్తి పెంచాలి. కాని వాళ్లు ఆ పని చేయలేదు ఎందుకంటే ఆ వృత్తిలో ఉన్నవారంతా బాగుపడతారని చేయలేదు.

ఈరోజు గొర్రెల గురించి మాట్లాడితే గంటలు గంటలు మాట్లాడతారా అని వాళ్లు అడుగుతున్నారు. లక్షల మంది కురుమ

కులస్తులు గొర్రెల పెంపకంచేసి జీవనం కొనసాగిస్తున్నారు. గొర్రెలను మేపడానికి కొన్ని కిలోమీటర్ల దూరం వెళ్లి వస్తున్నారు. ప్రతి ఇంటికి ఇరవై గొర్రెలు, ఒక మేకపోతు ఇచ్చి ఒక యూనిట్‌గా చేసి ప్రభుత్వం వారికి సహాయం చేస్తుంటే దాని మీద కూడా వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు.

అగ్గిపెట్టెలో పట్టే చీర నేసే నైపుణ్యం మన చేనేత కార్మికులకు ఉంది. చేనేత రంగాన్ని అభివృద్ధి చేయడానికి అహర్నిశలు కేటీఆర్‌గారు కృషిచేస్తున్నారు. అందులో భాగంగా ఉద్యోగులందరూ ప్రతి సోమవారం చేనేత వస్త్రాలు ధరించాలని చెప్పడం వల్ల చేనేత కార్మికుల బిజినెస్ పెరిగింది. రూ.2 లక్షల నుండి రూ.3లక్షలు సంపాదించే వారు ఈనాడు రూ.13 లక్షల నుండి రూ.14 లక్షల వరకు సంపాదించేంతగా వారి ఆదాయం పెరిగింది. ఆ విధంగా చేనేత రంగాన్ని ప్రమోట్ చేస్తుంటే, దాని గురించి కూడా వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు.

ఉద్యోగస్థులకు ఫిట్‌మెంట్ ఇస్తే కూడా వాళ్లు విమర్శిస్తున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆర్‌టిసి వారికి జీతాలు పెంచినా వాళ్లు విమర్శిస్తున్నారు. సింగరేణిని బలోపేతం చేస్తుంటే విమర్శిస్తున్నారు. ప్రభుత్వం ఏ పని చేసినా వారు విషం కక్కుతున్నారు. నిరుద్యోగ సమస్య ఉంది. కాదనడం లేదు. ముఖ్యమంత్రిగారికి మా నిరుద్యోగ తమ్ముళ్ల బాధ తెలుసు. ఖచ్చితంగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పారు. భర్తీ చేస్తారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆలస్యం అయింది. ప్రభుత్వం వచ్చిన మూడు రోజులకే రైతుల రుణ మాఫీ జరగాలని రైతులను రోడ్లకు ఈడ్చుకొచ్చిన చరిత్ర వాళ్లది. బ్యాంకులలో వడ్డీ కట్టవలసిన అవసరం లేదని, ప్రభుత్వమే కడుతుందనీ, ముఖ్యమంత్రిగారు బ్యాంకర్లతో మీటింగ్ పెట్టి చెప్పిన తరువాత వడ్డీ కట్టాలంటున్నారనీ ప్రతిపక్షాల వారు అసత్య ప్రచారం చేస్తున్నారు. ఒక్క రైతును అయినా తీసుకువచ్చి బ్యాంకు వాళ్లు వడ్డీ కట్టాలన్నారని చెప్పించమనండి. అటువంటి వాళ్లమీద ఖచ్చితంగా చర్య తీసుకుంటారు. ప్రతి దాని మీద విమర్శలే అధ్యక్షా.

మా ఈటల రాజేందర్‌గారు జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ వాళ్లకు కూడా సన్న బియ్యం పెట్టాలని ఆలోచన చేస్తుంటే ఒక నాయకుడు దానిని కూడా ఎంతో దుర్మార్గంగా విమర్శిస్తున్నాడు. ప్రతి దానిని విమర్శిస్తున్నారు. ఎప్పుడు వీళ్ల ప్రభుత్వం పోతుంది, మేము ఎప్పుడు అధికారంలోకి రావాలా అని ప్రతిపక్షం వాళ్లు చూస్తున్నారు. అది సాధ్యం కాదు, ప్రజలు ఎన్నుకోవాలి, ఎలక్ట్రానిక్ ఓట్లు వచ్చాయి, ఫోటోలు కూడా పెడుతున్నారు, కన్‌ఫ్యూజ్ కాకుండా ఓటు వేస్తారు. ప్రజల పక్షాన ఎవరుంటారో వారికి మాత్రమే ప్రజలు పట్టం కడతారు.

మా జిల్లాలో పద్నాలుగు లక్షల మంది వలస పోయారు. ఇప్పటికి కూడా త్రాగడానికి నీళ్లు లేవు. గతంలో మాజిల్లాలో పదిహేను రోజులకు ఒకసారి నీళ్లు వచ్చేవి. ఇప్పుడు మూడు నాలుగు రోజులకొకసారి నీళ్లు వస్తున్నాయి. మిషన్ భగీరథ కార్యక్రమంలో ప్రతి ఇంటికి నల్లా ఇవ్వాలని చూస్తుంటే దాని మీద కూడా మాట్లాడతారు. మిషన్ కాకతీయ అంటే ఒకాయన కమీషన్ కాకతీయ అంటున్నాడు. ఆయన అలా మాట్లాడడానికి నోరెలా వస్తుంది? చెరువులు నిండుతుంటే ఓర్వడం లేదు. పంటలు పండుతుంటే, మార్కెట్స్ నిండి కళకళలాడుతుంటే, గోదాములు నిండుతుంటే ఓర్వడం లేదు.

ఒక మంత్రి మా జిల్లాకు ప్రాజెక్టుల నిమిత్తమై వచ్చి పనులు చేయిస్తుంటే ఆ జిల్లాను గతంలో పాలించిన జిల్లా నాయకులు సంతోషపడాలి. మేము చేయని పని ఆ మంత్రి చేశాడని సంతోషపడాలి. వారు ఇరిగేషన్ మంత్రిని విమర్శిస్తున్నారు. మంత్రిగా పని చేసిన నాయకుడు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే కాంగ్రెస్ పార్టీ సభ్యులు కాని, టిడిపి సభ్యులు కాని ఖండించలేదు. ఈ రోజు నాకు కడుపు మండుతోంది. మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులు చేపడుతుంటే అడ్డుతగులున్నారు. అక్కడ ఎలుకలే లేవు కాని పులులున్నాయి, సింహాలున్నాయి, పర్యావరణానికి ముప్పు కలుగుతుందని కాంగ్రెస్ నాయకుడు వెళ్లి కోర్టులో కేసు వేశాడు, హైకోర్టులో వీళ్ల పప్పులుడకలేదు, గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేశారు. ప్రాజెక్టులు రాకుండా ఉండాలని చూస్తున్నారు. ప్రాజెక్టులు పూర్తి అయితే, రెండు పంటలు పండితే వారిని ఊర్లోకి రానివ్వరని, తరిమికొడతారని భయపడుతున్నారు. గతంలోనే వాళ్లు ఆ ప్రాజెక్టులు తీసుకువచ్చినట్లయితే ఆ జిల్లాలో పరిస్థితి ఎంత బాగుండేది. ఆ రోజే రాజీనామాలు చేయమంటే రాజీనామ చేసి ఐక్యంగా కొట్లాడి ఉంటే తెలంగాణ ఎప్పుడో వచ్చి ఉండేది, మా జీవితాలు బాగుపడేవి. ఇప్పుడు వారంతా ప్రాజెక్టులను అడ్డుకోవాలని చూస్తున్నారు, కాని ఎవరూ అడ్డుకోలేరు. వారు కాదు, ఎవరొచ్చినా ఈ ప్రాజెక్టులను అడ్డుకోలేరు. పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులు, మల్లన్న సాగర్ ప్రాజెక్టును కాని అడ్డుకునే శక్తి వారికి లేదు. మీలాగ రాజకీయం చేసి, ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తే ఏ ఒక్క నాయకుడు గ్రామాలలో తిరగలేని పరిస్థితి ఉంటుంది. కాని మీ లాంటి పద్ధతులు మేము చేయము. తెలంగాణ రావడం ఎంత కష్టమైందో, ఎన్ని వేల ప్రాణాలు పోయాయో, మా నాయకుడు చావు అంచువరకు వెళ్లి బయటకు వచ్చాడు. ఆనాటి పరిస్థితులు చూశాము కాబట్టి మిమ్ములను పట్టించుకోకుండా ముందుకు పోవాలని చూస్తున్నాము. మీరు చేసే చర్యల వల్ల ఏదో ఒక రోజు మీకు గుణపాఠం చెప్పే రోజు వస్తుంది.

తెలంగాణ ప్రజానీకం మొత్తం ప్రభుత్వం పట్ల, మా ముఖ్యమంత్రి పట్ల ప్రజలందరూ చిత్తశుద్ధితో ఉన్నారు. ఆ రోజు ఉద్యమ సమయంలో కూడా ఇదే రకంగా మాట్లాడారు వాళ్లు. కేసీఆర్ వల్ల ఏమవుతుందని, ఏమి చేయగలడని అన్నారు. 15 మంది ఎమ్ఎల్ఏలతో ఏమి చేయగలడు, ఏమి చేతనవుతుందని, ఎప్పుడో దుకాణం మూసేస్తాడని అన్నారు. తెలంగాణను డిక్లేర్ చేసిన తరువాత ఆ తీర్మానం వెనుకకు పోవాలని, ఉద్యమాన్ని అణచి వేయడానికి తప్పుదోవ పట్టించడానికి, ఖమ్మంలో, నిమ్స్‌లో ఎన్నో ప్రయత్నాలు చేశారు. వచ్చిన తెలంగాణ ఆలస్యం కాకుండా ఇచ్చి ఉంటే ఇంతమంది చనిపోయేవారా? నిజంగా వీళ్లంతా ఐక్యంగా ఉండి ఆరోజే తెలంగాణను సాధించుకుని ఉంటే ఇన్ని వేల మంది తెలంగాణ రాష్ట్రం కోసం చనిపోయేవారా? ఈ చావులకు కారణం ఎవరు? ఒక్కనాడైనా ఈ అసెంబ్లీలో చావుల గురించి మాట్లాడారా? వందల మంది ఆత్మహత్య చేసుకుంటే ఒక స్యూసైడ్ గురించి అయినా మాట్లాడి, చర్చించి సంతాపం ప్రకటించారా? ఏమి చేయలేదు, అయినా ఓర్చుకొన్నాము. తెలంగాణ సాధించుకొని ప్రభుత్వం ప్రగతి పథంలో ముందుకు పోతూ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోంటే ప్రతి రోజు ఏ పని చేసినా విమర్శించుకుంటూ, వ్యక్తులను టార్గెట్ చేసి డీమోరలైజ్ చేసి తెలంగాణ అభివృద్ధి కాకుండా చేయాలని ప్రయత్నం చేస్తే మేమెలా ఊరకుండాలని అడుగుతున్నాము. ఈరోజు ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. వాటి గురించి గవర్నర్ గారి ప్రసంగంలో అమలు చేసిన వాటి గురించి చెప్పారు. ఐదు సంవత్సరాల సమయం ఉంది, వారు అడ్డం చెప్పకుండా ఉంటే మొత్తం ప్రాజెక్టులు ఐదు సంవత్సరాలలో పూర్తి అయ్యేవి. కేంద్రంలో ఐఏఎస్ అధికారులను వెంటనే కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ఉంటే బాగుండేది. టిడిపి పార్టీ కేంద్రంతో పొత్తు కుదుర్చుకుంది. వాళ్ల మీద ఒత్తిడి తెచ్చి ఉంటే బాగుండేది. కమల్‌నాథన్ కమిటీ తప్పులు లేకుండా విభజన చేసి ఉంటే, షీలాభిడే కమిటీ .....................

(ఈ దశలో మైక్ కట్ అయింది.)

మిస్టర్ స్పీకర్: శ్రీనివాస్‌గౌడ్‌గారూ మైక్ కట్ అయింది, త్వరగా ముగించండి.

శ్రీ వి. శ్రీనివాసగౌడ్: సరే అధ్యక్షా, త్వరగా ముగిస్తాను.

**11.50 ఉ.** మీ మాటకు గౌరవం ఇస్తాను. మీరు చెప్పిన ప్రకారం వింటాను. మరొకసారి నాకు ఎక్కువ సేపు మాట్లాడే అవకాశం ఇవ్వండి. వీళ్లు ఏమి మాట్లాడినా వినడానికి ప్రజలేమి తిక్కవాళ్లు కాదు, మా తెలంగాణ ప్రజలు చాలా తెలివైన వాళ్లు. వీళ్ల తీరును ప్రజలు గమనిస్తున్నారు. మా ముఖ్యమంత్రి గారికి చిత్తశుద్ధి ఉంది. మా ముఖ్యమంత్రి గారు చెప్పినవన్నీ వంద శాతం చేస్తారు. 5-10 సంవత్సరాలలో ప్రాజెక్టులు కంప్లీట్ అవుతాయి. గ్యారెంటీగా కంప్లీట్ అవుతాయి. మేమంతా కేసీఆర్ గారితో కలసి ఉద్యమం చేశాము. తెలంగాణ అనే పదాన్ని ఉచ్చరించడానికి కూడా ఇష్టపడని ముఖ్యమంత్రి అప్పుడు ఇక్కడ కూర్చున్నారు. అప్పుడు కరెంట్‌కి ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. సరే, అవి వారి విజ్ఞతకే వదిలేస్తున్నాము. రాష్ట్రాభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలు ఏ విధంగా అమలవుతున్నాయో ప్రజలు గమనిస్తున్నారు. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని బలపరచవలసిందిగా సభ్యులను కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ.

جناب سید احمد پاشاہ قادری (Janab Syed Ahmed Pasha Quadri): جناب اسپیکر صاحب! گورنر صاحب کی اسپیچ کے سلسلہ میں چند اہم امور پر جو میں ہاؤز میں پیش کرنا چاہتا ہوں اس پر حکومت کو چاہئے کہ فوری اقدام کرکے عوامی مسائل کو حل کرے۔ سب سے پہلی بات تو یہ ہے کہ آج حیدرآباد میں بلدی، برقی، آبرسانی مسائل اور بے شمار مسائل ہیں جو حل طلب ہیں اور ان کی وجہ سے عوام کو کافی دشواریوں کا سامنا کرنا پڑ رہا ہے۔ جیسا کہ محکمہ برقی کا electricity کا مسئلہ ہے۔ آج ایک سال سے مسلسل ہمارا حلقہ زون میں خصوصاً شہر کے دیگر حلقوں کے علاوہ پرانے شہر میں مسلسل روزانہ چار چار گھنٹے، چھ چھ گھنٹے لائٹ بند ہو جاتی ہے۔ یہ سلسلہ ایک سال سے مسلسل چل رہا ہے۔ اس سلسلہ میں قائد ملت اسدالدین اویسی صاحب نے اظہار پارٹی میں سی ایم صاحب کو توجہ دلائی تھی۔ پھر اس کے بعد دو چار دن تک حالت ٹھیک رہی۔ پچھلے سال کا تہوار پورا رمضان اندھیرے میں گزرا تھا۔ رمضان کے بعد بھی یہی حالت برقرار رہی۔ آج محکمہ برقی کی طرف سے شہر میں برقی سربراہی کے لئے کوئی معقول انتظام نہیں ہے۔ جس دن پانی کی سپلائی ہوتی ہے اسی دن لائٹ بند کر دیتے ہیں اور ایک دو گھنٹے نہیں، چھ چھ گھنٹے۔ ابھی کل ہی کی بات ہے کل صبح سے شام تک پرانے شہر کے کئی علاقوں میں لائٹ بند تھی، اور آج بھی یہی سلسلہ ہے کہ آج صبح سے لائٹ بند ہے۔ پانی کی سپلائی ہوتی ہے لیکن لائٹ بند کر دیتے ہیں اور بولتے ہیں کہ ہم شٹ ڈاؤن لے رہے ہیں، ایل سی لے رہے ہیں موسم گرما سے پہلے پری کلنگ کے لئے بند کئے۔ ٹھیک ہے آپ بند کر رہے ہیں کاموں کے لئے لیکن آبرسانی والوں سے بات کرکے جس دن نل کا وقت رہتا ہے اس دن بند نہیں کرنا۔ ہم نے کئی بار توجہ دلائی۔ آج بچوں کے امتحانات ہو رہے ہیں لیکن پاور سپلائی میں interruption اور کئی گھنٹوں تک لائٹ بند ہو جاتی۔ جو وہاں پر ٹرانسفارمر کو تبدیل کیا جاتا۔ وہاں کے جو منظورہ سب اسٹیشنس ہیں ان کا فوری آغاز کرکے پاور کا جو shortage ہے اس کو دور کرنے کے لئے کوئی اقدام نہیں کیا جاتا۔ آج برقی کی صورت حال انتہائی سنگین ہیں ہمارے حلقوں میں ہمارا حلقہ زون میں خصوصاً اور اس کے لئے سب اسٹیشنس اور ٹرانسفارمرس کو enhance کرنے کے لئے ہم نے تجاویز پیش کی لیکن اس پر کوئی توجہ نہیں دی گئی۔ Underground cableing کے لئے ہم نے تجاویز دیں۔ ٹرانسفارمرس overload ہو کر بعض اوقات لائٹ بند ہو جاتی ہے۔ ان ٹرانسفارمرس کو enhance کرکے ان کو تبدیل کرنے کے لئے بتایا گیا۔ اور پرانے شہر میں repair shed کا قیام کرنے کے لئے اکبرالدین اویسی صاحب نے کئی بار ہاؤز میں بتایا۔ صنعت نگر میں جو شیڈ ہے، وہاں سے ٹرانسفارمر تبدیل کرنے کے لئے آتے ہیں۔ ٹرانسفارمر خراب ہونے کی وجہ سے لائٹ بند ہو جاتی ہے تو ٹرانسفارمر لانے کے لئے 6-7 گھنٹے لگتے ہیں جس کی وجہ سے عوام کو پریشانی ہوتی ہے۔ بنڈلہ گوڑہ میں ہم نے زمین کی نشاندہی کی کہ ٹرانسفارمر repair کرنے کے لئے یہاں پر ڈالئے، یہاں سے پرانے شہر کے لئے قریب ہوگا لیکن آج تک اس پر کوئی اقدام نہیں کیا گیا۔ حلقہ برج تالاب کٹہ اور بنڈلہ گوڑہ میں سب اسٹیشنس منظور ہو گئے، لیکن کام کا آغاز نہیں ہوا۔ ریاست تلنگانہ میں پچھلے تین سال میں تین بار برقی کی شرحوں میں اضافہ کیا گیا۔ ایم آئی ایم پارٹی مطالبہ کرتی ہے کہ اس سال برقی کی شرحوں میں کوئی اضافہ نہ کیا جائے۔۔ برقی کی سربراہی معقول نہ ہونے کی وجہ سے آج لوگ بے حد پریشان ہیں۔ اب رمضان کے دن بھی قریب آ رہے ہیں۔ بارش کا موسم آ رہا ہے۔ ہم چاہتے ہیں کہ آپ محکمہ برقی کو ہدایت دیں کہ پورے حیدرآباد میں برقی کی سربراہی کو

معقول بنایا جائے اور بلاوقفہ برقی سربراہی کو یقینی بنانے کے لئے اقدامات کریں۔ میں اس کے ساتھ ہی ساتھ یہ بھی بتاؤں گا کہ پانی کی تکلیف ہے، نل کی تکلیف ہے، پرانے شہر کے بیشتر علاقوں میں کئی سالوں سے ایک دن آڑ پانی آتا تھا، آج وہاں پر پانی نہیں آرہا ہے۔ بعض علاقے تو ایسے ہوگئے ہیں کہ ہفتہ میں ایک دن پانی آرہا ہے، چار دن میں ایک بار پانی آرہا ہے۔ پرانے شہر میں پانی کی سربراہی کے لئے محکمہ آبرسانی سے متعدد مرتبہ نمائندگی کی گئی۔ عظیم تر بلدیہ حیدرآباد کے علاقوں میں پانی کی قلت کا مسئلہ ہے۔ گوداوری کے پانی سنگور اور مانجرہ کے ذخائر آب میں بھیجا جارہا ہے۔ حکومت کرشنا چوتھے مرحلہ کے پانی کو عثمان ساگر اور حمایت ساگر میں کیوں نہیں پہنچاتی؟ یہاں پر لائن ڈال کر جس طریقہ سے آپ گوداوری کا پانی لاکر مانجرہ میں چھوڑ رہے ہیں، اسی طریقہ سے کرشنا کا پانی لاکر عثمان ساگر اور حمایت ساگر میں چھوڑیں۔ آج عثمان ساگر اور حمایت ساگر کا پانی پرانے شہر کو سپلائی نہیں ہو رہا ہے۔ اس کو روک دیا گیا ہے جس کی وجہ سے آج عوام کو مشکلات کا سامنا کرنا پڑ رہا ہے۔ ان تمام علاقوں میں پانی کا اسٹاک کرکے ایکشن پلان پر عمل آوری ہونا چاہئے۔ تجاویز کے لئے شہر کے ایم ایل ایز کی ایک میٹنگ طلب کی جائے تو City MLAs کے ساتھ مشاورت کرکے اس مسئلہ کو حل کیا جاسکتا ہے۔ آج یہ عالم ہے کہ شاہین نگر کا علاقہ، راجیند رنگر کا علاقہ، جہاں پانی کی قلت ہے، پانی کی ٹانکیاں بن گئیں، لیکن وہاں کے کام کی تکمیل کے بعد پانی کو پہنچانے کے لئے موثر اقدامات حکومت کی جانب سے نہیں کئے گئے۔ آج یہ عالم ہے کہ لوگ لائٹ سے محروم ہیں، پانی سے محروم ہیں، اور شہر حیدرآباد میں یہ سلسلہ ایک سال سے مسلسل چل رہا ہے۔ بلدیہ کا یہ عالم ہے کہ شہر میں کچرہ کی نکاسی نہیں ہوتی، sanitation کا اسٹاف نہیں ہے، روزانہ جو sweeping ہوتی ہے، وہ sweeping مین روڈس پر کرتے ہیں، بستیوں میں کوئی صفائی نہیں ہوتی۔ اور آج street lights کام نہیں کرتے۔ بلدیہ کے complaints تو ہم کو مسلسل آتے رہتے ہیں، تین چار سال سے یہ مسائل درپیش ہیں کہ شہر حیدرآباد کے علاقوں میں کچرہ نہیں اٹھایا جاتا، garbage کی lifting نہیں ہوتی، sweeping نہیں ہوتی، اور street lights وہاں پر کام نہیں کرتے۔ آج sanitation میں اسٹاف کم ہے، اس کو پر نہیں کیا جاتا، اس میں اضافہ نہیں کیا جاتا۔ بلدیہ کی صورت حال بھی انتہائی سنگین ہے۔ ٹیکسوں میں اندھا دھند اضافہ کردیا گیا۔ ایسے انداز سے ٹیکس وصول کئے جارہے ہیں کہ اسکولوں کو قفل ڈال دئے، مکانات کے سامان کو ضبط کردئے، ہوٹلوں کو بند کردئے، یہ تیزی تو اصولات میں بہت کی جاتی ہے، لیکن عوام کو بلدی سہولتیں پہنچانے کے لئے اقدامات کیوں نہیں کئے جاتے؟ صفائی بے حد ضروری ہے، مچھروں کی کثرت سے بیماریوں میں اضافہ ہو رہا ہے۔ سوائن فلو کے کیسس ہو رہے ہیں، ڈینگو کے کیسس ہو رہے ہیں، دواخانوں میں لوگ علاج کے لئے جاتے ہیں، لیکن وہاں کوئی معقول انتظام نہیں رہتا جس کی وجہ سے لوگ مر جاتے ہیں، اس پر حکومت کو توجہ دینے کی ضرورت ہے۔ موسم گرما سے پہلے نالوں کی صفائی ہوتی، ڈی سلٹنگ ہوتی، وہ کام کروانا ابھی سے بے حد ضروری ہے کیونکہ برسات کے دن آنے والے ہیں۔ پچھلے دو سالوں میں محمد نگر نالہ، مرکی نالہ اور بکاپور نالہ، یہ کام بھی شروع نہیں کئے گئے اور یہاں پر کام برابر نہیں ہوئے۔ حد تو یہ ہوگئی کہ ملک پیٹ اسمبلی حلقہ کے اعظم پورہ علاقہ میں جہاں مرکی نالہ بہتا ہے، وہاں ایک مگرمچھ نکلا، مگرمچھ کو پکڑ کر لوگوں نے زو کے حوالہ کیا۔ نالہ کے ذریعہ مگرمچھ کیسا آگیا؟ یہ پانی کی صفائی، نکاسی اور ڈی سلٹنگ ہوتی تو یہ حالات پیدا نہیں ہوتے، اس پر بھی حکومت کو غور کرنے کی ضرورت ہے۔ میں چاہوں گا کہ چارمینار کا

12.00
మ.

پیدل راہرو پراجیکٹ ہے، اس کا پلان 1992 میں بنا، لیکن آج تک اس کی تکمیل عمل میں نہیں آئی۔ اس کی جلد سے جلد تکمیل کرنا چاہئے اور وہاں کے جو ہاکرس ہیں، ان کا متبادل انتظام کرکے ان کو وہاں سے منتقل کرنا چاہئے۔ چارمینار کے اطراف واکناف میں قرب وجوار میں ٹرافک میں رکاوٹ ڈالے بغیر ہاکرس کو کاروبار کرنے کے لئے موقع فراہم کرنا حکومت کی ذمہ داری ہے۔ برسوں سے لوگوں نے فٹ پاتھوں کو اپنے روزگار کا ذریعہ بنایا، لیکن آج یہ عالم ہے کہ بلدیہ کے قانون کے تحت ٹرافک پولیس کی جانب سے غریب لوگوں پر ظلم کیا جا رہا ہے۔ یہ ایسا ظلم ہے کہ یہاں پر آج تک کبھی ایسا ظلم نہیں ہوا۔ فٹ پاتھ پر کاروبار کرنے والے، ملگیوں میں کاروبار کرنے والے اگر کوئی سامان باہر رکھتے ہیں تو ٹرافک پولیس آکر ان پر کیس کرتی ہے، چالان کرتی ہے اور کہتی ہے کہ صبح سات بجے کورٹ کو آجائیں، کونسلنگ کرنا ہے۔ کونسلنگ کے بہانہ کورٹ کو بلاکر تین، ساڑھے تین ہزار روپے جرمانہ بھرتے ہیں اور اس کے بعد تین دن کی جیل بھیج دیتے ہیں۔ آپ اندازہ کیجئے کہ ایک شہری جس کا حق ہے، وہ کاروبار کر رہا ہے ملگی میں بیٹھ کر، اس کے پاس licence ہے، سب کچھ ہے، لیکن اپنی ملگی کے سامنے اگر کچھ سامان رکھ دیتا ہے جس کی وجہ سے ٹرافک کی کوئی رکاوٹ نہیں ہے، ایسے جھوٹے چالان کرکے ہمارے علاقوں میں بے شمار لوگوں کو جیل کو بھیج دیا گیا ہے۔ آپ اندازہ کیجئے، جو کاروبار کرنے والے پولیس اسٹیشن کی سیڑھی نہیں چڑھے، ان لوگوں کو دو دو دن، تین تین دن جیل کو بھیجا جارہا ہے۔ یہ کس طریقہ سے غریبوں کے دامن کو داغدار بنایا جارہا ہے؟ ایک شخص جیل کو جاکر آنے کے بعد اس کے سماج میں، اس کے خاندان میں اس کا کیا مقام رہے گا؟ کوئی گناہ نہیں کیا۔ غلطی چھوٹی ہے، سزا بڑی دی جارہی ہے، اور یہ سزا پانے والے برسوں تک ان ظالموں کو یاد رکھیں گے جس نے ان کے گھر کے فرد کو جیل میں بھیجا۔ دو تین دن کی جیل، بہر حال جیل جیل ہوتی ہے۔ مجرمین آج آزاد پھرتے ہیں، قاتل آزاد پھرتے ہیں، لیکن ایک شریف آدمی جو کاروبار کر رہا ہے، جس کو اجازت ہے، جس کے پاس licence ہے، صرف ملگی کے سامنے سامان رکھ دیا تو اس کو جیل میں ڈال رہے ہیں۔ آج تک یہاں حیدرآباد میں کبھی ایسا نہیں ہوا۔ میں حکومت سے کہوں گا کہ یہ جیل کو بھیجنے کی تحریک اور جیل کو بھیجنے کے کام کو فوری بند کرے، اور غریب لوگوں کو جو کاروبار کرتے ہیں، آج ہزاروں لاکھوں لوگوں کا روزگار فٹ پاتھوں سے وابستہ ہے، آپ ان کو اتنی آسانی سے بے دخل نہیں کرسکتے۔ جارحانہ انداز سے ٹرافک پولیس عوام پر ظلم کر رہی ہے۔ ایسا معلوم ہوتا ہے کہ کوئی emergency کا season ہے، جگہ جگہ پر barricades لگا کر لوگوں پر ٹرافک چالانات ہوتے ہیں اور یہی ٹرافک والے مل کر آج کاروبار کرنے والے لائسنس یافتہ لوگوں کو جیلوں کو بھیج رہے ہیں۔ کیا یہ طریقہ ہے آپ کا کہ ایک شریف آدمی کو کونسلنگ کے نام پر کورٹ کو بلاکر دھوکہ دے کر جیل کو بھیج دیتے ہیں؟ یہ چارمینار ٹرافک پولیس کی طرف سے، بہادر پورہ ٹرافک پولیس کی طرف سے اور میر چوک پولیس کی طرف سے کئی دکانوں والوں کو جیل بھیج دیا گیا۔ فلک نما، کاروان اور نامپلی میں کئی نوجوانوں کو جیل کو بھیج دیا گیا ہے۔ میں پوچھنا چاہتا ہوں کہ کیا یہ جیل کو بھیجنے کا طریقہ کوئی واجبی ہے؟ کوئی جائز طریقہ سے کاروبار کر رہا ہے تو اس پر ظلم کرنا کیا ہے؟ میں چیلنج کرکے کہہ سکتا ہوں کہ ٹرافک پولیس جھوٹے اور ناجائز کیس بنا کر خصوصاً پرانے شہر کے لوگوں کو جیلوں میں ڈال رہی ہے۔ ہمیشہ پولیس کا رویہ تعصبانہ رہا ہے۔ میں ڈپٹی کمشنر کو چیلنج کرکے بتایا کہ آپ حیدرآباد کو آیئے، ہمارے علاقہ میں آیئے، کہاں جھوٹا کیس بنائے، ہم آپ کو بتاتے۔ ہم نے پوچھا کہ آپ اس آفیسر پر کیا ایکشن لیتے تو انہوں نے وعدہ کیا کہ وہ

اس کو سسپنڈ کریں گے۔ وہ آئے تو صحیح، لیکن اے سی پی آفیس میں بیٹھ کر واپس چلے گئے۔ جھوٹے کیسوں کے ذریعہ شریف لوگوں کو جیلوں کو بھیجا جارہا ہے۔ یہ رجحان حکومت کا بہت خراب رجحان ہے، اس کو بند کردینا چاہئے۔ اور مجلس اتحادالمسلمین فٹ پاتھ پر کاروبار کرنے والے ہاکرس اور دکانداروں کے خلاف اس انداز کی کاروائی برداشت نہیں کرے گی۔ میں حکومت سے مطالبہ کروں گا کہ حیدرآباد ہی میں نہیں، ہندوستان میں ہرجگہ فٹ پاتھ پر کاروبار کرنے والے غریبوں کا کاروبار ہے۔ آپ اتنی آسانی سے ان کو ان کے روزگار سے بے دخل نہیں کرسکتے۔ ہاں، ہم آپ کا ساتھ دیں گے ٹرافک کو بحال کرنے کے لئے۔ آج جتنے بھی ناجائز قبضے ہیں، وہ ٹاؤن پلاننگ اور ٹرافک پولیس کی جانب سے معمولات لے کر بٹھائے گئے۔ آج بولتے ہیں کہ آپ فٹ پاتھ والوں کو سپورٹ کرتے۔ ہم نے صاف کیا فٹ پاتھوں کو، لیکن جہاں ہم نے صاف کیا، وہاں تھوڑے دن کے بعد آفیسرس کا تبادلہ ہوا، دوسرے آئے، ٹرافک پولیس والے پیسے اور معمول لیتے ہیں اور ٹاؤن پلاننگ والے معمولات لیتے ہیں اور دکانات لگاتے ہیں۔ Road widening ہم نے کروائی، اس کے بعد بلدیہ کے ٹاؤن پلاننگ والوں سے پیسے کھاکر دکانات لگادئے اور اب کہتے ہیں کہ ان دکانات کو ہٹانا چاہئے۔ ان کا روزگار مستقل ہوگیا۔ ان کو بٹھانے والے بلدیہ والے، ٹرافک پولیس والے ان کو بٹھاتے ہیں، لیکن جو چار پانچ سال کے بعد اس کا روزگار جم جاتا ہے تو اس کو بے دخل کرنے کے لئے آتے ہیں۔ جب ہم روکتے ہیں تو ہم سے کہتے ہیں کہ آپ ناجائز روکتے ہیں۔ میں چاہوں گا کہ کسی بھی روزگار سے وابستہ غریب کو اس کا متبادل مقام بتائے تک اس کو منتقل مت کیجئے۔ اس کے کاروبار کو ختم مت کیجئے۔ ایک فٹ پاتھ پر کاروبار کرنے والے کے ساتھ 25 آدمی اس کے زیر پرورش رہتے ہیں۔ ایک ساتھ پچیس لوگوں کے پیٹ پر لات مت مارو۔ ان کے ساتھ انصاف کرو۔ غریبوں سے ہمدردی کرو۔ ظلم کرکے آپ غریبوں کو زندہ نہیں رکھ سکتے۔ نہ ہم آپ سے انصاف کی امید رکھ سکتے ہیں۔ میں چاہوں گا کہ حکومت اس پر توجہ کرے اور یہ جیل کو بھیجنے کی جو تحریک ہے، پتہ نہیں کون ہیں جو حکومت کو بدنام کرنے کے لئے کام کررہے ہیں۔ اس کی تحقیقات کی جائے اور اس جیل کو بھیجنے کی تحریک کو ختم کرنا چاہئے۔ اس بات پر ہم شدید مذمت کرتے ہیں۔ میں یہ بھی بتانا چاہتا ہوں کہ بہت سارے علاقوں میں فٹ پاتھوں پر ٹرنسفارمر لگادئے، فون کے ڈبے لگادئے اور کئی کمپنیوں والے فٹ پاتھوں پر encroach کئے ہوئے ہیں، ان کو نہیں ہٹایا جاتا۔ غریبوں کا کاروبار ہے، ان کو کاروبار سے بے دخل کیا جاتا ہے۔ چارمینار کو دیکھنے ہزاروں tourists آتے ہیں، ہم چاہتے ہیں کہ وہاں کا راستہ لوگوں کے لئے اچھا رہے اور tourists کو سہولت ملے۔ کئی مرتبہ ٹرافک پولیس کے ساتھ ہم نے دورہ کیا اور وہاں discipline کے ساتھ کاروبار کرنے کی ہدایت دی اور لوگ وہاں کاروبار کرتے جارہے ہیں۔ تو میں کہنا چاہتا ہوں کہ یہ غریبوں کا ایک اہم مسئلہ ہے۔ آج اس انداز سے جارحانہ طور پر کاروائی کی جارہی ہے۔ کل ہی رات میں پرانا پل، سٹی کالج کے پاس barricades لگادئے، ٹرافک جام ہے، آگے جاکر دیکھے تو انسپکٹر صاحب چند جوانوں کو لے کر چالانات کرتے ہوئے کھڑے ہیں۔ ٹرافک کے ایک اعلیٰ عہدیدار نے کہا کہ پچاس لاکھ گاڑیاں ہیں اور صرف تیس لاکھ licences ہیں۔ تو پچاس لاکھ گاڑیوں کے لئے ان کو پچاس لاکھ لوگ ہونا چالانات کرنے کے لئے۔ ارے ایک آدمی کے گھر میں دو دو، تین تین، چار چار گاڑیاں رہتی ہیں، لیکن licence تو ایک ہی رہے گا، لیکن الٹی سوچ کے ذریعہ عوام پر ظلم کیا جارہا ہے اور ناانصافی کی جارہی ہے۔ اسپیکر صاحب! میں آپ کے

12.10 మ.

ذریعہ یہ بتانا چاہتا ہوں کہ محکمہ راشننگ میں جو بدعنوانیاں ہورہی ہیں، صحیح طریقہ سے اناج نہیں دیا جارہا ہے، اور کسی کے پاس آدھار کارڈ نہیں ہے تو اس کو بنیاد بناکر اس کو راشن سے روکا جارہا ہے۔ آج راشن کارڈ پر ہم کو کیا مل رہا ہے؟ پانچ تا سات چیزیں دی جاتی تھیں، چاول نمک، دال، تیل، شکر، گیہوں، گیاس کا تیل وغیرہ۔ لیکن آج شکر اور چاول بڑی مشکل سے مل رہا ہے۔ وہ بھی بہت کم دیا جارہا ہے۔ اور thumb impression نہیں آرہے ہیں بول کر اس کو روک دیا جارہا ہے۔ ہمارے فینانس منسٹر صاحب سے میں نے نمائندگی کی، انہوں نے برابر لکھ کر دیا کہ جہاں finger prints نہیں آرہے ہیں، وہاں دستخط پر راشن دینے کے لئے کہا۔ ہم نے ان کا لیٹر لے جاکر پوری دکانوں پر دیا، لیکن کمشنر سیول سپلائیز بولتے ہیں کہ ہمارے پاس فینانس منسٹر کا کوئی آرڈر نہیں ہے۔ آج بھی کئی دکانوں پر thumb impression نہیں آرہا ہے تو اناج نہیں دیا جارہا ہے۔ اس پر آپ کو توجہ کرنے کی ضرورت ہے۔ ماضی میں کس انداز سے راشن کارڈ کو جھوٹے عنوانات سے منسوخ کیا گیا؟ کسی کے پاس ذاتی موٹر سائکل ہے بول کر اور کسی کے پاس مکانات ہے بول کر راشن کارڈ کو cancel کیا گیا۔ یہ verification صحیح نہیں ہوا۔ گھر بیٹھے لوگوں کے کارڈوں کو cancel کردیا گیا۔ ایک بڑا review رکھ کر اس میں جو غریب لوگوں کے راشن کارڈ ہیں، ان کے راشن کارڈ کو جاری کرنا چاہئے۔ یہ حکومت کی ذمہ داری ہے۔ میں یہ بھی کہوں گا کہ ڈبل بیڈروم مکانات کی مہم حکومت کی جانب سے شروع کی گئی۔ لوگوں نے اس کا استقبال کیا۔ اسی وجہ سے آپ کو بلدیہ کے الیکشن میں کامیابی ملی۔ اسی وجہ سے اضلاع میں بھی کامیابی ملی۔ لیکن جس انداز کا اعلان کیا گیا، اس انداز کی کاروائی ابھی ہمارے سامنے نہیں آئی۔ ڈبل بیڈروم کے مکانات کی فوری تعمیر کرکے تمام علاقوں میں لوگوں کو دینا چاہئے۔ یقیناً ہم چاہتے ہیں کہ مسلمانوں میں جو لوگ بے گھر ہیں، جہاں سچر کمیٹی، رنگناتھ مشرا کمیٹی کی رپورٹ ہے کہ تمام طبقات میں سب سے زیادہ پسماندہ طبقہ مسلمان ہیں۔ 80% مسلمان کرایہ کے گھر میں رہتے ہیں۔ یہ ڈبل بیڈروم کا مکان ان تمام کو ملنا چاہئے جو اس کے مستحق ہیں۔ اس کی انکوائری کرکے ان لوگوں کو مکانات فراہم کرنا چاہئے جس کے ذریعہ آپ کو عوامی تائید ملی اور آپ کو کامیابیاں ملیں۔ اس کے ساتھ میں یہ بھی کہوں گا کہ چارمینار کے پاس جو نظامیہ طبی کالج ہے، اس کی عمارت کی حالت بہت خستہ ہیں۔ آج وہاں پر پانی ٹپک رہا ہے۔ اکبرالدین اویسی صاحب نے ہاؤز میں نمائندگی کی تو پچھلی حکومت نے اس کو renovate کرنے کے لئے چار کروڑ روپے منظور کئے، لیکن اس کام کا صحیح طریقہ پر supervision نہیں ہوا۔ وہ کام صحیح طور پر نہیں ہوا۔ صرف اوپری حصہ کا کام مکمل ہوا۔ اندرونی حصہ کا کام چھوڑ کر گتہ دار نے کہا کہ رقم ختم ہوگئی۔ اس کے مزید پیسوں کی ضرورت ہے۔ تو اسدالدین اویسی صاحب نے اپنے ایم پی فنڈ سے پیسے دینے کا اعلان کیا۔ میں ایم ایل اے بجٹ سے بھی دینا چاہتا ہوں۔ ہمارے ڈپٹی سی ایم صاحب نے بھی آکر کہا کہ اس میں جو بھی بجٹ ہے، وہ دینا چاہتے ہیں۔ اس وقت ہیلتھ منسٹر صاحب بھی تھے۔ لیکن آج تک اس بقایہ کام کا estimate نہیں بنا۔ آج اس دواخانہ کی حالت اتنی بری ہے کہ وہاں ہاسٹل میں لڑکیاں رہتی ہیں، اور ہاسٹل کا electricity bill وہ لڑکیاں ادا کرتی ہیں۔ حکومت یا اس دواخانہ کی جانب سے اس بل کی ادائیگی نہیں ہوتی۔ آج آپ اندازہ کیجئے کہ چارمینار دواخانہ جو ایشیاء کی پہلا طبی یونانی دواخانہ ہے، جو ایک مرکز ہے، نظام سرکار نے اس کو تعمیر کیا تھا، لیکن وہاں پر اس عمارت کو نقصان پہنچ رہا ہے۔ اندر وارڈوں میں پانی ٹپک رہا ہے، اس کی درستگی ضروری ہے تاکہ اس بلڈنگ کی حفاظت ہو

سکے۔ مکہ مسجد میں بھی یہی عالم ہے، چھت بوسیدہ ہوگیا۔ دو سال سے پانی بھر رہا ہے۔ حکومت کی طرف سے منظوری ہوگئی لیکن کام کا آغاز نہیں ہوا۔ رمضان اور بارش کا موسم آرہا ہے۔ اس کام کا بھی فوری آغاز ہونا چاہئے۔ عثمانیہ دواخانہ کی عمارت تو اب تب پر ہے۔ ہوسکتا ہے کہ کوئی انتظار میں ہو کہ کب ختم ہوجائے یہ بلڈنگ، کب یہ آثار قدیمہ کا آثار ختم ہوجائے۔ آج جتنی قدیم عمارتیں ہیں، ان کا تحفظ کرنا حکومت کی ذمہ داری ہے۔ محکمہ آثار قدیمہ اس کی نگرانی کرتی ہے۔ چارمینار کے میناروں کی مرمت کی جارہی ہے، ایک ایک مینار کا کام دو دو سال میں مکمل کیا جا رہا ہے۔ کوئی پوچھنے والا نہیں ہے۔ ارے حیدرآباد اور تلنگانہ کی ایک شان چارمینار ہے۔ وہاں پر 12,000-15,000 tourists روز دیکھنے کے لئے آتے ہیں، لیکن چارمینار کے کاموں میں انتہائی تاخیر ہورہی ہے۔ محکمہ آثار قدیمہ کی طرف سے کوئی نگرانی نہیں ہے۔ ان پر حکومت کا کوئی دباؤ نہیں ہے۔ ایک مینار کا کام دو، ڈھائی سال میں مکمل ہوا، تو آپ اندازہ کیجئے کہ باقی کے میناروں کا کام کب مکمل ہوگا۔ چارمینار کے تحفظ کے لئے حکومت کی ذمہ داری ہے وہ کہ آثار قدیمہ کے لوگوں کو اس تعلق سے توجہ دلائیں اور بتائیں کہ renovation کے کام کی جلد تکمیل کرنا چاہئے۔ سرکاری دواخانوں میں اسٹاف نہیں ہے۔ لوگ بنیادی سہولتوں سے محروم ہیں۔ برقی اور پانی کا مسئلہ بھی دواخانوں میں نظر انداز ہے۔ عثمانیہ دواخانہ اور نیلوفر ہاسپٹل عوام کے مسائل کے مراکز بنے ہوئے ہیں۔ حال ہی میں نیلوفر ہاسپٹل میں اموات ہوئے، بچے مر گئے، لیکن اس پر حکومت نے کچھ نہیں کیا۔ اس پر انکوائری ہونا چاہئے۔ آج پرانے شہر میں پیٹلہ برج پر ماڈرن میٹرنٹی ہاسپٹل ہے، انتہاء سے زیادہ شاندار دواخانہ تو بن گیا لیکن شاندار کارنامے نہیں ہیں کیونکہ سرکاری دواخانوں میں غریب لوگ آتے ہیں۔ لڑکا ہوا تو ہزار روپے لڑکی ہوئی تو پانچ سو روپے لئے بغیر بچوں کو حوالے نہیں کرتے۔ وہاں پر بدعنوانی بڑھ گئی ہے۔ کیا اس کو روکنے حکومت کے پاس کوئی محکمہ نہیں ہے؟ آپ کے سرکاری دفاتر میں کرپشن چل رہا ہے، اس کی انکوائری کر کے ان کے خلاف کاروائی کرے۔ جتنے Class-IV employees ہوتے ہیں تقرر سے لے کر retirement تک ایک ہی جگہ کام کرتے ہیں۔ ان کے ٹرانسفر کے لئے نئے رولس بنائیے۔ ان کے ٹرانسفر سے کم از کم اسٹاف سدھرے گا۔ بڑے بڑے Superintendents, Doctors and Surgeons آتے ہیں لیکن وہ Class-IV employees سے ڈرتے ہیں کیونکہ یہ رہنے والے ہیں، وہ دو سال میں واپس ہونے والے ہیں۔ اس میں ترمیم کی ضرورت ہے تا کہ دواخانوں کی حالت سدھر سکے۔ آج عثمانیہ یونیورسٹی کی جو صد سالہ تقاریب ہورہی ہیں، اس کے لوگو کو تبدیل کردیا گیا۔ میں حکومت سے مطالبہ کروں گا کہ سابقہ لوگو کو بحال کرے جس میں اردو تحریر ہے۔ اس لوگو میں سے اردو کو نکال دیا گیا اور اس کو تبدیل کردیا گیا۔ سابقہ لوگو کو برقرار رکھنا چاہئے۔ اور عثمانیہ یونیورسٹی کے ہاسٹلس اور دیگر کالجس کی عمارتوں کے لئے، جو خراب حالت میں ہیں، ایک خصوصی بجٹ جاری کرتے ہوئے ان تمام کو جنگی پیمانہ پر مکمل کیا جائے۔ عثمانیہ یونیورسٹی کی صد سالہ تقاریب کس کی جانب سے ہورہی ہیں؟ کیا کوئی کمیٹی ہے؟ کیا کوئی دیکھنے والا ہے؟ کم از کم تمام عوامی نمائندوں کو اس صد سالہ تقاریب میں شامل رکھنا چاہئے۔ نظام خاندان کے ایک فرد کو بھی اس میں شامل کرنا چاہئے۔ حال ہی میں حضور نظام کی پچاسویں برسی ہوئی لیکن سرکاری سطح پر نہ اس کا کوئی اعلان ہوا اور نہ بجٹ کا کوئی اہتمام کیا گیا۔ نظام شوگر فیکٹری کو بحال کرنا چاہئے۔ حکومت کو کسانوں وغیرہ کے بقایہ جات کو بھی ادا کرنا چاہئے۔ سرپور کاغذ نگر میں پیپر ملس کو بحال کرنے کی ضرورت ہے تا کہ اس کمپنی اور اس کے ملازمین کو فائدہ پہنچے۔ اور نظام سرکار کے نام سے کے بی آر پارک کا نام رکھنے کی ایم صاحب نے اعلان کیا تھا۔ اس وقت ہم نے مطالبہ کیا تھا۔ وہ بھی اعلان ابھی کردیا جائے تو بہتر ہوگا۔ آج یہ عالم ہے کہ ہر طریقہ سے یادگار قائم ہوتی ہے، لیکن آندھرا پردیش اور تلنگانہ میں خصوصاً حضور نظام کے کارناموں کی یادگار کے طور پر آپ نے اس پارک کے نام کو رکھنے کا جو اعلان کیا ہے، یقیناً اس کی ضرورت ہے۔ سیٹون کو محکمہ اقلیتی بہبود کے اندر ضم کرنا چاہئے۔ کنٹراکٹ ملازمین کو باقاعدہ بنانا چاہئے اور اس کے لئے دسویں پی آر سی کی عمل آوری بھی بے حد ضروری ہے۔ تمام سرکاری تقررات کے امتحانات میں اردو کو شامل کرنے کا ایک دیرینہ مطالبہ مجلس اتحاد المسلمین کرتی آرہی ہے۔ چونکہ ہماری ریاست میں اردو دوسری سرکاری زبان ہے، اس لئے اس کو اس کا مقام ملنا چاہئے۔ اردو زبان کی عمل آوری کے لئے ایک خصوصی کمیٹی قائم کرنے کا ہم نے مطالبہ کیا تھا، وہ کرنا چاہئے۔ تلنگانہ میں اردو کے تحفظ کے لئے ضروری اقدامات کئے جائیں۔ آج جن علاقوں میں مسلمانوں کی آبادی زیادہ ہے، وہاں تلگو کے ساتھ اردو کو دوسری سرکاری زبان کے طور پر پڑھانا چاہئے۔ اردو کے تحفظ کے لئے ایک سیل قائم کرنا چاہئے۔ اردو کے سرکاری مدارس کی حالت بڑی خراب ہے۔ اردو اور تلگو میڈیم کے سرکاری مدارس میں اس سال یونیفارم بھی نہیں دیا گیا۔ بچے اور بچیاں یونیفارم کے منتظر تھے، لیکن امتحانات ہونے کو آگئے، ان کو یونیفارم بھی نہیں دیا گیا۔ میٹرو ریل کے پراجیکٹ کو پرانے شہر سے فوری شروع کرنا چاہئے۔ چونکہ فلک نماء سے کام شروع ہوتا ہے، وہاں سے تو کسی کو کوئی اختلاف نہیں ہے۔ کیوں نہیں حکومت فلک نماء سے اس کام کا آغاز کرتی؟ آگے جو مسائل ہیں، ہم دیکھیں گے، ان کو بیٹھ کر حل کیا جاسکتا ہے۔ اقلیتوں کی بہت ساری اسکالرشپ زیر التواء ہے۔ 2015-16 کی اسکالرشپ کو مکمل کرنے کا وعدہ کیا گیا تھا لیکن آج بھی بہت ساری درخواستیں زیر التواء ہیں۔ اس لئے ہم چاہتے ہیں کہ ان پوری اسکالرشپس کو جاری کیا جائے۔ شادی مبارک اور آسرا پنشن کی بہت ساری درخواستیں زیر التواء ہیں۔ شادی ہونے کے بعد بھی کئی لوگوں کو ابھی تک پیسے نہیں ملے کیونکہ ابھی تک رقم جاری نہیں ہوئی۔ میں اس تعلق سے آپ سے مزید یہ کہنا چاہتا ہوں کہ آسرا پنشن کی کئی درخواستیں زیر التواء ہیں۔ زندہ لوگوں کو مردہ قرار دے کر پنشن روک دی گئی۔ اس کی انکوائری کر کے ان کو پنشن جاری کرنا چاہئے۔ Overseas Scholarship کے سلسلہ میں بھی طلباء کے کورسس ختم ہورہے ہیں، لیکن بروقت ان کو نہ پہلی قسط ملی اور نہ ہی دوسری قسط ملی۔ وہ بھی جاری کرنا چاہئے۔ اس تعلق سے اقلیتی طلباء کے لئے ضلع واری کوچنگ سنٹرس کو قائم کرنے کی ضرورت ہے۔ اسی طریقہ سے سیول سرویس کے لئے کوچنگ سنٹر کے قیام کا وعدہ کیا گیا تھا، لیکن اس میں کوئی پیش رفت نہیں ہوئی۔ اسی طرح سے اوقافی جائیدادوں کا تحفظ بھی بے حد ضروری ہے۔ ہم بارہا حکومت سے مطالبہ کرتے آئے ہیں۔ ہزاروں ایکڑ اوقافی زمینات لوگوں کے قبضہ میں ہیں۔ ان پر بھی فوری غور کرنا چاہئے۔ حضرت بابا شرف الدین پہاڑی شریف کی درگاہ میں ریمپ بنانے کے لئے آج حکومت کے پاس estimate تیار ہے۔ اس کی منظوری میں تاخیر ہورہی ہے۔ اس کو فوری منظور کرنا چاہئے کیونکہ پہاڑی شریف پر معذور اور ضعیف لوگوں کو جانے دشواری ہوتی ہے۔ وہ ریمپ کے ذریعہ پہاڑ پر جا کر درگاہ کی زیارت کرسکتے ہیں۔ اس کام میں بھی کافی دیری ہورہی ہے۔ میں چاہتا ہوں کہ اس کام کو جلد سے جلد منظوری دے کر اس کا آغاز کرنا چاہئے۔ اردو کے اقامتی اسکولس کھولے جارہے ہیں۔ اس میں اسٹاف کے مستقل تقررات کئے جائیں۔ سرکاری زمینات پر اسکولوں کی

تعیر کرنا چاہئے۔ حیدرآباد کی دو مشہور مساجد، مکہ مسجد اور شاہی مسجد میں مرمتی کاموں کی ضرورت ہے۔ خصوصاً باغ عام کی شاہی مسجد اور مکہ مسجد کو renovate کرنا چاہئے۔ اور شاہی مسجد میں نیا سلاب ڈال کر جو ٹین کا شیڈ ہے، ایک اچھے Architect سے designing لے کر مستقل اس کو خوبصورت بنایا جا سکتا ہے۔ مکہ مسجد کے جو انتظامات ہیں، وہاں ملازمین کو تنخواہیں نہیں ملیں۔ ان کو تنخواہیں جاری کرنا چاہئے۔ عظیم تر بلدیہ حیدرآباد کے علاقوں میں پبلک ٹرانسپورٹ کی قلت ہے۔ پرانے شہر کے علاقوں میں بھی بسوں اور بس شیلٹرس کی ضرورت ہے۔ ہم نے کئی دفعہ متعلقہ منسٹر صاحب کو توجہ دلائی لیکن ابھی تک اس پر عمل آوری نہیں ہوئی۔ شہر حیدرآباد میں جرائم میں اضافہ ہوتا جا رہا ہے اور دن بہ دن قتل و غارت گری، چوری، ڈکیتی کے واقعات ہو رہی ہیں، لیکن ہمارے ہوم منسٹر صاحب کہتے ہیں کہ جرائم میں کمی واقع ہوئی۔ اس سلسلہ میں جرائم میں جو اضافہ ہوا ہے، میں چاہوں گا کہ اس پر کنٹرول کیا جائے۔ آپ ٹرافک چالانات پر بھی تھوڑی توجہ دیجئے اور ان کو جاری رکھئے لیکن ایسا معلوم ہوتا ہے کہ پوری چھاؤنی بنا کر پولیس کو کھڑا کر کے عوام میں دہشت پیدا کی جاتی ہے، ایسے چالانات کو فوری بند کرنا چاہئے۔ آج وائن شاپس، شراب کی دکانیں کھل رہی ہیں۔ یہ دکان نہ مسجدوں کے قریب کھل سکتی ہے، نہ مندروں، نہ دواخانوں، نہ اسکولس اور نہ ہی عدالتوں کے قریب کھل سکتی ہیں، ان مقامات سے ہٹ کر ان دکانوں کی اجازت دینا چاہئے۔ اس کی وجہ سے law and order problem ہو رہا ہے۔ وائن شاپس کے باہر لوگ سڑکوں پر بیٹھ کر پی رہے ہیں، جھگڑوں کے اندیشے ہیں، حالات خراب ہونے کے اندیشے ہیں، ہم چاہتے ہیں کہ حکومت اس جانب فوری توجہ کرے۔ اور ان علاقوں میں جہاں چالانات کا اندھا دھند سلسلہ چل رہا ہے، حیدرآباد شہر میں راجیندر نگر، مہیشورم، ملک پیٹ اور مہدی پٹنم میں سب سے زیادہ چالانات ہوتے ہیں۔ پتہ نہیں کیوں ان علاقوں کو target بنایا جا رہا ہے۔ ہم چاہتے ہیں کہ آپ چالانات جاری رکھیں، لیکن عوام میں اعتماد جاری رکھتے ہوئے چالانات کریں۔ ٹرافک والے چالانات کر کے کونسلنگ کے عنوان سے لوگوں کو بلا کر جیل کو بھیج دے رہے ہیں۔ یہ غلط طریقہ ہے۔ میں چاہتا ہوں کہ حکومت ان مسائل پر سنجیدگی کے ساتھ توجہ دے، اور نظامیہ طبی کالج کے لئے جیسا کہ میں نے بتایا کہ بلڈنگ کی حالت بڑی بری ہے۔ اس کو renovate کرنے کے لئے جس بجٹ کی ضرورت ہے، اس کا انتظام کرے۔ اور سرکاری دواخانوں میں جو اموات ہو رہے ہیں، بچے مر رہے ہیں، وہاں ڈاکٹروں کو فری چھوڑ دیا گیا ہے، کوئی انکوائری نہیں ہوتی۔ پولیس ڈاکٹرس کی security کے لئے موجود ہے۔ حادثات ہوتے ہیں، ڈاکٹرس کی لاپرواہی سے لوگ مرتے ہیں، لیکن پولیس کی موجودگی میں کیس کو دبایا جاتا ہے۔ بہر حال یہ بہت سارے مسائل ہیں۔ اور عادل آباد، کریم نگر، نظام آباد، نرمل، ان علاقوں میں عیدگاہ کے مسائل ہیں۔ عیدگاہ کے مسائل کے لئے ہم نے حکومت کو توجہ دلائی تھی کہ جہاں پر عیدگاہ ہے اور جہاں پر نا کافی ہے۔ کریم نگر، تانڈور، نظام آباد، عادل آباد، محبوب نگر، نلگنڈہ اور دیگر علاقوں میں عیدگاہ کی اراضی فراہم کی جائے تاکہ لوگوں کو اس تعلق سے استفادہ کرنے کا موقع ملے۔ اسپیکر صاحب! میں نے آپ کے ذریعہ جن مسائل کو پیش کیا، حکومت اس کو سنجیدگی سے نوٹ کرے اور اس پر ایکشن لے، اور عوام میں آپ کے تعلق سے جو تاثرات ہیں، ان تاثرات کو اعتماد میں تبدیل کرنے کے لئے ان پر ایکشن لینا کافی ضروری ہے۔ میں امید کرتا ہوں کہ آپ عوامی ہمدردی کے پیش نظر فوری ان مسائل کو حل کر کے عوام کو سہولت پہنچائیں گے۔ شکریہ۔

12.20 మ. **శ్రీమతి గొంగిడి సునీత :–** అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగంపై మాట్లాడటానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సభలో గవర్నర్‌గారి ప్రసంగం తర్వాత అన్ని పార్టీల వాళ్లు వారి యొక్క అభిప్రాయాలను తెలియజేయడమనేది మన సాంప్రదాయం, ఆనవాయితి. కొందరు గవర్నర్ గారి ప్రసంగాన్ని అడ్డుకుంటూ ఇబ్బంది పెడుతుంటే, ఇంకొందరు గవర్నర్ ప్రసంగాన్ని వినకుండానే సభ నుంచి వాకౌట్ చేయడమనేది దురదృష్టకరం. గవర్నర్ గారికి మన ప్రభుత్వం పట్ల ఉన్న నమ్మకాన్ని తమ మాటల ద్వారా "నా ప్రభుత్వం చేస్తున్న చర్యలు" అని చెప్పి ఆయన కొన్ని అంశాలను చెబుతున్నప్పుడు ఈ తెలంగాణ ప్రభుత్వంలో శాసన సభ్యురాలిగా ఉన్నందుకు నేను చాలా గర్వపడ్డాను. గవర్నర్‌గారు మాట్లాడిన మాటల్లో కొన్ని విషయాలను నేను తమరి ద్వారా సభ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు చాలా చైతన్యవంతులయ్యారు. సమావేశాలు జరుగుతున్నన్ని రోజులు సభలో ఏమి జరుగుతుంది మా నాయకులు ఏమి మాట్లాడుతున్నారనే విషయాలను ప్రజలు గమనిస్తుంటారు. గవర్నర్‌గారు చేసిన ప్రసంగంలో కొన్ని అంశాలను చూసి ప్రజలు చాలా సంతోషపడి ఉంటారు. తెలంగాణ రాకముందు పరిస్థితి ఏవిధంగా ఉండేది. తెలంగాణ వచ్చిన తర్వాత పరిస్థితి ఏ విధంగా ఉంది. ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలను చేపట్టింది వంటి అంశాల గురించి గవర్నర్‌గారు చాలా స్పష్టంగా ప్రసంగించినందుకు, వారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

తెలంగాణ ప్రభుత్వం మొదట్లో రైతులకు ఆరు గంటల కరెంటును ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం రాత్రి పూట ఆరు గంటలు, పగటి పూట 9గంటల కరెంటును ఇస్తున్నది. ఇందుకు రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఆలోచించలేని విధంగా తెలంగాణ ప్రభుత్వం బ్రహ్మాండంగా ఆలోచించి, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు, సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా సన్న బియ్యంతో కూడిన భోజనాన్ని పేద పిల్లలకు అందిస్తున్నది. 'కళ్యాణలక్ష్మి', 'షాదీముబారక్' పథకాల ద్వారా ప్రతి పేదింటి ఆడపిల్ల పెళ్లికి రూ.51,000లు ఆర్థిక సాయాన్ని ఈ ప్రభుత్వం అందిస్తున్నది. ప్రభుత్వ ఉద్యోగస్తులకు 43శాతం ఫిట్‌మెంట్ ఛార్జీలతోపాటు, హెల్త్ కార్డులను ఇచ్చామన్న విషయాన్ని గవర్నర్‌గారు ప్రసంగంలో తెలియజేశారు. ఈ ప్రభుత్వం సంక్షేమ రంగానికి పెద్దపీట వేసి, రూ.35వేల కోట్లతో 30 సంక్షేమ పథకాలను నిర్వహిస్తున్నది. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ రంగానికి నిధులు కేటాయించిన సందర్భం లేదని గవర్నర్‌గారి మాటల్లో స్పష్టంగా చెప్పారు.

రైతులకు రూ.29,101కోట్ల రుణమాఫీ చేస్తామని ప్రకటించాము. ఇప్పటికే రూ.17వేల కోట్లు రుణమాఫీ చేశాము. మిగతా బ్యాలెన్స్ వచ్చే ఏప్రిల్ నుంచి పూర్తిగా చెల్లించబోతున్నామన్న విషయాన్ని గవర్నర్‌గారు స్పష్టంగా తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భజలాలు అడుగంటిపోయి త్రాగునీరు తాగడానికి చాలా ఇబ్బందికరంగా ఉండేది. మిషన్‌కాకతీయ ద్వారా ఈ రాష్ట్రంలో దాదాపు 46,500 చెరువులను పునరుద్ధరించాము. ఈ రోజు చెరువుల పునరుద్ధరణ వలన చాలా లాభాలు జరుగుతున్నాయని గవర్నర్‌గారు చాలా స్పష్టంగా తెలియజేశారు.

విద్యకు తెలంగాణ ప్రభుత్వం చాలా ప్రాధాన్యత ఇస్తున్నది. ప్రతి నియోజకవర్గంలో బిసి, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఒకప్పుడు ఆడపిల్లలు పదవతరగతి దాటి చదవాలంటే చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉండేది. ఎందుకంటే ఒక ఊరు నుంచి మరొక ఊరికివెళ్లి, లేకపోతే మండల హెడ్ క్వార్టర్స్‌కి వెళ్లి చదువుకోవలసి ఉండేది. తెలంగాణ ప్రభుత్వం అమ్మాయిల కోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ కళాశాలలను మంజూరు చేసింది. మైనారిటీ బాలికలను బయటకు పంపించి చదివించడం చాలా గొప్ప విషయం. వారికి ప్రోత్సాహం కల్పించడానికి, ఈ ప్రభుత్వం మైనారిటీ బాల,బాలికలకు రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ విషయాన్ని కూడా గవర్నర్‌గారు సభలో తెలిపారు. ముఖ్యంగా ఈ రెండున్నర ఏళ్లలో ఈ ప్రభుత్వం జాతీయ రహదార్ల కోసం 2872వేల కిలోమీటర్ల నూతన జాతీయ రహదారుల నిర్మాణం కోసం కృషి చేసిందని గవర్నర్‌గారు చెబుతున్నప్పుడు చాలా గర్వపడ్డాము.

12.30 మ. ఎందుకంటే గత అరవై ఏళ్ల కాలంలో చేయలేని 2872వేల కిలో మీటర్ల నూతన జాతీయ నిర్మాణం టార్గెట్‌ను ఈ రెండున్నర సంవత్సరాల్లో చేయగలిగామని గొప్పగా చెప్పుకోగలిగాము. మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ఇంటింటికి నల్లా నీళ్లు ప్రభుత్వం అందిస్తుందని వారు చెప్పినప్పుడు మహిళగా నాకు ఎంతో సంతోషం కలిగింది. నేను పుట్టింది కూడా పట్టణంలోనే. గతంలో మూడు రోజులకు ఒక సారి నీళ్లు వచ్చేవి. నల్లా దగ్గర వరుసగా బిందెలు పెట్టే పరిస్థితి ఉండేది. ఒక్క బిందె ప్రక్కకు జరిగినా ఎన్ని కొట్లాటలు జరిగేవో మేము చూశాము. ఏరోజైనా నీళ్లు రావని ప్రకటించి ట్యాంకర్ ఏర్పాటు చేస్తే ఆ ట్యాంకర్ వద్ద జుట్టు పట్టుకుని కొట్టుకోవడం జరిగేది, ముష్టియుద్ధాలు జరిగేవి. మహిళలకు పంచాయతీ పెట్టించి అప్పటి ప్రభుత్వాలు వెలగబెట్టిన పరిస్థితి ఏమిటో మేము కళ్లారా చూశాము. ఈరోజు మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ఇంటింటికీ నల్లాల ద్వారా సురక్షిత మంచి నీళ్లు ఇచ్చే ప్రయత్నం మన ప్రభుత్వం చేస్తోంది. సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయించింది. అందులో ఆసరా పింఛన్లకు గాను రూ.4729 కోట్లు కేటాయించడం చాలా గొప్ప విషయం. వాస్తవంగా చెప్పాలంటే గతంలో బీడీ కార్మికులకు, వితంతువులకు, వికలాంగులకు, గీత కార్మికులకు, చేనేత కార్మికులకు వెయ్యి రూపాయల పింఛను ఇచ్చేవాళ్లం. కానీ, ఈ సారి ముఖ్యమంత్రి గారు గొప్పగా ఆలోచించి ఒంటరి మహిళలకు కూడా పింఛను ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఎన్నో ఆశలతో పెళ్లి చేసుకుని అత్తగారి ఇంటికి అడుగు పెట్టిన తరువాత అక్కడి విపరీత పరిస్థితులను తట్టుకోలేక తప్పని పరిస్థితుల్లో పంచాయతీకి వెళ్లినా, కోర్టుకి వెళ్లినా, అక్కడ కూడా న్యాయం జరగని ఎంతో మంది మహిళలకు వెయ్యి రూపాయల చొప్పున పింఛను అందిస్తున్నారు. వరంగల్‌లో కుల వృత్తుల వారు వెనుకబడి ఉండి ఎన్ని రకాలుగా ఇబ్బంది పడుతున్నారో మనకు తెలుసు. అందుకే కుల వృత్తులు కొనసాగించే విధంగా వారికి పెట్టుబడికి అనేక విధాలుగా సహాయ పడి, మార్కెట్ అవకాశాలు కల్పించి కుల వృత్తుల్లో కొనసాగే విధంగా చేస్తోంది. చేనేత కార్మికులకు యార్న్ సబ్సిడీ ఇప్పించడమే కాకుండా వారికి కావాల్సిన క్లస్టర్స్‌ను శాంక్షన్ చేయించి, వీవింగ్‌లో ట్రెయినింగ్ ఇప్పించడమే కాకుండా మార్కెట్ కోసం వరంగల్ మరియు సిరిసిల్లలో టెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటు చేసినట్లు గవర్నరు గారి ప్రసంగంలో తెలియజేశారు.

తెలంగాణ రోడ్ల నిర్మాణం కోసం పది వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెడుతున్నందుకు, మహిళల కోసం ఈ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. గతంలో అంగన్‌వాడి సెంటర్ల నిర్వహణ సరిగా జరగకపోయేది. మిషన్ భగీరథ, కళ్యాణ లక్ష్మి, ఆరోగ్య లక్ష్మి పథకాలను ప్రభుత్వం చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు రాకపోయిన, గర్భంతో ఆడ బిడ్డ ఆరోగ్యంగా ఉంటే రేపు పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటుందని, తద్వారా ఆరోగ్య లక్ష్మి సాధ్యమని, ఆరోగ్య తెలంగాణ సాధ్యమని ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా గర్భవతిగా ఉన్న తల్లికి, పుట్టబోయే బిడ్డకు అంగన్ వాడి సెంటర్ల ద్వారా సంపూర్ణ ఆహారం అందిస్తూ, ఆరోగ్య తెలంగాణ కోసం ముఖ్యమంత్రి గారు కృషిచేస్తున్న సందర్భాన్ని వారు ఉటంకించారు. గొర్రెల పెంపకం దారులకు, చేపల పెంపకం దారులకు ప్రభుత్వం వేస్తున్న పెద్ద పీట గురించి వారు స్పష్టంగా తెలియజేశారు. గతంలో ఎక్కడో ఒక దగ్గర సొసైటీ ఏర్పడి సొసైటీ వారే 40 నుండి 50 చెరువులను చేపట్టడం ద్వారా అక్కడి కుల వృత్తులు వెనుకబడిపోయే పరిస్థితి ఉండేది. బెస్త వారికి, ముది

రాజులకు వారు ఉండే ఊర్లోని చెరువు మీద వారికే పూర్తి హక్కు వచ్చే విధంగా నూతనంగా సొసైటీలను ఏర్పాటు చేసుకోడానికి అవకాశాన్నిస్తూ, వారి జీవన వృత్తిని కొనసాగించే విధంగా వారికి ఉచితంగా చేపల విత్తనాల్ని పంపిణీ చేసిన విషయాన్ని, ముందు ముందు వారికి అండగా ఉంటామని ప్రభుత్వం హామీ ఇస్తున్నట్టుగా కూడా గవర్నరు గారి ప్రసంగంలో తెలియజేశారు.

టి.ఎస్.ఐపాస్ లో భాగంగా రూ.54వేలకోట్ల పెట్టుబడులు వచ్చిన విషయం, అంగన్‌వాడి టీచర్లకు రూ.4,200 నుండి రూ.10,500, అంగన్‌వాడి వర్కర్లకు రూ.2,200 నుండి రూ.6,000 వరకు పెంచిన విషయం మనమందరం గమనించాము. విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించే వారికి కూడా రూ.20,00,000 వరకు ఆర్థిక సహాయం అందించే విధంగా ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం, ఎస్.సి., ఎస్.టి రైతులు పాలి హౌజులు నిర్మించుకోడానికి, కూరగాయలు మరియు పండ్ల పెంపకం, డెకరేషన్ కొరకు పూల తోటల పెంపకం గురించి ఎస్.సి., ఎస్.టి రైతులకు 95శాతం, ఇతరులకు 75శాతం రాయితీతో ఋణ సౌకర్యం అందించడం చాలా సంతోషం. రైతులు పండించిన పంటను గోదాముల్లో దాచుకోడానికి మంచి అవకాశం కల్పించడం కోసం 17లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 330 మార్కెట్ గోదాములను నిర్మాణం చేసింది. 23 భారీ ప్రాజెక్టులు, 13 మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేశారు. మహిళల రక్షణ కోసం షీ-టీములను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ షీ-టీముల పని తీరును అభినందిస్తూ, మహారాష్ట్ర ప్రభుత్వం మన దగ్గరకు వచ్చి స్టడీ చేసి వాళ్ల దగ్గర కూడా షీ-టీములను ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నారు.

వ్యవసాయ ట్రాక్టర్లకు, ట్రాన్స్‌పోర్ట్ ఆటోలకు ట్యాక్స్ ఎగ్జంప్షన్ ఇవ్వడం చాలా గొప్ప విషయం. డ్రైవర్లకు, హోంగార్డులకు, భవన నిర్మాణ కార్మికులకు, మత్స్య కార్మికులకు, జర్నలిస్టులకు ఐదు లక్షల రూపాయల వరకు ఇన్సూరెన్స్ ప్రకటించడం, జర్నలిస్టుల సంక్షేమ నిధి కోసం వారు అడగకపోయినా, వారి బాధ ఎరిగిన ప్రభుత్వంగా వారి సంక్షేమ నిధికి రూ.50కోట్లు, అడ్వకేట్ల సంక్షేమ నిధికి రూ.100కోట్లు, ఎప్పుడూ పూజలు చేస్తూ భగవంతునికి దగ్గరగా ఉంటున్న పేద బ్రాహ్మణుల సంక్షేమ పరిషత్తుకు రూ.100కోట్లు కేటాయించడం చాలా సంతోషం.

**12.40 ম.** ఏదైనా ఒక రంగంలో నిష్ణాతులైన వారికి మంచి అవార్డులు ప్రశంసలు ఇస్తూ, అన్ని రంగాల్లో కూడా ఈ ప్రభుత్వం ముందుకు వెళుతోంది. అదే విధంగా ఈ ప్రభుత్వానికి బయట రాష్ట్రాల నుంచి ఇతర దేశాల నుంచి అవార్డులు, ప్రశంసలు వస్తుంటే ఆ విషయం ఇక్కడున్న ప్రతిపక్షాల వారికి కానీ ఇతర పార్టీల వారికి కాని కనిపించడం లేదా? ఈ రోజు వాకౌట్ చేయడం చూస్తే చాలా బాధగా ఉంది. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ వారిని సస్పెండ్ చేస్తే ప్రక్కనున్న వారికి బాధ ఎక్కువై కడుపులో నుంచి బయటకు వచ్చి వాళ్లకు మద్దతు తెలియజేస్తూ వాకౌట్ చేశారు. మరి గతంలో ఇదే సభలో ఈ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ప్రజల అభిప్రాయాలను ఈ సభలో పెడుతుంటే, టి.ఆర్.ఎస్. పార్టీ వారిని సస్పెండ్ చేసినప్పుడు, అప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎందుకు వాకౌట్ చేయలేదని నేను ప్రశ్నిస్తున్నాను. పార్లమెంటులో మీ పార్టీ నాయకులను సస్పెండ్ చేస్తుంటే మీకు సోయ రావడం లేదా అని అడుగుతున్నాను. ఇది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాము. కావాలని గొడవలతో ఏదో ఒక రాద్ధాంతము చేసి ఈ సభను తప్పుదోవ పట్టించి ప్రజలకు తప్పుడు సమాచారం పంపించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు విజ్ఞులు కాబట్టి వారు ప్రతి అంశాన్ని గమనిస్తూ, ఎప్పటికప్పుడు వారి తీర్పును చెబుతున్నారు. గవర్నరు గారి ప్రసంగములోని అంశాలు అన్నీ కూడా ప్రజలకు ఎంతో సౌలభ్యంగా, వారి అభివృద్ధికి తోడ్పడుతూ ప్రభుత్వం ముందుకు వెళుతున్న విషయాన్ని వారు చెప్పారు. కరెంటు వచ్చింది, ప్రాజెక్టులు వస్తున్నాయి, మంచి నీళ్లు వస్తున్నాయి. మాకు మంచి రోజులు వస్తున్నాయి. ఇంతకుమించి గొప్పగా గర్వపడే అంశం మరొకటి ఉండదు. ఇది ప్రతిపక్షాలు కూడా గమనించి రేపు జరగబోయే సెషన్లో కూడా సానుకూలంగా ఉండండి. ప్రభుత్వానికి సానుకూలంగా, సౌకర్యంగా ఉండమని నేను చెప్పను. ప్రజలకు కూడా సానుకూలంగా ఉంటూ, ప్రజల పక్షాన మాట్లాడండి, ప్రభుత్వం చేసే పనుల్లో తప్పులు ఉంటే సరిదిద్దండి. ఈ ప్రభుత్వం మంచి పరిపాలన అందించే విధంగా మీరు కూడా కలిసి రావాలని విజ్ఞప్తి చేస్తూ, గవర్నర్ గారి ప్రసంగం మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను. జై తెలంగాణ.

**శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:-** గౌరవ గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, సభలో జరుగుతున్న చర్చలో పాల్గొనడానికి అవకాశం కల్పించినందుకు ముందుగా తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మనం నాల్గవసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంలో భాగంగా గౌరవ గవర్నర్ గారు ఈ ప్రభుత్వాన్ని తన ప్రభుత్వంగా భావించి చేసిన ప్రసంగంలో ముఖ్యాంశాలు ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన కిరీటంలో ఉన్న అనేక కలికితురాయిలు ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్స్‌ను ఉటంకించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా ఆధారపడే రంగం

వ్యవసాయం. గౌరవ ముఖ్యమంత్రి గారు కళ్లు మూసినా, కళ్లు తెరిచినా, ఎప్పుడూ ఆలోచించేది కోటి ఎకరాల మాగాణి. దానికి కావాల్సిన చర్యలు ఇతరత్రా కార్యక్రమాలను గవర్నర్ గారి ప్రసంగంలో ప్రధానంగా ఉటంకించినప్పుడు ఒక విషయం బోధపడుతుంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రధానంగా ఆధారమైన వ్యవసాయ రంగం మీద దృష్టి పెట్టి రైతుల్ని ఆదుకోవాలని, సమైక్య పాలనలో ఆగమైన రైతాంగాన్ని ఆదుకునే దిశగా ఈ ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టిన విషయం మనందరికీ తెలుసు. ఈరోజు మనం 17.5 శాతం జి.ఎస్.డి.పి.ని సాధిస్తుంటే అది జాతీయ సగటు కన్నా ఎక్కువగా మన తెలంగాణ రాష్ట్రం క్రొత్త రాష్ట్రం, చిన్న రాష్ట్రం కేవలం రెండున్నర సంవత్సరాలలోపే ఇది సాధించడం అనేది గర్వకారణం. దేశ వ్యాప్తంగా, ప్రతి రాష్ట్రం లేదా ప్రతి పౌరుడు మనవైపు చూస్తున్నాడన్న విషయాన్ని ఈ ప్రకారంగా నమ్మవచ్చు. ఈ జి.ఎస్.డి.పి. సాధనకు ప్రధాన కారణం వ్యవసాయ ఉత్పత్తి పెరగడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు. దాంట్లో ప్రధానమైనది పవర్ సెక్టార్. గవర్నర్ గారి ప్రసంగంలో దాదాపు మూడు పేజీలు పవర్ సెక్టార్ మీద మాట్లాడారు. అది మాట్లాడాల్సిన ముఖ్యమైన అంశము కూడా. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఈ రాష్ట్రంలో చీకట్లు అలుముకుంటాయి. మీకు కరెంటు ఉండదు, వ్యవసాయం చేయడానికి కరెంటు ఉండదు, పరిశ్రమలు పారిపోతాయి, మీరు ఆగమౌతారని ఆ రోజు మనల్ని భయపెడితే కేవలం రెండున్నర సంవత్సరాల్లో ఇంత పురోభివృద్ధిని సాధించి చూపించాము. రేపు సమ్మర్‌లో పదివేల మెగావాట్ల పీక్ లోడ్‌ను కూడా ఈ ప్రభుత్వం నీడ్ చేసే పరిస్థితుల్లో ఉందంటే ఎంత చక్కగా ముఖ్యమంత్రి గారు ప్లాన్ చేశారో అందరికీ తెలుసు. రైతులు ఎక్కడ కరెంటు పోతుందో అని ఆందోళన చెందడం లేదు. తిరిగి ప్రభుత్వమే ఆందోళన చెందే పరిస్థితి ఏమిటంటే ఈ పీక్ లోడ్ ప్రతి సంవత్సరం పెరుగుతూ, తగ్గుతూ వస్తోంది. 9 గంటల కరెంటు వల్ల కూడా ఈ పీక్‌లోడ్ పదివేల మెగావాట్లకు చేరుకుంది. అదృష్టవశాత్తు వర్షాలు బాగా పడటం, మరోప్రక్క గౌరవమంత్రి వర్యులు హరీష్ రావు గారి ఆధ్వర్యంలో చెరువులు బాగుపడడం వల్ల గ్రౌండ్ వాటర్ పెరగడంతో వ్యవసాయ ఉత్పత్తి కూడా బాగా వస్తోంది. దానితో పాటు కనీస మద్దతు ధరను కూడా దృష్టిలో పెట్టుకొని కందులకు మద్దతు ధరను ఇవ్వడమే కాకుండా, కందులకు ఎఫ్.సి.ఐ. నుంచి కొనుగోలు కేంద్రాలను తెరిపించడం జరిగింది. గతంలో పెసళ్లకు ఈ కేంద్రాలను తెరిపించడం జరిగింది. ఈరోజు ప్రత్తి రేటును సి.సి.ఐ. ఎక్స్ట్రా చేయాల్సిన అవసరం లేకుండా ప్రత్తికి కూడా బ్రహ్మాండమైన రేటు వస్తోంది. మిర్చి పంట కూడా బ్రహ్మాండంగా ఉంది. కమర్షియల్ క్రాప్స్ కాని, ప్యాడీ కానీ, సీరియల్స్ కాని ఇతరత్రా రంగాల్లో ఈ సంవత్సరం వ్యవసాయం ఉత్పత్తులు బ్రహ్మాండంగా పండించడం జరిగింది.

గతంలో అటు ప్రతి పక్షాల నుంచి కానీ, ఇటు కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి కానీ రైతుల ఆత్మహత్య అనేది ఊతపదంగా ఉండేది. గత ఆరు నెలల నుంచి ఆ పదాలు వింటున్నామా? పరిస్థితులు మెరుగుపడిన విధానాన్ని ప్రతిపక్షాలు గమనించలేని పరిస్థితిలో ఉన్నాయి. వీటన్నింటిని ఏదో ఒక రకంగా అడ్డుకోవాలి. శాశ్వత ప్రాతిపదికన రైతాంగానికి మంచి రోజులు రావాలని కె.సి.ఆర్. గారు రీ–డిజైనింగ్ మీద దృష్టి పెట్టి గతంలో జల యజ్ఞాన్ని, ధన యజ్ఞంగా మార్చిన ప్రభుత్వాలను ఏమీ అనలేక వారి విజ్ఞతకు వారినే వదిలేసి ప్రాజెక్టులను రీ–డిజైన్ చేసి ప్రభుత్వం ముందుకు వెళుతోంది. దాదాపు 23 మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను, 13 మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను గాడిలో పెట్టడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే దానికి మోకాలు అడ్డు వేసి కోర్టులకు వెళ్లి స్టేను తీసుకువచ్చి భూసేకరణ ఆపాలని లేదా నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ ద్వారా అడ్డం పడాలని అనేక రకాలుగా కాంగ్రెస్ నాయకులు, పెద్దలు ప్రయత్నిస్తున్నారు. రైతాంగం కనుక ఈ ప్రభుత్వం పట్ల సంతృప్తి చెందితే రేపటి రోజున తమకు పుట్టగతులుండవనే ప్రధాన ఉద్దేశంతోనే ఈ కుట్ర జరుగుతోందనేది నిర్వివాదాంశము. అయినా సరే మొక్కవోని దీక్షతో ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వం భూసేకరణ చట్టానికి మార్పులు తీసుకు వస్తూ, కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతుల కోసం వేచి ఉంది. అది సాధించి, తప్పకుండా మనం అనుకున్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకొని ముఖ్యమంత్రి గారు ఆశించిన కోటి ఎకరాల మాగాణి సాధించుకునే విషయంలో ముందుకు వెళుతున్నాము.

రాబోయే రోజుల్లో పవర్ సెక్టార్‌ను స్టెబిలైజ్ చేసుకుంటే రెండు మూడు సంవత్సరాల్లో దాదాపు 16,306 మెగావాట్ల పవర్‌ను ప్రొడ్యూస్ చేసే దిశగా ముందుకు వెళతాము. మైనర్ ఇరిగేషన్ ద్వారా 46 వేల ట్యాంకులను అభివృద్ధి చేసుకుంటూ, మిషన్ కాకతీయ ద్వారా ఇప్పటికే దాదాపు 17 వేల ట్యాంకులను అద్భుతంగా అభివృద్ధి చేసుకున్నాము. అభివృద్ధి చేసుకోవడం ద్వారా మీడియం ఇరిగేషన్‌ను, మైనర్ ఇరిగేషన్‌ను స్టెబిలైజ్ చేసుకున్న ప్రభుత్వంగా ఈ ప్రభుత్వం ఉంది. అందుకే ఈరోజు రైతాంగం మొత్తం సంతోషంగా ఉంది. రైతాంగము సంతోషంగా ఉండడానికి మరొక ప్రధాన కారణము, దాదాపు రూ.17,500 కోట్ల రైతు రుణ మాఫీని ఈ ప్రభుత్వం మూడు దఫాల్లో పూర్తి చేసింది. ఇంకొక్క దఫా మిగిలి ఉంది. ఆ దఫా కూడా పూర్తైతే ఎన్నికల హామీలో ప్రధానమైన హామీ

రైతు రుణ మాఫీ లక్ష రూపాయలు కూడా పూర్తి చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది. ఒకప్రక్క వ్యవసాయం రెండో ప్రక్క పారిశ్రామిక విధానం రెండూ, రెండు కళ్లలాగా ఈ ప్రభుత్వం ముందుకు వెళుతోంది.

యువనాయకులు కె.టి.ఆర్. గారు ఐ.టి. మరియు ఇండస్ట్రీస్ మంత్రిగా ఉంటూ అద్భుతాలు చేస్తున్నారు. టి.ఎస్.–ఐ.పాస్ ద్వారా ప్రభుత్వం, సింగిల్ విండో వితౌట్ గ్రిల్స్ అనే బ్రహ్మాండమైన పాలసీ ద్వారా ఆన్‌లైన్ విధానం ద్వారా కొత్త పరిశ్రమలకు అనుమతులు ఇచ్చే విధానం తీసుకు వచ్చి తెలంగాణ రాష్ట్రం మొత్తం భారతదేశంలోనే నెంబర్.1 స్థానానికి ఎదగడానికి దోహదపడింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలోని టి.ఎస్. ఐ–పాస్ విధానం. టి.ఎస్. ఐ–పాస్ విధానం ద్వారా దాదాపు రూ.54 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పరుగులెత్తుకుంటు రావడం, దాదాపు రెండు లక్షల పై చిలుకు ఉద్యోగాలు ప్రైవేట్ సెక్టార్‌లో రావడం అనేది టి.ఎస్. ఐ–పాస్ ద్వారా జరిగింది. గతంలో ఐ.టి. ఇండస్ట్రీ సెంటర్ హబ్ ఏదంటే భారతదేశం మొత్తానికి ఐ.టి. రాజధాని బెంగుళూరుగా ఉంటే ఈరోజు అది హైదరాబాద్‌గా మారబోతోంది. రూ.75వేల కోట్ల ఎగుమతులు ఐ.టి. ఇండస్ట్రీ నుంచి ఈ సంవత్సరం సాధించబోతున్నామంటే కేవలం అది కె.టి.ఆర్. గారి ఘనత. ప్రభుత్వం యొక్క దార్శనికత. ఐ.టి.హబ్, టి.హబ్–1, 2 ద్వారా అనేక స్టార్టప్ కంపెనీలకు ప్రోత్సాహం ఇస్తూ, ఉద్యోగాలు కూడా కల్పించే దిశగా ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది.

**12.50 మ.** ప్రతి ఇంటికి మంచినీరు అందించే విషయాల గురించి నా సహచరులు ప్రస్తావించారు, కనుక వారు మాట్లాడిన విషయాలను మాట్లాడను. కాని ఈ విషయం గురించి నేను మాట్లాడతాను. ప్రతి ఇంటికి నీరు అందించాలనే విషయం ఎంతో ధీరోదాత్తంగా కె.సి.ఆర్ గారు నిర్ణయం తీసుకున్నారు. ఏ హైవేపై కాని, రోడ్డుపై వెళుతుంటే, నాలుగు లారీల పైపులైన్లు కనపడుతున్నాయి. ఆ పైపులన్నీ మిషన్ భగీరథ పథకానికి సంబంధించిన పైపులని మనవి చేస్తున్నాను. ఆ పైపుల్ని మరియు ఊర్లల్లో వేస్తున్న పైపుల్ని చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ వారి గుండెలు బేజారౌతున్నాయి. మిషన్ భగీరథ పథకం ప్రకటించిన రోజున ప్రతిపక్షాలు ఇవన్నీ జరిగేవి కావని, 2018వ సంవత్సరానికి మంచినీరు ఎక్కడ నుంచి అందిస్తారని, మంచి నీరు ఇవ్వకుంటే ఓట్లు అడగమన్నారు, కనుక కచ్చితంగా ఈ విషయంలో ప్రతిపక్షాలు లబ్ధిపొందుదామనుకున్నారు. కాని ఒక సంవత్సరం ముందే అంటే, 2017 డిసెంబర్ మాసానికే దాదాపు మిషన్ భగీరథ పథకం ద్వారా 24వేల హ్యాబిటేషన్స్‌కి మంచినీటి పథకాన్ని అమలు చేయబోతున్నామని తెలియజేస్తున్నాను. వైస్ ఛైర్మన్‌గా ఉన్న ప్రశాంత్ రెడ్డి ద్వారా తీసుకున్న సమాచారం ప్రకారం మొత్తం వందశాతం పనుల్లో నలభైశాతం పనులు పూర్తయ్యాయి. ఇన్‌టేక్‌వెల్స్ అన్నీ పూర్తయ్యాయి. వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ దాదాపు యాభై శాతం పూర్తయ్యాయి. పైపులైన్లు దాదాపు నలభైశాతం పూర్తయ్యాయి. ఇంత వేగంగా జరుగుతున్న ఈ పనులు ఈ ప్రభుత్వం అనుకున్న విధంగా డిసెంబరు 2017వ సంవత్సరంలో పూర్తి చేసుకుని, 2018వ సంవత్సరం నాటికి మంచినీరు ఇవ్వగలిగి ఆడబిడ్డల అందరి కాళ్లు కడుగుతామని చెప్పిన ఈ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన హామీని కూడా అమలు చేసిన వారమౌతామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మేము గ్రామీణ ప్రాంతాలకు వెళ్లినప్పుడు అక్కడ నివసించే వారితో ఆసరా పెన్షన్ల విషయం గురించి అడిగితే, ఎవరిని అడిగినా వారు వందకు వంద శాతం పెన్షన్ వస్తోందని తెలిపారు. మేము ఏ ప్రాంతానికైనా వెళ్లినప్పుడు మాకు పెన్షన్ రాలేదని, మా కాళ్లకు అడ్డుపడేవారు లేనందున, ధైర్యంగా ఉందని తెలియజేస్తున్నాను. పెన్షన్ విధానం ద్వారా వయోవృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు భరోసా కలిగించిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. ఈ విధంగా వస్తున్న పెన్షన్ ముసలమ్మలు, ముసలయ్యలు వారి మందులుకొనడం కోసం కానీ, వారి మనవళ్లు, మనవరాళ్లకు చాక్లెట్లు, బిస్కెట్లు కొనివ్వడానికి అవకాశం ఉంది. అదే విధంగా పెన్షన్‌ను ఆన్‌లైన్ విధానం ద్వారా వారి ఖాతాలో జమ చేయడం జరుగుతోంది. గత ప్రభుత్వాల హయాంలో పెన్షన్ కోసం ఎప్పుడు పెన్షన్ వస్తుందో తెలియక ఎండలో నిరీక్షించి, వానల్లో తిరుగకుండా ఉండే పరిస్థితులు లేకుండా సొంత బ్యాంక్ అకౌంట్లలో డబ్బులు జమౌతూ ఉంటే, వారందరూ చాలా ఆనందంగా ఉన్నారు. అదే విధంగా ఒంటరి మహిళలకి వెయ్యి రూపాయల పెన్షన్‌ను ఇస్తామని చెప్పడం ద్వారా వారు కూడా చాలా ఆనందంగా ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో దాదాపు ముప్పై ఆరు నుంచి ముప్పై ఏడు లక్షల మందికి, అదే విధంగా ఒంటరి మహిళల్ని కూడా ఇందులో కలుపుకుంటే దాదాపు నలభై లక్షల మందిని పెన్షన్ పథకం ద్వారా ఆదుకున్నవారమౌతామని తెలియజేస్తున్నాను. దాదాపు 4 వేల, 729 కోట్ల రూపాయలు ఆసరా పెన్షన్ల సంక్షేమంపై ఈ ప్రభుత్వం ఖర్చు పెడుతోన్నదంటే, సంక్షేమ పథకాలపై ఈ ప్రభుత్వ చిత్తశుద్ధి ఎంత మేరకు ఉందనే విషయం మనకు తెలుసనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

అదే విధంగా సన్నబియ్యం పథకం వల్ల కొన్ని లక్షల మంది విద్యార్థినీ, విద్యార్థినుల కళ్లలో ఆనందం కనిపిస్తున్నది. మేము ఏ

హాస్టల్‌కెళ్లినా లేదా ఏ స్కూళ్లను పర్యవేక్షించినా, కడుపునిండా అన్నం పెడుతున్నారని పిల్లలు చెబుతున్నారు. దీని వల్ల పాఠశాలల్లో హాజరు సంఖ్య కూడా పెరిగిందని తెలియజేస్తున్నాను. ఈ విధంగా భోజనాన్ని పెడుతున్నందున తల్లితండ్రులు కూడా పిల్లలు ఆరోగ్యంగా ఉంటున్నారని సంతోషపడుతున్నారని తెలియజేస్తున్నాను. అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా సన్నబియ్యం పథకాన్ని అందజేయాలనే అద్భుతమైన నిర్ణయం ముఖ్యమంత్రి గారు తీసుకున్నారు. ఈ సన్నబియ్యం పథకం విషయంలో ప్రభుత్వానికి వందకు వందశాతం మార్కులు పడ్డాయనేది నిర్వివాదాంశమని తెలియజేస్తున్నాను.

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా లక్షా డెబ్బైనాలుగు వేల మంది ఆడపడుచులకు నేటివరకు మన ప్రభుత్వం రూ.51వేలు ఇవ్వడం జరిగింది. గతంలో బీదవారి పెళ్లిళ్లకు ఐదు నుంచి పదివేల రూపాయల సహాయం ఎమ్.ఎల్.ఏలే చేయవలసి వచ్చేది. కాని నేడు ప్రభుత్వం తరపు నుంచి యాభైఒక్కవేల రూపాయలు పేదలకు అందిస్తున్నందున చాలా ఆనందపడుతున్నారు. ఈ పథకాన్ని ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ, ఇ.బి.సి వర్గాలకు ఎక్స్‌టెండ్ చేయడం ద్వారా అన్ని వర్గాలు లబ్ధి పొందుతున్నారనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

ఎంప్లాయ్‌మెంట్‌పై మరియు జీతాల పెంపుపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని నేను ఈ శాసనసభవేదికగా రికార్డుగా చెబుతున్నాను. నేటి వరకు మన ప్రభుత్వం 27,481 పోస్టులు భర్తీ చేసింది. కాని గతంలో ఎప్పుడూ కూడా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలంటే ఏదో ఒక గోల్‌మాల్ జరిగేది. ఈ రోజు టి.ఎస్.పి.ఎస్.సి ఆదర్శవంతమైన ఆర్గనైజేషన్‌గా ఉద్భవించింది. దేశం మొత్తానికి ఆదర్శవంతంగా ఆవిర్భవించి టి.ఎస్.పి.ఎస్.సి ఛైర్మన్‌ని, కేంద్ర ప్రభుత్వ స్థాయిలో నేషనల్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్‌గా ఎన్నుకోవడమంటే తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు చేస్తున్నామనేది అర్థమౌతున్న విషయం అధ్యక్షా. ఎటువంటి ఆరోపణలు లేకుండా ఇన్ని నియామకాలు చేశాము. రాబోయే రోజుల్లో 12వేల నియామకాలు ఈ సంవత్సరంలో చేయబోతున్నామని గవర్నరు ప్రసంగంలో తెలియజేయడం జరిగింది. డైరెక్ట్ అండ్ ఇన్‌డైరెక్ట్ ఎంప్లాయ్‌మెంట్ జరుగుతున్నది. కాని ప్రతిపక్షాలు, బయట ఉన్న నాయకులు ఈ విషయాలపై ఆందోళన చేసి యువతను రెచ్చగొట్టాలని అనుకుంటున్న వర్గాలకు ఈ విషయాలు ఎందుకు బోధ పడడం లేదో నాకైతే అర్థం కావడం లేదు. జీతాల పెంపు విషయంలో ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. గత ప్రభుత్వాలు అంగన్‌వాడీ కార్యకర్తల్ని గుర్రాలతో తొక్కిస్తే, ఈ ప్రభుత్వం గుండెల్లో పెట్టుకుందని తెలియజేస్తున్నాను. వీరికి సంబంధించిన జీతాలను రూ.4000 నుంచి రూ.7000, మరియు రూ.7000 నుంచి రూ.10,500లకు జీతాలను పెంచి, వచ్చే సంవత్సరం మరల జీతాలను పెంచుతామంటే, అంగన్ వాడీ కార్యకర్తలు సి.ఎమ్‌గారు మాకు తండ్రిలాంటివారు అంటున్నారు. గతంలో ఇతర రంగాలలోని కొంతమంది కార్యకర్తలు ధర్నాలు, దీక్షలు చేశాము. ఇక ముందు ధర్నాలు, దీక్షలు చేయమని అంటున్నారు. ముఖ్యమంత్రి గారికి క్షమాపణ చెబుతున్నాము. ముఖ్యమంత్రి గారు ఆ వర్గాలపై అంటే చిన్న చిన్న జీతాలతో బ్రతుకుతున్న ఆ వర్గాలపై చూపుతున్న వాత్సల్యాన్ని ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు గెలుచుకున్నారని నేను చెప్పగలను. ప్రభుత్వ ఉద్యోగస్థులకు 43శాతం ఫిట్‌మెంట్, ఆర్.టి.సి సంస్థలో కార్మికులకు 44శాతం ఫిట్‌మెంట్, విద్యుత్ రంగంలో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను 24వేల మందిని రెగ్యులరైజ్ చేస్తున్నాము. కాంట్రాక్టు టీచర్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం ముందుకు వెళుతోంటే, కాంగ్రెస్ పార్టీ కోర్టులో కేసు వేస్తామంటున్నారు. ప్రతిపక్ష పార్టీల ఆఫీసుల ముందు ప్రజలు ధర్నాలు చేసే పరిస్థితిని వారు తెచ్చుకున్నారంటే, వారిని ఏమనాలో ఆలోచించాలని నేను కోరుతున్నాను.

హరితహారం కార్యక్రమాన్ని బ్రహ్మాండంగా చేశాము. మన రాష్ట్రంలో అడవుల యొక్క విస్తీర్ణం తగ్గిపోవడం ద్వారా పర్యావరణ సమతుల్యం దెబ్బ తింటున్నదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు చేస్తున్న కార్యక్రమం ఇది. అతిపెద్ద మానవ ప్రయత్నం 121కోట్ల మొక్కల్ని తెలంగాణ రాష్ట్రంలో నాటాలని, వాటిలో ఈ సంవత్సరం 41కోట్ల మొక్కల్ని నాటాలని ముఖ్యమంత్రి గారు ఏదైతే సంకల్పించారో, ఆ విధంగా ఈ సంవత్సరం అద్భుతంగా వర్కౌట్ అయింది. ఈ సంవత్సరం వర్షాలు పడితే వచ్చే సంవత్సరం, ఆపై సంవత్సరాల్లో హరితహారం కార్యక్రమాన్ని పూర్తిగా సాధిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

**1.00 మ.** హరితహారం కార్యక్రమంలో 120 కోట్లు మొక్కలు నాటాలని పెట్టుకున్నాము. ఈ సంవత్సరం 40 కోట్లు మొక్కలు నాటాలని ముఖ్యమంత్రిగారు సంకల్పించారు. ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం, ఆ పై సంవత్సరంలో వర్షాలు పడితే హరితహారం కార్యక్రమం పూర్తిగా సాధిస్తామని తెలియ చేస్తున్నాను.

నేషనల్ హైవేల గురించి చెప్పారు. నేషనల్ హైవేల వల్ల అత్యధికంగా ఖమ్మం, సూర్యాపేట జిల్లాలు బాగా లాభపడ్డాయి. ఖమ్మం జిల్లాలో 70 సంవత్సరాల నుండి సింగిల్‌లైన్ రోడ్ ఉంది. ప్రతి జిల్లాకు ఫోర్ లైన్ రోడ్ ఉంది కాని మా జిల్లాకు లేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా

ఖమ్మం, సూర్యాపేటకు రూ.1000 కోట్లు , ఖమ్మం, కోదాడకు రూ.700 కోట్లతో హైవేల నిర్మాణం చేపడుతున్నారు. వాటి కోసం భూసేకరణ కూడా చేస్తున్నారు. హైవేలకు సంబంధించి మనం నేషనల్ యావరేజ్ కన్నా జాతీయ రహదారులలో మన రాష్ట్రం ఎక్కువ పురోగతిలో ఉన్నాము. ఇంత చిన్న రాష్ట్రంలో హైవే రోడ్లు ఇంత త్వరగా సాధించుకోవడం చాలా గర్వంగా ఉంది. 70 సంవత్సరాల కాలంలో తెలంగాణలో ఉన్న నేషనల్ హైవేలు 2527 కిలోమీటర్లు అయితే కేవలం ఈ రెండున్నర సంవత్సరాలలో 2772 కిలోమీటర్లు సాధించుకోవడమనేది చాలా గొప్ప .

కేజీ టు పీజీ గురించి గవర్నర్‌గారి ప్రసంగంలో మాట్లాడితే ఎద్దేవ చేస్తున్నారు. కేజీ టు పీజీ కాన్సెప్ట్‌లో ఐదవ తరగతి నుండి పన్నెండవ తరగతి వరకు 103 రెసిడెన్షియల్ స్కూల్స్ తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది. ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా ఎస్‌సి, ఎస్‌టిలు, బిసిలకు, మైనారిటీలకు రెసిడెన్షియల్ స్కూల్స్ స్థాపించడం ద్వారా ప్రతి స్టూడెంట్‌కు సంవత్సరానికి దాదాపు లక్ష రూపాయల పైన ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. రాబోయే రోజులలో కేజీ నుండి ఐదవ తరగతి వరకు మొదలు పెట్టాలి. అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసి, అంగన్‌వాడీ వర్కర్స్‌ను టీచర్స్‌గా మార్చి రాబోయే రోజులలో కేజీ నుండి ఐదవ తరగతి వరకు స్ట్రెంగ్తెన్ చేయడం ద్వారా ఆ పథకం ముందుకు తీసుకుపోతున్నాము. ఇంటర్ తరువాత జరిగే ప్రతి విద్యకు డిగ్రీలో, పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌లో కాని ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకం ద్వారా ఈ ప్రభుత్వం రూ.3600 కోట్లు ఖర్చు పెడుతుంది. ఇదంతా కేజీ టు పీజీ కాన్సెప్ట్ కాదా?

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల గురించి గవర్నర్ గారి ప్రసంగంలో ప్రస్తావించలేదన్నారు. అందులో లేకపోవచ్చు కాని గ్రౌండ్ రియాలిటీలో నా నియోజక వర్గంలో రెండు వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ముఖ్యమంత్రిగారు శాంక్షన్ చేశారు. వాటికి శంకుస్థాపనలు జరిగాయి, టెండర్స్ అయ్యాయి, దాదాపు 400 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు స్లాబ్స్ కూడా అయ్యాయి. ఖమ్మం జిల్లాకు వస్తే ఆ పథకం ఏ రకంగా ముందుకు పోతుందో చూపిస్తాను. ముఖ్యమంత్రిగారు అనుకున్న విధంగా 260000 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించే కార్యక్రమం తప్పకుండా జరుగుతుందని ప్రజలంతా విశ్వసిస్తున్నారు. అది తప్పకుండా జరిగి తీరుతుంది. ప్రజల ఆకాంక్ష నెరవేరుతుంది.

గతంలో బడుగు బలహీన వర్గాల వారు చాలా కాలం వాళ్ల తంటాలు వాళ్లే పడేవారు. వారికి అరకొర బడ్జెట్ ఇచ్చేవారు. గతంలో మత్స్యకారుల కోసం చేప పిల్లల అభివృద్ధి నిమిత్తం రూ.2 కోట్లు కేటాయిస్తే , ఈ ప్రభుత్వం పోయిన సంవత్సరం బడ్జెట్‌లో ప్రకటించకపోయినా రూ.40కోట్లు చేప పిల్లల అభివృద్ధి కోసం ఖర్చు పెట్టింది. 8405 కోట్లు చేపల ఉత్పత్తి జరిగి మత్స్యకారులకు లబ్ధి చేకూరబోతోంది. అందులో కూడా స్కామ్ జరిగిందని ప్రతిపక్షాల వారు పిచ్చి ప్రేలాపనలు చేశారు. అందులో స్కామ్ జరుగుతుందా? అటువంటి దానిని వివాదం చేయాలని ప్రతిపక్షాలు ఆలోచన చేస్తున్నాయి. ఈ బడ్జెట్‌లో నాలుగు లక్షల గొర్రెల యూనిట్స్‌ను శాంక్షన్ చేస్తే యాదవ మిత్రులు ఖచ్చితంగా రాబోయే రోజులలో ఈ ప్రభుత్వానికి విశ్వాసపాత్రులుగా ఉండబోతారు. ప్రతి యూనిట్‌లో 21 గొర్రెలను 75 శాతం సబ్సిడీతో రూ.4వేల కోట్ల వ్యయం చేయాలని ఈ బడ్జెట్‌లో పెట్టబోతున్నారు. ఈ ప్రభుత్వం అమలు చేసే పథకాల వల్ల బడుగు, బలహీన వర్గాల వారు చాలా సంతోషంగా ఉన్నారు. మిగతా వారిని కూడా ఆదుకోవలసిన అవసరం ఉంది. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు మంచి బడ్జెట్ ఉండబోతుందని నేను విశ్వసిస్తున్నాను.

మైనారిటీలను ఓటు బ్యాంకుగా మాత్రమే గత ప్రభుత్వాలు చూశాయి. మన ముఖ్యమంత్రిగారు ముస్లిం మైనారిటీల కోసం 12 శాతం అమలు చేస్తామని మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ముఖ్యమంత్రిగారు దాని గురించి కమీషన్ వేశారు. ఆ రిపోర్టును ఈ బడ్జెట్‌లో ఆమోదించి కేంద్రానికి పంపుతామని తెలియచేస్తున్నాను. దాని వల్ల మైనారిటీ వర్గాల వారు చాలా సంతోషంగా ఉన్నారు. గతంలో మైనారిటీలంటే కేవలం అవసరాల కోసం వాడుకునే వారు. ఈరోజు వారి పండుగలైనా, పబ్బాలైనా మన పండుగలుగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం బ్రహ్మాండంగా అధికారికంగా నిర్వహిస్తోంది. వారి కోసం మైనారిటీ స్కూల్సు పెంచాము, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ పెంచాము. విదేశాలలో చదువుకునే మైనారిటీ విద్యార్థులకు రూ.20 లక్షల ఆర్థిక సహాయం చేసిన ప్రభుత్వం ఎప్పుడూ, ఎక్కడా లేదు. వారి కోసం ఈ ప్రభుత్వం చాలా చేస్తోంది.

ఈ రాష్ట్రంలో నలభై శాతం ప్రజలు అర్బన్ ఏరియాలో నివసిస్తున్నారు. హైదరాబాదును విశ్వ నగరంగా తీర్చి దిద్దడంలో కేసిఆర్‌గారు , తారక రామారావుగారు తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు. అలాగే ఖమ్మం, రామగుండం, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్ కార్పోరేషన్‌లలో, మున్సిపాలిటీలలో వారి స్వయం పరిపాలన ద్వారా వచ్చే డబ్బులు తప్ప ప్రభుత్వ బడ్జెట్ నుండి ఎలకేషన్ ఉండేది కాదు. వరంగల్‌కు రూ.300కోట్లు, ఖమ్మంకు రూ.100 కోట్లు, కరీంనగర్‌కు రూ.100 కోట్లు, నిజామాబాద్‌కు రూ.100కోట్లు, రామగుండంకు రూ.100కోట్లు కేటాయించింది. ఆయా కార్పోరేషన్‌లలో అభివృద్ధి పనులకు ప్రభుత్వం చేయూతనివ్వడం

ద్వారా అర్బన్ లోకల్ బాడీస్ కూడా బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతున్నాయి.

ఈరోజు మా ఖమ్మం నగరానికి అన్ని నగరాలనుండి వచ్చి చూసి పోతున్నారు. ఎందుకంటే రోడ్లు, మీడియన్స్, సెంటర్ లైనింగ్, లైటింగ్ అద్భుతంగా ఉంది. హరీష్‌రావుగారు అయితే బ్రహ్మాండమైన మినీ ట్యాంక్‌బండ్ మిషన్ కాకతీయ ద్వారా ఇచ్చారు. ఒకప్పుడు మురికి కూపంలా ఉన్న చెరువు ఈ రోజు రూ.13.5 కోట్లతో అద్భుతంగా తయారైంది. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కోసం అద్భుతంగా పని చేస్తుంది. ఒకవైపు సంక్షేమం, ఇంకోవైపున అభివృద్ధి రెండూ కలిపి ప్యారలల్‌గా నడుపుకుంటూ మన రాష్ట్రప్రభుత్వం కేసిఆర్‌గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ప్రయాణం చేస్తుంటే చూసి తట్టుకోలేని ప్రతిపక్షాలు ఈ రోజున బాయ్‌కాట్ చేయడం ఎంత వరకు సబబు. ఎవరి కోసం ఎవరు బాయ్‌కాట్ చేస్తున్నారో ఒక్కసారి ఆలోచించాలి. మొన్న ఆంధ్రప్రదేశ్ కొత్త అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం ఒక ıకటి రోజని అన్నారు. అలాంటి పార్టీ కోసమని, మా వల్ల తెలంగాణ సిద్ధించిందని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీకోసం వాకౌట్ చేయడం సిగ్గుచేటు. అది గమనించాలని కోరుతున్నాను. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియచేస్తూ నేను ముగిస్తున్నాను. జై తెలంగాణ.

MR.SPEAKER: Now, lunch break for half-an-hour.

(The House then adjourned at 1.10 P.M for lunch break.)

1.50 మ. (విరామానంతరం సభ మధ్యాహ్నం 1.57 నిముషములకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

## గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై – చర్చకు ముఖ్యమంత్రిగారి ప్రత్యుత్తరము

MR. SPEAKER: Now, reply by Hon'ble Chief Minister.

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు (ముఖ్యమంత్రి)**:- అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మిత్రులు ప్రశాంత్‌రెడ్డి గారు, శ్రీనివాస్ గౌడ్ గారు, పాషా ఖాద్రి గారు, శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారు, పువ్వాడ అజయ్ కుమార్ గారు మాట్లాడి, వారి అమూల్యమైన సూచనలు అందించారు. వారికి ప్రభుత్వ పక్షాన, వ్యక్తిగతంగా నా పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సభలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులకు చర్చలో పాల్గొనే అవకాశం ఉండి కూడా పాల్గొనకుండా బయటకి వెళ్లిపోవడం పట్ల నేను నా యొక్క బాధను వ్యక్తం చేస్తున్నాను. డెఫినెట్‌గా, ప్రజాస్వామ్యంలో - డిసెంట్ ఈజ్ ది బ్యూటి ఆఫ్ డెమోక్రసీ అధ్యక్షా. తమ యొక్క అసమ్మతిని, నిరసనను తెలియజేయడం అనేవి సభ్యులకు డెమోక్రసీ ప్రసాదించిన గొప్ప వరం. ఆయా సందర్భాన్ని బట్టి తప్పకుండా వారు నిరసనను, అసమ్మతిని తెలియజేయాలి. ఆ డిసెంట్ సందర్భోచితంగా ఉంటే బాగా రాణిస్తుంది. అసందర్భంగా ఉంటే అవాంఛనీయ పరిస్థితులకు దారి తీస్తుంది. తమరి ఆధ్వర్యంలో గత సమావేశాల సందర్భంగా జరిగిన అఖిల పక్ష సమావేశంలో తమరి ఛేంబర్‌లో ఏకగ్రీవంగా అన్ని పార్టీల సభ్యులూ ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగ సమయంలో ఏ డిసిప్లిన్, డెకోరమ్, హుందాతనాన్ని సభ్యులు ప్రవర్తించవలసి ఉంటుందో, దానిని అనుసరించుకొని మనం కూడా ఆ విధంగా ఉండాలి. దేశంలో 29 లెజిస్లేచర్స్‌లో మన లెజిస్లేచర్ కూడా హుందాతనంగా ప్రవర్తించి, గొప్ప రాష్ట్రంగా, గొప్ప పేరు తెచ్చుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని తమరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానిని తు:చ తప్పకుండా గత సమావేశాలలో పాటించాము.

2.00 మ. గత సభలో గవర్నర్‌గారు 20, 30 సెకండ్లు సభకు ముందుగా వస్తే తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఒక సభ్యుడు పెద్ద గొంతేసుకొని స్పీకర్‌గారూ గడియారం వెనక్కి తిప్పండి అని అరిచాడు. ఆ విధంగా అరవడం మనందరం విన్నాము. ఒక రాజ్యాంగ అధినేత మన సభకొచ్చి ఉభయసభలనుద్దేశించి ప్రసంగించి గవర్నమెంట్ యొక్క హోలిస్టిక్ అప్రోచ్ గురించి సభలోని సభ్యులకు, సభ ద్వారా రాష్ట్రప్రజలకు తెలియజేసుకునే రాజ్యాంగ విహితమైన విధి. ఆ నలభై నిమిషాలు కూడా మన అసహనాన్ని వదిలిపెట్టలేమా? ఈ శాసనసభ వేదిక రాష్ట్రంలో అత్యున్నతమైన ప్రజాస్వామిక వేదిక. ఇంతకు మించిన వేదిక మరొకటి లేదు. ఈ వేదికలో గౌరవ సభ్యులుగా ఉండేవాళ్లు గవర్నర్ గారు ప్రసంగించినంత సేపు వారి అసహనాన్ని ఆపుకోలేకపోతున్నారా? ఈ విషయం గురించి అందరం చర్చించుకున్న ప్రకారం ఎట్టి పరిస్థితులలో మా ప్రభుత్వం చాలా కఠినంగానే ఉండదల్చుకున్నది. పెద్దలు జానారెడ్డి గారు మాట్లాడుతూ సభ్యులను సస్పెండ్ చేయాలని రాజ్యాంగంలో ఎక్కడుున్నదని అన్నారు.

అధ్యక్షా, అది మన శాసనసభ రూల్స్‌లోనే ఉన్నది. శాసనసభ జరుపుకోవడానికి దానికొక విధి, విధానం మరియు నిబంధనలు ఉంటాయి. ఆ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే సస్పెండ్ చేయాలని మనం నిబంధనలను రూపొందించుకున్నాము. ఎందుకంటే ఒక రాజ్యాంగ అధినేత సభకు వచ్చినప్పుడు అల్లరి చేయడం మాత్రం రాజ్యాంగబద్ధమా? దానిని సమర్థిస్తామా అని అడుగుతున్నాను.

ఇంకొక విషయమేమిటంటే సభలో ఉండే ప్రతిపక్ష సభ్యులు మేం అవునంటే వారు కాదని, మేం కాదంటే వారు అవునే విధంగా కాకుండా నేనొక మౌలికమైన విషయాన్ని ప్రస్తావిస్తున్నాను. The whole world has adopted Parliamentary Democracy. ఇది రెండు రకాలుగా ఉన్నది. ఒకటి ప్రెసిడెన్షియల్ ఫామ్ ఆఫ్ గవర్నమెంట్ ఉన్నది లేదంటే మన దేశం అనుసరించే పార్లమెంటరీ తరహా ప్రజాస్వామ్య పద్ధతి ఉన్నది. ఎక్కడనో కొన్ని చిన్న చిన్న దేశాలు మినహాయిస్తే 95 శాతం ప్రపంచం పార్లమెంటరీ డెమోక్రసీని అడాప్ట్ చేసుకొని అదే ప్రాసెస్‌లో ముందుకు పోతున్నాయి. ఈ ప్రాసెస్‌లో ముఖ్యమైన వ్యక్తులుగా ఉండే శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు ఏ స్థాయి వారైనా కావచ్చు దీనిని పరిపుష్టం చేసే విధంగా ఈ వ్యవస్థ మీద ప్రజలకు విశ్వాసం పెరిగే విధంగా ప్రవర్తించాలి కానీ ఈ సభమీద ప్రజలకు అపనమ్మకం ఏర్పడే విధంగా ప్రవర్తిస్తే ఎలాగండీ?

సభ్యులు కిషన్ రెడ్డిగారు మాట్లాడుతూ గతంలో టీఆర్ఎస్ సభ్యులు కూడా గవర్నర్ గారి మీద దాడి చేశారు, ఇప్పుడు చేస్తే తప్పేంటని అన్నారు. గతంలో అది ఆంధ్రప్రదేశ్ శాసనసభ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రం విడిపోవాలని చాలా ఉధృతంగా యావత్ తెలంగాణ సమాజం పాత్ర వహించినప్పుడు అనేక పతాకస్థాయి సంఘటనలు జరిగినటువంటి సందర్భంలో శాసనసభలో ఢిల్లీ నుంచి ఈ సభలో చర్చ కోసం పంపిన బిల్లును చర్చించే సమయంలో కొన్ని సంఘటనలు చోటు చేసుకున్నాయి. దానికి, దీనికి సంబంధమేంటి? ఆరోజు తెలంగాణ పదం ఎత్తితేనే గొంతులు నొక్కేసిన సందర్భాలున్నాయి. తెలంగాణ మాట మాట్లాడొద్దని చెప్పిన సందర్భంలో అలాంటి ఉద్వేగాలొచ్చాయి.

చాలా సంవత్సరాల నుంచి ఈ సభలో సభ్యులుగా ఉన్నవారు కూడా గవర్నర్ గారు ప్రసంగించేటప్పుడు వెనకనుంచి చాలా అసంబద్ధంగా కేకలు పెట్టడం, రన్నింగ్ కామెంట్రీ చేయడం సంస్కారమా అని అడుగుతున్నాను. సభలో అరిచినంత మాత్రాన ప్రజలలో మంచిపేరు వస్తుందని అనుకోవడం కరెక్ట్ కాదు. నేను కూడా ప్రజా జీవితంలో నలభై సంవత్సరాల నుంచి ఉన్నాను. నేను పదిహేను సంవత్సరాలపాటు సుదీర్ఘంగా ప్రజాస్వామ్యయుతంగా, శాంతియుతంగా ఒక ఉద్యమం నడిపించి దాని ఫలితాన్ని సాధించిన వ్యక్తిగా నేను చెబుతున్నాను తప్పు బాధ్యతారాహిత్యంగా చెప్పడం లేదు. ఏ సందర్భంలో పడితే ఆ సందర్భంలో పిల్లికూతలు, అరుపులు పెట్టడం సంస్కారం అనిపిస్తుందా?

ఇక ప్రభుత్వోద్యోగాలకు సంబంధించి ముఖ్యమంత్రిగా నేను రెండు, మూడు అనుభవాలను చెబుతాను. మనం ప్రజాప్రతినిధులం కాబట్టి మనమీద ఎక్కువ బాధ్యత ఉన్నందున తప్పనిసరిగా రియలైజ్ కావాలి. ఒక సందర్భంలో ఒక మిత్రుడు నాతో చెప్పిందేమిటంటే "ఏమండీ పార్లమెంటులో గానీ శాసనసభలలో గానీ బడ్జెట్ గురించి ప్రస్తావించినప్పుడు అధికార పార్టీ సభ్యులేమో ఆహా బడ్జెట్, ఓహో బడ్జెట్, దేశంలో దీనికి మించింది లేదని చెబుతారు, ప్రతిపక్ష సభ్యులేమో బడ్జెట్ సప్పగున్నది, హీనంగా ఉన్నదని చెప్పడం సర్వసాధారణమవుతున్నది. అంటే భారతదేశం మొదలైనప్పటి నుంచి ఈరోజు వరకు ప్రవేశపెట్టబడిన బడ్జెట్‌లలో ఏ ఒక్క ప్రభుత్వం కూడా మంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టలేదా అని అన్నారు.

ప్రతిపక్షం అనగానే విమర్శించడమే తరువాయి అనే వైఖరి కరెక్ట్ కాదు. అది ప్రజాస్వామిక పరిపూర్ణత అనిపించుకోదు. మెచ్యూరిటీ ఆఫ్ డెమాక్రసీలో మంచిని మంచి అని, చెడును చెడు అని చెప్పే విచక్షణ, విశ్లేషణ కావాలని ప్రజలు ఆశిస్తారు. That is what the society demands. వాస్తవాలు చాలా కఠోరంగా ఉంటాయి. నిన్నటివరకు అధికారపక్షంలో ఉండి తెల్లారేసరికి ప్రతిపక్షంలోకి మారగానే ఆకుపసరు తాగి మొత్తం పవిత్రమైపోయినట్లుగా మాట్లాడితే ఎలా? Everything is in its own limit. దానికొక అంతు కూడా ఉండాలి. రాష్ట్రంలో ఉద్యోగాల గురించి ప్రతిపక్షాలు రచ్చ చేస్తున్నాయి. దాని గురించి మహా, మహా నాయకులు కాంగ్రెస్ పెద్దలు, భారతీయ జనతాపార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ వాళ్లు, ఇంకొక పార్టీ వాళ్లు, ఇక ఎర్రజండా వాళ్లకైతే లెక్కేలేదు రకరకాలుగా విమర్శిస్తున్నారు. నేను ప్రతిపక్షాలను అడిగేదేమిటంటే ఎందుకు యువకులను ప్రేరేపిస్తున్నారు? అధికారం ఎవరికీ శాశ్వతం

కాదు. పార్టీలు వస్తుంటాయి, పోతుంటాయి. Democracy is permanent and Institution is permanent. మన శాసనసభ పర్మినెంట్. గవర్నమెంట్ పర్మినెంట్. కేవలం పార్టీలు మారుతాయి, వ్యక్తులు మారుతారు. కానీ వ్యవస్థ మాత్రం పర్మినెంట్‌గా ఉంటుంది. Only thing is that the system matters. Individuals may not matter. తమరి అనుమతితో I want to place it on record. ఈ రాష్ట్రంలో ఉండే యువకులకు, ప్రజలకు దేశానికి వాస్తవాలు తెలియాలి. మనకున్న 2011 సెన్సెస్ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఒక కోటి మూడు లక్షల కుటుంబాలు ఉన్నట్లుగా మనదగ్గర లెక్కలున్నాయి. 60 సంవత్సరాల పరిపాలన జరిగింది. దాంట్లో తమరు కూడా శాసన సభ్యులుగా ఉన్నారు, నేను కూడా ఉన్నాను, ఈ సభలోని చాలామంది మిత్రులు కూడా ఉన్నారు. గత పాలకులు ఎన్ని లక్షల కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించారు?

2.10 మ.

కొంత మంది రాజకీయ నిరుద్యోగుల కోసం మీ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలంగాణ నిరుద్యోగ యువకులకు నేను మనవి చేస్తున్నాను. రాజకీయ నిరుద్యోగులకు అవసరమైనదేదో ఉండి వారు మీ భుజాల మీద పెట్టి తుపాకిని కాల్చే ప్రయత్నం చేస్తున్నారు. అరవై సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాలెన్ని, వాస్తవాలు ఏమిటి? మొత్తం మన ప్రభుత్వ ఉద్యోగులు మూడు లక్షలు మంది ఉన్నారు. ఒక కోటి మూడు లక్షల కుటుంబాలుండగా కేవలం మూడు లక్షల కుటుంబాలకే ప్రభుత్వ ఉద్యోగాల కల్పన జరిగింది. సాలీనా మూడు నుంచి మూడున్నర శాతం పదవి విరమణ ఉంటుంది. సంవత్సరం మొత్తంలో తొమ్మిది నుంచి పది వేల మంది ఉద్యోగులు పదవి విరమణ పొందుతారు.

నిరుద్యోగులపైన అత్యంత ప్రేమాదరాలు కనబరిచే ఈ పార్టీలు, నలభై సంవత్సరాల పాటు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం కోటి కుటుంబాలకు ప్రభుత్వోద్యోగాలు ఇవ్వలేదు కేవలం మూడు లక్షల కుటుంబాలకే ఉద్యోగాలు ఇచ్చారు. ఇది వాస్తవం కాదా. అధ్యక్షా, తెలంగాణ ఉద్యమంలో మీరూ భాగస్వాములే. ఆంధ్ర ప్రాంతం వాళ్లు రకరకాల కారణాల వల్ల మన తెలంగాణ ఉద్యోగాలు కొల్లగొట్టారని, ముల్కీ నిబంధనలు ఉల్లంఘించారని, మన రాష్ట్రం మనకు వస్తే తప్పకుండా చాలా వరకు ఉద్యోగాలు ఖాళీ అవుతాయని, వాళ్లు భర్తీ చేయకుండా ఉంచిన ఉద్యోగాలను చక్కగా చేద్దామని, ఇంచుమించు ఒక లక్ష ఉద్యోగాల వరకు మనకు దొరుకుతాయని అనేక వేదికల ద్వారా చెప్పాము. అదే విధంగా మిత్రులు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే, వి. శ్రీనివాస్ గౌడ్ గారు గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షుడిగా ఉండి ఉద్యమాల్లో ఉధృతంగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం గనుక వస్తే లక్షమంది తెలంగాణ యువతకు ఉద్యోగాలు వస్తాయని అనేకవేదికల వారు మరియు అందరం కూడా ద్వారా చెప్పాము. Yes, as a Chief Minister నేను కమిట్ చేశాను, బయట చెప్పాను, సభలో చెప్పాను. ఈ ఐదు సంవత్సరాల కాలంలో అనగా 2014వ సంవత్సరం నుంచి 2019వ సంవత్సరం వరకు ఒక లక్ష ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తామని చెప్పిన విధంగానే కల్పించి తీరుతాము.

ప్రభుత్వం ఇంత స్పష్టంగా చెబుతోంది. గత పది సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మీరిచ్చిన ప్రభుత్వ ఉద్యోగాలు ఇరవై నాలుగు వేలు దాటలేదు, లక్షమందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని ఈ విధంగా చెబుతుంటే, గవర్నరు గారు వారి ప్రసంగంలో వారు మాట్లాడుతుంటే, దానిని కూడా అపహాస్యం చేసి మాట్లాడుతున్నారు. ఇది సంస్కారమా, ఇది ప్రజాస్వామ్యమా, ఇది ఏవిధంగా ప్రజాస్వామ్యం అవుతుందనే విషయాన్ని ప్రజలు ఆలోచించాలి. ఈ రకమైన విషయాలతో మేమేదో చేసేస్తామని, ఏదో జరుగుతుందని అనుకుంటే కాదు ఓపిక కావాలి. అధ్యక్ష, గవర్నరు గారు చేసిన ప్రసంగంలో ఒకవాక్యం కానీ, అత్యుక్తి, అతిశయోక్తి, అబద్దం కానీ ఉంటే ఐదు నిమిషాల్లో నా పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేస్తున్నాను, కేవలం ఐదు నిమిషాల్లోనే రాజీనామ చేస్తాను. గవర్నరు గారి ప్రసంగం ద్వారా అబద్ధాలు చెప్పాల్సిన ఖర్మ ఈ ప్రభుత్వానికి ఏమి పట్టిందని అడుగుతున్నాను, ఎందుకు చెప్పాలి, ఏమి ఆశించి చెప్పాలి, ఎందు కోసం ప్రభుత్వం అబద్దాలు చెప్పాలి. వాస్తవాలనెందుకు దాచి పెట్టాలి. మేము వాస్తవాలను దాచిపెట్టడం లేదు. మాకు అబద్దాలు చెప్పాల్సిన అవసరం లేదని స్పష్టంగా చెబుతున్నాను. స్వయంగా నేను గవర్నరు గారి ప్రసంగాన్ని రాయించగ మా క్యాబినెట్ దీనిని ఆమోదించింది. అబద్దాలు చెప్పాల్సిన ఖర్మ ఏమి, మాకు అబద్దాలు చెప్పాల్సిన అవసరం ఏముంది, వాస్తవాలను ఉన్నవి ఉన్నట్లుగా చెప్పే మన మార్గం ఇది, మన పథం ఇది, మనం ఈ విధంగా ముందుకు పోదామని చెబుతారు, దీనిలో ఒక్క మాట కూడా అత్యుక్తి లేదు, అతిశయోక్తి లేదు, కన్సెప్చ్యువల్‌స్పీచ్ ఉంటుంది. గవర్నరు గారి ప్రసంగం broad understanding of the government, రేపు ఆర్థిక మంత్రి రాజేందర్ గారు ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో వారు పద్దులు, మంచి, చెడు, అభివృద్ధి, సంక్షేమం పూర్తి వివరాలు సమ్మిళితంగా ఉంటాయి.

ఈ సంవత్సరం యొక్క ప్రణాళికను వారు బడ్జెట్ రూపంలో ప్రవేశ పెడుతారు. బిసిల కొరకు, మహిళల కోసం, ఎస్సీల కోసం,

ఎవరికోసం ఏ కార్యక్రమాలు చేపడుతున్నామనే వివరాలను, ఏ శాఖ ఏవిధంగా ఉందనే విషయాన్ని వారు సమీక్ష చేస్తారు, దానిలో సమగ్రంగా వివరాలన్నీ వస్తాయి, వారి ప్రతిపాదనలను కూడా సభ ముందు ఉంచుతారు. సభ బడ్జెట్‌ని గ్రాంట్ చేస్తుంది. మేము చెప్పినట్లే నడవాలి, మేము చెప్పినట్లు నడిస్తేనే ప్రజాస్వామ్యం అనే విధానాన్ని మేము అనుమతించ దల్చుకోలేదు. ముగ్గురు ఎమ్మెల్యేలపార్టీ మీది, మేమే మొత్తం డిక్టేట్ చేస్తామంటే, ఇవతలి వైపు మా మిత్ర పక్షాలని కలుపుకొని 99 మంది ఉన్నాము. ఈ 99 మందిది సభ కాదు కానీ మీ ముగ్గురే సభనా, అదేమి ప్రజాస్వామ్యం అధ్యక్షా, ప్రజాస్వామ్యం అంటే మెజారిటీ, ఆ విధంగా ఎట్టి పరిస్థితుల్లో అరాచక పరిస్థితులను, సభను తప్పు దోవ పట్టించే పద్ధతి, సభను అపహాస్యం చేసే పద్ధతిని మేము సహించడానికి సిద్ధంగా లేమని స్పష్టంగా తెలియజేస్తున్నాను. వారు మేము చెప్పేదే ప్రజాస్వామ్యం, మేము చెప్పినట్టే జరగాలంటే జరగదు, అదే విధంగా మేము చెప్పేది కూడా జరగదు, విలువలకు, శాసనసభ నిబంధనలకు లోబడి సభ జరుగుతుంది. తప్పకుండా ఆ విధంగా ముందుకు పోదాము. ఎలక్షన్స్ సమీపిస్తున్న కొద్దీ ఇంకా అతి చేస్తారు. గవర్నరు గారి స్పీచ్ ప్రతులు చించి విసిరేయడం, ఫైనాన్స్ మినిస్టర్ గారు చదివితే ఆ ప్రతులను చించి విసిరేయడాన్ని మనం గతంలో చూశాము. ఇది చర్చా వేదిక.

అధ్యక్షా, తమరే ప్రత్యక్ష సాక్షి. గత సమావేశాల సందర్భంగా తమరి ఛేంబర్‌లోనే బి.ఎ.సి సమావేశం జరిగితే, సభా నాయకుడిగా, రాష్ట్రముఖ్యమంత్రిగా కుండ బద్దలు కొట్టినట్లుగా రెండు విషయాలను చెప్పాను. సభను ఎన్ని రోజులైనా జరుపుకోవడానికి మాకు అభ్యంతరం లేదని చెప్పి ఆ విధంగా సభ జరిపించి రికార్డు సృష్టించాము. గతంలో శీతాకాల సమావేశాలెన్నడు అన్ని రోజులు జరగలేదు. ఆవిధంగా జరిపించి చూపించాము. అదే విధంగా ఏ అంశమైనా సరే, మీరు ప్రస్తావించండి, కాల్ అటెన్షన్, ప్రశ్న రూపంలోనా, లఘుచర్చ, మీరు ఏ రూపంలో అంటే ఆ రూపంలో ఏ అంశం అంటే ఆ అంశం పై చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పినప్పుడు మరల గొడవెందుకు అధ్యక్షా, ఈ సభ ఉండేది అరుపుల, పెడబొబ్బల కోసం కాదు కదా, సభ ఉండేది అర్థవంతమైన చర్చ జరగడానికి, చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పుడు, అపరిమిత సమయం పాటు కూర్చుందామని ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసినప్పుడు, ఆ అరుపులు, పెడబొబ్బలు, కాగితాల చించి వేయడమెందుకు, ఏ అవసరాన్ని, ఏ ఉద్దేశాన్ని లక్షించి, ఏ ప్రజాస్వామ్య ప్రయోజనాన్ని ఆశించి, ఈ అరుపులు అరుస్తున్నట్లు, సభ హుందాతనాన్ని దిగజార్చే ప్రయత్నమెందుకు చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో సభ ఔన్నత్యాన్ని కాపాడుతాము, ఏ పరిస్థితుల్లో ఒకరిద్దరి చిలిపి చేష్టల వల్ల సభ హుందాతనాన్ని దెబ్బ తీయనీయము, ఆ విధంగానే ముందుకు పోతాము. ఒకవేళ మేము చేసేది తప్పైతే ఇది ప్రజాస్వామ్యం కాబట్టి ప్రజలు మమ్మల్ని శిక్షిస్తారు. అలా ప్రవర్తించే వారిది తప్పైతే ప్రజలు వారిని శిక్షిస్తారు. this is democracy, ultimately people’s court is biggest court, ఆ కారణం చేతనే నేను ఇంత సమయం తీసుకొని ఆ విషయాలను చెప్పాను.

సభ విలువలను కాపాడే విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడము. సభా ఔన్నత్యాన్ని కాపాడే విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడము. తెలంగాణ కొత్త రాష్ట్రం సత్‌సంప్రదాయాన్ని నెలకొల్పాలి. ఈ శాసన సభ ఉన్నత విలువలతో నడవాలని మేము కోరుకుంటున్నాము. ఆ విషయంలో మేము రాజీ పడమని మరొకసారి మనవి చేస్తున్నాను. ఇదే సభలో అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు, మన రాష్ట్రం వచ్చిన మొదటి ఆరు నెలల్లో కూడా విద్యుచ్ఛక్తి విషయమై మాట్లాడితే అరుపులు, పెడబొబ్బలు, ఎక్కాలు, దీపాలు, కందినలు, ఎండిపోయిన వరి కంకులు తీసుకురావడం, అవే సీన్లు చూశాము. మొదటి సారి కరెంటు విషయంలో మంచి వాతావరణంలో మంచి జరుగుతుందని యావన్మంది ప్రజలు అనుకోవడం, స్వయంగా గవర్నరు గారి దానిని సమీక్షించి చెప్పడం, **నా** రాజకీయ జీవితంలో నిన్న మొదటి సారి చూశాను. పూర్తి స్థాయి అవగాహనతో, వాస్తవాలనే తీసుకొని, చాలా విశేష అనుభవం ఉన్నటువంటి అధికారుల చేతిలో విద్యుత్ సంస్థలను పెట్టాము. గత నలుబది సంవత్సరాలుగా విద్యుత్ సంస్థలో పనిచేసిన, చాలా విశేష అనుభవం కలిగిన వ్యక్తిని, విద్యుత్ బోర్డు ఉండే రోజుల్లో ఫైనాన్షియల్ అడ్వైజర్‌గా పనిచేసిన ప్రభాకర్ రావు గారిని విద్యుత్ సంస్థలో నియమించాము.

**2.20 మ.** ఎస్.పి.డి.సి.ఎల్, ఎం.పి.డి.సి.ఎల్ ఛైర్మన్లుగా మెరిటోరియస్‌గా ఉన్న వాళ్లను నియమించాము. మా ఇష్టానుసారం నియమించలేదు. ఎవరు ఉత్తమమైన సేవలు అందించగలరో వాళ్లను పెట్టి, వాళ్లకు మేము ఒకటే చెప్పాము. మీకు ఏ అధికారాలు కావాలో తీసుకోండి. విద్యుత్ బాధల నుంచి ప్రజలు విముక్తి కావాలని చెప్పాము. అధికారులను నమ్మి వాళ్లకు ఈ పనిని అప్పజెప్పినందుకు షార్ట్ పీరియడ్‌లోనే అద్భుతమైన ఫలితాన్ని సాధించాము. విద్యుత్ సంస్థలో పని చేస్తున్న జెన్‌కో ఛైర్మన్‌గారికి,

ట్రాన్స్‌కో ఛైర్మన్‌గారికి, చీఫ్ ఇంజనీర్ నుంచి చివరి ఉద్యోగి వరకు ప్రతి ఒక్కరికి నేను నా రెండు చేతులు జోడించి ప్రజల పక్షాన నమస్కారాలు, అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ రోజు రాష్ట్రానికి పెద్దపెద్ద ఐ.టి. కంపెనీలు వస్తున్నాయి. పరిశ్రమలు లైన్ కడుతున్నాయి. ఈ విద్యుచ్ఛక్తి సంస్థల వాళ్లు ఇచ్చిన కాన్ఫిడెన్స్ వల్లే ఈ రోజు టి.ఎస్.ఐపాస్ గొప్పగా అమలౌతున్నది.

మేము ఆ రోజు ఢిల్లీలో ఉండగా, ఇందిరాపార్కు దగ్గర ఫిక్కీ, సిఐఐ వాళ్లు దర్నా చేశారు. మాకు దయచేసి పవర్ హాలిడేస్ ఎత్తేయండి. వారానికి రెండు, మూడు రోజులు అన్‌టోల్డ్ కోతలు, టోల్డ్ కోతల వల్ల, మేము ఉద్యోగాలు ఇవ్వలేకపోతున్నామన్నారు. ఇక్కడ మాకు చాలా ఇబ్బంది కలుగుతోంది, ఈ రోజు మమ్మల్ని వేరే రాష్ట్రానికి వెళ్లమంటారా, ఏమి చేయాలి అని చెప్పి సమ్మెలు చేశారు. ఆ ఫోటోలు పత్రికల్లో వస్తే మేము చాలా బాధపడ్డాము. ఈ రాష్ట్రానికి ఇంత చెడ్డపేరు వస్తున్నది. ఆ రోజున ముఖ్యమంత్రి గారి ఛాంబర్ వద్దకు ఈటల రాజేందర్‌గారు, హరీష్‌రావుగారు, కొంత మంది మంది ఎం.ఎల్.ఏలు పోయి మాట్లాడితే, ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డిగారు ఎం.ఎల్.ఏల మీద జంప్ చేసుకుంటుపోయాడు. శాసనసభలో కూడా ఎంఎల్ఏలందరిని తొక్కుకుంటూ పోయారు. మేము చెప్పిందేమంటే షోలాపూర్ నుంచి రాయ్‌చూర్‌కు ఒక కారిడార్ వచ్చింది. 15వందల నుంచి రెండు వేల మెగావాట్ల విద్యుత్ దాని ద్వారా సరఫరా అవుతుంది. అందులో స్లాట్ కొనమన్నాము. మొత్తం కొనే ప్రయత్నం తమిళనాడు చేస్తున్నది. మనకు 10వేల మెగావాట్లు విద్యుత్ కొనండని ఆనాటి ముఖ్యమంత్రిగారిని మేము అడిగితే, వారు చాలా ఘోరంగా మాట్లాడారు కానీ, విద్యుత్‌ను కొనలేదు. ఆనాడు ఇదే టిఆర్ఎస్ ఎం.ఎల్.ఏలు కొట్లాడారు కానీ ఈ రోజు గొప్పగా మాట్లాడే కాంగ్రెస్ నాయకులు అదే మంత్రివర్గంలో మంత్రిగా ఉండి ఏమి మాట్లాడలేకపోయారు. కరెంట్ కోతల విషయమ్మై రాజీవ్ రహదారి బంద్‌కు నేను పిలుపునిచ్చినప్పుడు మీరు కూడా భాగస్వాములయ్యారు. 240కిలోమీటర్లు హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు మేమే బంద్ చేశాము. కారణమేమంటే, కరెంట్ రావడం లేదు. రైతులు చనిపోతున్నారు. పంటలు పండడం లేదు. ఇవాళ ఈ పరిస్థితి మెరుగుపడినందుకు ప్రతిపక్షాల వారికి జీర్ణం అవడం లేదు. నేను, జానారెడ్డిగారికి ఈ విధంగా చేస్తామని చెబితే అద్భుతం అన్నారు. ఇవాళవారు ఉంటే బాగుండేది. జానారెడ్డిగారూ, అద్భుతం జరిగిందా? లేదా? అద్భుతం జరిగింది. ఎందుకంటే మేము అధికారులను నమ్మి, వాళ్లకు అధికారాలు ఇచ్చాము. మేము మధ్యలో అడ్డురామని చెప్పాము. తద్వారా వాళ్లు మంచిగా పని చేస్తున్నారు.

ఒక అయిదారేళ్ల క్రింద ఉమ్మడి రాష్ట్రంలో 23జిల్లాలకు గానూ, 9000మెగా వాట్ల వరకు పీక్‌లోడ్‌లో విద్యుత్ వినియోగం జరిగేది. తెలంగాణలో మూడు రోజుల క్రితం పీక్ లోడ్ వచ్చి 9300మెగావాట్లు. Still we have to supply. అయ్యా రూ.10లు పోతేపోతుంది కానీ, ఇంకో వెయ్యి మెగా వాట్ల విద్యుత్ సరఫరా చేయడానికి సిద్ధమువ్వండని నేను జెన్‌కో అధికారులకు చెబితే, ఈరోజు తెలంగాణ విద్యుత్ సంస్థలు పదివేల మెగావాట్ల పీక్‌లోడ్‌కు కూడా సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ పారిశ్రామికవేత్తలు, తెలంగాణ రైతన్నలు మీరు కంటి నిండ నిద్రపోవచ్చు. ఏమి రంధి లేదు. ఎన్ని ప్రయత్నాలు చేసైనా క్వాలిటీ పవర్ సప్లై చేస్తామని ప్రజలకు నేను హామీ ఇస్తున్నాను.

ఖాద్రిగారు ఓల్డ్ సిటీలో కొంత ఇబ్బంది జరుగుతోందని చెప్పారు. ట్రాన్స్‌ఫార్మర్స్ నిమిత్తం షెడ్ కావాలని చెప్పారు. వంద శాతం

قادری صاحب! میں آپ کو امید دلاتا ہوں کہ اگر کہیں کوئی technical problem ہے تو پانچ منٹ کے لئے چار مینار ڈویژن پر برقی منقطع کی گئی، اس سے زیادہ نہیں۔ عثمان گنج کے بارے میں آپ کہہ رہے تھے کہ وہاں breakdown ہے، وہاں breakdown نہیں ہے۔ اور کہیں repair کرنا پڑتا ہے تو کبھی کبھی ایل سی لیتے ہیں، آپ لوگ جانتے ہیں۔ اس کے سوا تکلیف دینے کا حکومت کا کوئی منشاء نہیں ہے۔ بالکل آپ جس طرح چاہ رہے تھے، اسی طرح وہاں پاور سپلائی کریں گے۔ آپ نے حکومت کی تعریف بھی کی۔ میں آپ کا شکریہ ادا کرتا ہوں۔ اور آپ نے وہاں پر ٹرانسفارمر ریپیر شیڈ قائم کرنے کے بارے میں مطالبہ کیا۔ بالکل میں آپ سے وعدہ کرتا ہوں اور یقین دلاتا ہوں کہ جلد سے جلد ٹرانسفارمر ریپیر شیڈ وہاں پر قائم کیا جائے گا۔ اور جو سب اسٹیشنس وہاں بنانے ہیں، ان سب اسٹیشنوں پر میں خود غور کرتا ہوں اور جلد سے جلد وہ سب اسٹیشنس بھی بنائے جائیں گے۔

ఈ విధంగా చిన్నచిన్న టెక్నికల్ సమస్యలు ఉంటే సరిచేస్తాము. గతంలో మేము చాలా బాధపడే వాళ్లము, ఈరోజు ఆ పరిస్థితి లేదని ఖాద్రిగారే చెప్పారు. వారికి నేను ధన్యవాదాలు చెబుతున్నాను.

جناب سید احمد پاشاہ قادری (Janab Syed Ahmed Pasha Quadri): اسپیکر صاحب! میں آپ کے ذریعہ وزیر اعلیٰ کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ میں نے پاور کا جو مسئلہ رکھا تھا، آپ اپنے کسی آدمی کے ذریعہ معلوم کروائیے۔ پانی اور پاور، ان دو چیزوں کے بارے میں آپ مطمئن ہو جائیے، کسی کے ذریعہ انکوائری کیجئے۔ میں نے جتنی باتیں بتائی ہیں، لوگ بے حد مشکل اور تکلیف میں ہیں۔ یہ ایک چیز ہے۔ دوسری چیز، یہ جو فٹ پاتھ والوں کو جیل کو بھیج رہے ہیں، یہ سلسلہ بھی ختم ہونا چاہئے۔ میں یہی دو باتیں کہنا چاہتا ہوں۔

جناب کے چندر شیکھر راؤ (Janab K.Chandrashekar Rao): بالکل صاحب! میں غور کروں گا اور ٹھیک پانچ سو کا مکان بار کرنے والوں کو ... inhuman ہے ... صاحب سے ... صاحب بالکل اس پر توجہ دیں گے ... کریں گے۔ ہم ... گے۔ ... ہوگا۔

గతంలో ఇదే కాంగ్రెస్ పార్టీ హయాంలో వారానికి రెండు రోజులు పవర్ హాలిడే ఉండేది. ఇప్పుడు ప్రతిరోజు ఎనర్జీ డే. ఇది ప్రజల అనుభవంలో ఉన్న మాట. ప్రతిపక్షనాయకులకు కూడా అనుభవంలో ఉన్న మాట. రాజకీయ అవినీతికి సంబంధించి నిన్న గవర్నర్‌గారు ప్రసంగిస్తుంటే ఎవరైతే సస్పెండ్ కాబడ్డారో వాళ్లు అరుస్తున్నారు. వంద శాతం నేను ఛాలెంజ్ చేసి చెప్పగలను. ప్రధానమంత్రిగారు, భారతదేశంలో చాలా రాష్ట్రాలు వారు మాట్లాడుకున్నారు. పొలిటికల్ కరప్షన్ అతి తక్కువగా ఉన్న రాష్ట్రం ఏదైనా ఉందంటే ఈ రోజు తెలంగాణ రాష్ట్రమని చెబుతున్నారు. మనల్ని చాలా మంది కనిపెడుతుంటారు. అది మన ఆత్మకు తెలుసు. మేము కరప్షన్‌ను తీసివేసుకున్నాము.

నేను మా గౌరవ శాసనసభ్యులకు ధన్యవాదాలు చెబుతున్నాను. పేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేసే విషయాన్ని అధికారుల బృందానికి అప్పగించి, ఒకవేళ వాళ్లు తప్పు చేస్తే వాళ్లను శిక్షిస్తామని చెప్పగా అందుకు, మా శాసనసభ్యులు ఒప్పుకున్నారు. ఈ విషయంపై నేను శిరస్సు వంచి వాళ్లకు నమస్కారాలు చెబుతున్నాను. నాలుగువేల మంది అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, వర్కర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెబితే గతంలో ఇదే కాంగ్రెస్ హయంలో శాసనసభ్యులు డబ్బులు వసూలు చేసి అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చారు. నేను చెప్పే మాట తప్పు అయితే ఆ అంగన్‌వాడీ వర్కర్లు ఈ రోజు వింటూ ఉన్నారు. గ్రామాల్లో ప్రజలు కూడా నేను మాట్లాడేది వింటూ ఉన్నారు. ఇదే శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ హయాంలో లక్షలల్లో డబ్బులు తీసుకొని వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చారు. నాలుగువేల పైచిలుకు ఖాళీలు ఉన్నాయంటే తెలంగాణ ప్రభుత్వం వెంటనే కలెక్టర్ అధ్వర్యంలో ముగ్గురు అధికారులతో కమిటి వేసి రిక్రూట్ చేయమని చెప్పింది. నిన్నగాక మొన్ననే ఆదేశాలు ఇచ్చాము. మేము మధ్యలో పోదలచుకోలేదు. మేము అనేక విషయాల్లో హుందాగా ప్రవర్తిస్తున్నాము.

గతంలో ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎం.పి ల్యాడ్స్, ఎం.ఎల్.ఎ. ల్యాడ్స్ ఇస్తే, ఎం.ఎల్.ఎలకు 50శాతం, డిస్ట్రిక్ మినిస్టర్ 50శాతం కేటాయించేవారు. ప్రతిపక్ష ఎంఎల్‌ఎలను సతాయించేవారు. ఇళ్లు మంజూరు చేసే విషయంలో కూడా 50శాతం డిస్ట్రిక్ మినిస్టర్, 50శాతం ఎం.ఎల్.ఏలకు అధికారం ఇచ్చేవారు. కానీ, మేము ఆ విధంగా చేయలేదు. శాసనసభ్యుడు అంటే ప్రతిపక్షమైనా, ఏ పక్షమైన గౌరవమే. శాసనసభ్యుడికి ఉండాల్సిన గౌరవం ఉండాలని, నియోజకవర్గ అభివృద్ధి ఫండ్‌గా మూడు కోట్ల రూపాయలను పూర్తిగా ఎంఎల్‌ఎలకే ఇచ్చాము. ఈ విషయంలో మేము ఎలాంటి ఆంక్షలు పెట్టలేదు. ఇంత ఫేర్‌గా ప్రభుత్వం ఉన్నప్పటికీ, వారు ఈ విధంగా మాట్లాడుతున్నారు.

**2.30 మ.** ప్రజల్లో సిస్టమ్ కోల్పోయేలా ప్రవర్తిస్తే that will burn everybody's spirit. Let us not forget. ప్రజాస్వామ్య ప్రక్రియలో పని చేస్తామనుకున్న ప్రతి వాళ్లకు కూడా అది ప్రమాదమే. అధికారంలో ఎవరూ శాశ్వతం కాదు. కాకతీయ రాజులు కట్టించిన చెరువులకు సమైఖ్య రాష్ట్రంలో నష్టం జరిగింది. మంచి చేపలు దొరికేవి. కాని, ఇప్పుడు మత్స్య పరిశ్రమ పోయింది. చెట్లు ఎండిపోతున్నాయి, పశుగ్రాసం తగ్గిపోతుంది, అనేక మల్టిఫుల్ బెనిఫిట్స్ ఉన్నటువంటి ఇన్‌పుట్ అని దానిని రివైజ్ చేయాలనే ఉద్దేశంతో మిషన్ మోడ్‌లో చేద్దామని అన్నం పెట్టిన కాకతీయ రెడ్డి రాజుల పేరు పెడితే బాగుంటుందని మిషన్ కాకతీయ అని పేరు పెట్టాము. మిషన్ కాకతీయను కమీషన్ కాకతీయ అని, మిషన్ భగీరథను కమీషన్ భగీంథ అని అంటున్నారు. ఏ పని చేసినా దానిని అవినీతి అని ప్రతిపక్షాలు అంటున్నాయి. ప్రతిపక్షం అంటే అదేనా? ఆరోపణ చేసినప్పుడు ఒక్కదానినైనా ఋజువు చేయాలి కదా. మేము అంటూనే ఉంటాము, మీరు వింటూనే ఉండండంటే మేము వినదలచుకోలేదు. ఆరోపణ చేయవచ్చు కాని దానిని ఋజువు చేయాలి. Prove or perish అనే చట్టాన్ని వంద శాతం తప్పకుండా తీసుకువస్తాము. పిచ్చి ఆరోపణలు చేస్తే తప్పకుండా న్యాయపరమైన చర్యలు తీవ్రంగా తీసుకుంటాము. మేము నిజాయితీగా పని చేస్తున్నామని ధైర్యంగా ఛాతి మీద చెయ్యి వేసుకుని చెప్పగలను. వంద శాతం ట్రాన్స్‌పెరెంట్‌గా పని చేస్తున్నాము. ఎక్కడా కూడా రాజకీయ అవినీతికి తావివ్వడం లేదు. కాబట్టి ప్రతిపక్షాలు చేసే ఆరోపణలు ఎంత వరకు హుందాతనమో ఆలోచించుకోవాలి. డిప్యూటి స్పీకరుగా ఉండి, నాకు ఉన్న ఇద్దరు పిల్లలు అమెరికాలో సెటిల్ అయిపోయిన సమయంలో నేను చాలా సంతోషంగా ఉండొచ్చు. అటువంటి సమయంలో తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టి, 15 సంవత్సరాలు హోరాహోరీ పోరాటం చేసి ఒక దశలో నా ప్రాణం మీదకు తెచ్చుకునే పరిస్థితి వరకు వెళ్లి సాధించుకున్న తెలంగాణకు నేను అన్యాయం జరగనిస్తానా? 6 నుండి 7 నెలలు ఒక్కొక్క రోజు రాత్రి మూడు గంటల వరకు ఇంజనీర్లతో, సాంకేతిక నిపుణులతో కలిసి ప్రాజెక్టులు

రీ–డిజైన్ చేసిన కారణం తెలంగాణకు లాభం జరగాలని, తెలంగాణ గడ్డ మీదికి నీళ్లు రావాలని చేశాము. కానీ, లంచాల కోసం రీ–డిజైన్ చేశామని ఆరోపణలు చేస్తున్నారు. మరి మీరు కట్టిన ప్రాజెక్టులన్నీ కూడా అవినీతేనా? ప్రభుత్వం అడుగు తీసి అడుగు వేస్తే అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. ఒక్క ఆరోపణనైనా ఋజువు చేయాలి కదా. ఆ చరిత్ర మీకు ఉంది. మీ ప్రభుత్వంలో అటువంటివి జరిగాయి. "వోక్స్ వ్యాగన్" అనే కంపెనీకి ప్రభుత్వ డబ్బులు రూ.20కోట్లు ఇచ్చిన దందా మీరు చేశారు. మేము చేయలేదు. రెండు రోజులు ఆలస్యమైనా సరే చేస్తున్నాము తప్ప ఆదుర్దాగా చేయడం లేదు. మరొకసారి చెప్తున్నాను, ఈ రాష్ట్రాన్ని పెడ మార్గంలో పెట్టే అధికారం మాకు లేదు. నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర కొత్త ప్రభుత్వంగా మంచి చేయకపోయినా పరవాలేదు కాని తప్పు చేసే అధికారం మాకు లేదు. ఒక దగ్గర మేము తప్పు చేస్తే ఒక జనరేషన్‌కి దెబ్బ తగులుతుంది. కొన్ని దశాబ్దాలు దెబ్బ తింటాయి కాబట్టి, రెండు రోజులు ఆలస్యమైనా పరవాలేదని అనుకుంటున్నాము కాని ఆదుర్దాకు పోయి తప్పు చేయదలుచుకోలేదు. చేయము కూడా. వంద శాతం భగవంతుడు మాకు ఇచ్చిన శక్తి వలన మంచి చేయడానికే సర్వ ప్రయత్నాలు చేస్తున్నాము. అలాగే కొనసాగిస్తాము. స్థూలంగా గతంలో కూడా చెప్పాను, ఇప్పుడు నేను ఎక్కువ సమయం తీసుకోదలుచుకోలేదు. 15నిమిషాల్లో ముగిస్తాను. ఇనీషియల్‌గా రాష్ట్రం ప్రాతిపదిక లేదు. 10నెలల కాలం చాలా వేగంగా గడిచిపోయింది తమరికి తెలుసు. అధికారులు లేరు, ఆర్థిక బాధ్యత లేదు అంతా కన్ఫ్యూజన్‌గా ఉంది. 2015–16 సంవత్సరం పకడ్బందీగా ప్రాతిపదిక ఏర్పడిన సంవత్సరం. 2015 మార్చి నుండి 2016 మార్చి వరకు జరిగిన ప్రయాణంలో మన రాష్ట్రం యొక్క స్థితి ఏమిటి, గతి ఏమిటి మనకు అర్థమైంది. అప్పుడు కూడా నేను తొందర పడలేదు. ఉన్నంతలో సంక్షేమం, ఇరిగేషన్ ఇంకా కొన్ని ఇతర కార్యక్రమాలు చేపట్టి ముందుకు పోతున్నాము. 2015–16 సంవత్సరంలో అర్థమైన విషయాలను బట్టి, 2016–17 ఆర్థిక సంవత్సరంలో రెండు క్వార్టర్ వరకు నేను వేచి ఉన్నాను. మనం పోషిస్తున్నది పాజిటివ్ క్యారెక్టరా లేక నెగెటివ్ క్యారెక్టరా, రాష్ట్రంలో ఎకనామిక్ గ్రోత్ ఏవిధంగా ఉంటుందని చాలా ఎదురు చూశాను. మంచి అడ్మినిస్ట్రేషన్ వలన, సుపరిపాలన వలన, క్వాలిటీ పవర్ సప్లై కావడం వలన, రెవెన్యూ పెరగడం వలన భగవంతుని దయతో 2015–16 సంవత్సరం మీద 2016–17 ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలల్లో మన రాష్ట్ర గ్రోత్ 21శాతం పెరిగి రికార్డ్ బ్రేక్ పర్సంటేజ్ వచ్చింది. నోట్ల రద్దు తరువాత ఢిల్లీకి వెళ్లి నేను ప్రధాన మంత్రి గారితో మాట్లాడినప్పుడు నేను 31 జిల్లాలను ఏర్పాటు చేశాను, బ్రహ్మాండమైన రియల్ ఎస్టేట్ బూమ్ వచ్చింది, అద్భుతమైన గ్రోత్‌తో ముందుకు పోతున్నాననీ నవ్వుకుంటూ అన్నాను.

آپ نے suddenly یہ decision لے کر ہماری ٹانگ توڑ دی۔

ప్రధాన మంత్రి గారు పెద్దగా హహ్హాహ్హా అని నవ్వి గుజరాత్‌లో నేను చేసినప్పుడు 11శాతం దాటలేదు,

21% آیا کیا؟ یہ بہت بڑی بات ہے۔

అని నా భుజం మీద సంతోషంతో తట్టారు. అంత అద్భుతమైన గ్రోత్ రేటును తెలంగాణ రాష్ట్రం సాధించింది. నోట్ల రద్దు కొంత మేరకు దెబ్బ కొట్టింది. భయపడేంత పెద్ద దెబ్బ కొట్టలేదు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌లో రోజుకు 16 నుండి 17 కోట్ల రూపాయలు వచ్చేది 10 నుండి 11 కోట్ల రూపాయలు వస్తోంది. అంటే ఒక రోజుకు 5 నుండి 6 కోట్ల రూపాయలు తగ్గింది. రవాణా రంగంలో 22శాతం తగ్గింది. మిగతా రంగాల్లో యదావిధిగా జరుగుతోంది. ఈరోజు ప్రధాన మంత్రి గారిని బలపరుస్తూ ప్రజలు తీర్పు కూడా చెప్పారు. వారు ఇంకా స్టబ్బర్న్‌గా దేశ ఆర్థిక సౌష్టవం కోసం ప్రయత్నం చేస్తారని ఆశ పడుతున్నాము. వారు మరింత బలంగా ముందుకు పోవాలని కోరుకుంటున్నాను. తద్వారా దేశ మరియు రాష్ట్ర ఆర్థిక స్థాయి పెరగాలి, పేదలకు మంచి జరగాలి. మొట్టమొదటగా కీలక రంగమైన విద్యుత్తు రంగాన్ని సరి దిద్దుకున్నాము. దానిని ఎవరూ రివర్స్ చేయలేరు. అవశేష ఆంధ్ర ప్రదేశ్ మనల్ని అనేక అవస్థలు పెట్టాలని చూసింది. మనకు ఇవ్వాల్సిన వాటా ఇవ్వలేదు. అయినప్పటికీ మనం కాపాడుకున్నాము. తమ ద్వారా, గౌరవ సభ ద్వారా మరో శుభ వార్త ప్రజలకు తెలియజేస్తున్నాను. వార్ధా–మహేశ్వరం డిచ్‌పల్లి మీదుగా వచ్చే లైన్ ఆల్‌మోస్ట్ పూర్తైపోయింది. దానిలో 2000 మెగావాట్ల కారిడార్ బుక్ చేసి పెడుతున్నాము. భారత దేశంలో ఎక్కడి నుండైనా ఎంతైనా విద్యుత్తును కొనుక్కోడానికి ఆస్కారం ఏర్పడే లైన్ పూర్తవుతోంది. మరో మూడు లైన్లు కూడా చాలా వేగంగా పూర్తవుతున్నాయి. ఈ లైన్లన్నీ పూర్తైపోతే మనం కలలు కంటున్న పాలమూరు ఎత్తిపోతల పథకానికి, కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి, దిండి ఎత్తిపోతల పథకానికి, నిజామాబాద్ జిల్లాలో కాబోతున్న ఎత్తిపోతల పథకాలకు మనకు అవసరమైన 10వేల మెగావాట్ల పవర్‌ను భారత దేశంలో ఎక్కడి నుండంటే అక్కడి నుండి కొనుక్కునే అవకాశం రాబోతోంది. బ్రహ్మాండమైన పంటలు పండించుకునే అవకాశం మనకు ఉంది.

2.40 మ. బ్రహ్మాండమైన పంటలు పండించుకొని బ్రతుకుతాము. ఒక్క పంటలే కాదు, విద్యుత్తు విషయంలో కూడా అభివృద్ధిని సాధిస్తూ, పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన పాలసీని తెచ్చుకుందాము. 21 శాతం వరకు ఆర్థిక పెరుగుదలను సాధించాము. దేశానికే ఆదర్శవంతంగా ఉంటూ, సంక్షేమాన్ని అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళుతున్నాము. ఇప్పుడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం కావాలి. 50 నుంచి 52 శాతం వరకు ఉన్న బి.సి. కులాల్లో ఒకటి, రెండు కులాలను మినహాయిస్తే మొత్తం వృత్తులన్నీ బి.సి. కులాలే చేపట్టాయి. మన రాష్ట్రంలో ఉన్న చేనేత, గీత కార్మికులు, విశ్వబ్రాహ్మణులు, క్షవర వృత్తి చేసుకునే నాయీ బ్రాహ్మణులు, రజకులు, వడ్రంగులు మొదలైన వారు మొత్తం 99 శాతం వృత్తులు బి.సి. కులాలుగా పిలవబడుతూ ఎక్కువగా మన రాష్ట్రంలోనే ఉన్నాయి. ఆ వృత్తులన్నీ చాలా దెబ్బ తిన్నాయి. Rural Economy of Telangana should be stirred up for growth. వ్యవసాయానికి కావాల్సిన మొట్టమొదటి ఇన్‌పుట్ నీళ్లు. రైతుకు కులం లేదు. ఎవరి దగ్గర భూమి ఉంటే వారే రైతు. భగవంతుని దయ వల్ల ఈ సంవత్సరం పంటల కాలంగా ఉందని, చీడ పీడలు కూడా చాలా తక్కువగా ఉన్నాయని బయట చెప్పుకుంటున్నారు. మార్కెటింగ్ శాఖ మంత్రి గారు కూడా చెబుతున్నారు. నాకు చాలా సంతోషంగా ఉంది. వర్షాకాలంలో అద్భుతమైన పంటలు పండాయి. ఈ రబీ కాలంలో యాసంగి పంటలు భూమికి భారమయ్యేంత పంటలు పండుతున్నాయని చెబుతున్నారు. రైతులు కూడా సంతోషంగా ఉన్నారు. కందులు ఎప్పుడూ 8, 9 క్వింటాళ్లు పండేవి, ఈసారి 16, 18 క్వింటాళ్లు కూడా పండించిన రైతాంగము ఉంది. రెండో పంట కూడా అద్భుతంగా పండ బోతోంది. అక్కడక్కడ వడగళ్లు, ఈదురు గాలులు వచ్చి పంట దెబ్బ తిన్న రైతాంగాన్ని తప్పకుండా ఆదుకుంటాము. ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇస్తాము. మిగిలిన వారికి కూడా కావాల్సినంత కరెంటును సప్లై చేస్తాము. పంటలు బ్రహ్మాండంగా వస్తాయి. నీరు అనే వనరు రావడం ద్వారా గ్రామీణ రైతాంగము యొక్క ఆర్థిక వ్యవస్థ పటిష్టము అవుతోంది.

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతాన్ని ఒక ప్రయోగశాలలాగా ఉపయోగించుకునే వారు. దేన్ని కూడా వారు పరిగణనలోకి తీసుకోలేదు. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ఉన్నప్పుడు మన దేవుడు దేవుడే కాదు, మన నది నది కాదు. మన నదిలో పుష్కరాలు కూడా రాకపోయేవి. విజయవాడకు మాత్రం పుష్కరాలు జరిగేవి. మన పుష్కరాలు మన పుష్కరాలు కాదు. మన మనుషులు మనుషులు కాదు. మన వృత్తులు వృత్తులు కాదు. వారు దేన్నీ గుర్తించ లేదు. తెలంగాణలో ఉండే శక్తి, లభించే వనరులను ప్రాంతీయ పక్షపాత వైఖరి వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పరిగణనలోకి తీసుకోలేదు. ఈరోజు మన ఆర్థిక సౌష్టవం తెలిసిన తరువాత, కలెక్టర్లకు, కార్యదర్శులకు, అధికారులకు, క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి చెప్పడం జరిగింది. జిల్లాలు చేసుకున్న తరువాత, "Know your District. Plan your District" అని చెప్పాము. "Map Your local resources." మీ యొక్క స్థానిక వనరులను కొలవండి అని కూడా చెప్పాము. ఇనిషియల్‌గా అధికారులకు అర్థం కాలేదు. రిసోర్సస్, హెచ్.ఆర్., హెచ్.ఆర్.డి., హ్యూమన్ రిసోర్సస్ అనగానే అదేదో ఇంగ్లీషులో మాట్లాడారని, కంప్యూటర్లలో ఉంటుందని, వాళ్లు ఎక్కడో హైటెక్ సిటీలో ఉంటారేమో, మాకు సంబంధం లేదని అనుకుంటే, వారిని పిలిచి వివరాలు చెప్పాము. లోకల్ రిసోర్సస్ అంటే తెలంగాణలో ఈ రోజు ఉన్న పరిస్థితులు. సమైక్య రాష్ట్రం మనకు ప్రసాదించిన వరము దుష్ట పరిపాలన.

హైదరాబాద్ నగరంతో మొదలుకొని సింగరేణి, అనేక అర్బన్ ప్రాంతాలు తెలంగాణలో 600 లారీల గొర్రెలను ప్రతి రోజూ దిగుమతి చేసుకుంటున్నాయి. రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక మొదలైన ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. ఇక్కడ రిసోర్సస్ లేదా అంటే ఉంది. మనుషులు లేరా అంటే ఉన్నారు. తెలంగాణలో ఉన్న యాదవులు 25 నుంచి 30 లక్షల వరకు ఉన్నారు. ఆ యాదవులు మన తెలంగాణ జాతి రత్నాలు, తెలంగాణ కలిగి ఉన్న గొప్ప సంపద వారు. గొర్రెల పెంపకం అనేది వారికి వెన్నతో పెట్టిన విద్య. వారికి వారసత్వంగా వచ్చిన విద్య. తెలంగాణలో ఒక పద్ధతి ఉంటుంది. ఇంట్లో ఆడ పిల్లలు పుడితే వ్యవసాయదారుడు 10 గొర్రెలు కొని యాదవులకు బాడుగకు ఇస్తాడు. ఆ అమ్మాయి పెళ్లీడుకు వచ్చే వరకు అవి 30, 40 గొర్రెలైతే కార్యం వెళ్లిపోతుందని బాడుగకు ఇస్తాడు. తెలంగాణ రైతాంగంలో అది ఒక అలవాటు. ఆ రైతు వెళ్లి నా గొర్రెను చూపించుమంటే, గొర్రెల కాపరి మూడు వందల గొర్రెల్లో నుంచి ఆ రైతు గొర్రెను తెచ్చి చూపిస్తాడు. అది ఆయనే గుర్తు పడతాడు. ఇంకొకరికి సాధ్యం కాదు. అలాంటి గొప్ప విద్య ఆయనకు అబ్బింది. ఒక ఐ.ఎ.ఎస్. లేదా ఐ.పి.ఎస్. ఆఫీసర్‌నో ఆ పని చేయమంటే చేయలేరు. చూడడానికి గొర్రెల కాపరి గొంగళి కప్పుకొని ఉంటాడు. గొర్రెలు రెండు సంవత్సరాల్లో మూడు సార్లు ఈనుతాయి. అలా ఈనినప్పుడు కొన్ని తల్లి గొర్రెలు అనారోగ్యం పాలై పుట్టిన బిడ్డకు పాలు ఇవ్వలేక పోతాయి. అది ఆ గొర్రెల కాపరి మాత్రమే గుర్తు పడతాడు, ఇంకొకరి వల్ల కాదు. ఆరోగ్యంగా ఉండే

గొర్రె దగ్గరకు పుట్టిన పిల్లలను తీసుకు వెళ్లి పాలు త్రాగిస్తాడు. అంత గొప్పగా గొర్రెను పెంచుతాడు. వారికి ఆ నైపుణ్యం ఉంది. అది తెలంగాణ రాష్ట్రానికి ఉన్న గ్రేటెస్ట్ హ్యూమన్ రిసోర్సెస్. మీట్ ఎక్స్‌పోర్ట్ విషయానికి వస్తే, తెలంగాణలో 30 లక్షల మంది యాదవుల జనాభాను పెట్టుకొని 600 లారీల గొర్రెలను దిగుమతి చేసుకుంటున్నామంటే, సిగ్గు చేటు. దానికి ప్రభుత్వం పటిష్టమైన నిర్ణయం తీసుకుంది, రేపు ఆర్థిక శాఖ మంత్రి గారు బడ్జెట్‌లో ప్రకటిస్తారు. 4 లక్షల కుటుంబాలకు 4 లక్షల గొర్రెల యూనిట్లను 75 శాతం సబ్సిడీతో ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. (సభలో చప్పట్లు మ్రోగాయి.) దాన్ని ఆచరణలోకి తీసుకు రాబోతున్నాము. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయమంటే ముఖ్యమంత్రి గొర్రెలు, చేపల గురించి మాట్లాడతాడని అంటారు. గొర్రెలు, చేపలు అభివృద్ధి లాగా కనిపించడం లేదా? ఆ గొల్ల వాళ్లు మీకు మనుషుల్లాగా కనిపించడం లేదా?

రాష్ట్రంలో ఇప్పుడు రెండు లెక్కలు ఉన్నాయి. సకుటుంబ సర్వే ప్రకారం లెక్కలు తీసుకుంటున్నాము. డిపార్ట్‌మెంట్ వారిని అడిగితే కోటి గొర్రెలు ఉన్నాయి అన్నారు. ఎస్.కె.ఎస్. ప్రకారం చూస్తే 44 లక్షల చిల్లర గొర్రెలు ఉన్నాయి. వాటిని 50 లక్షలుగా తీసుకుంటున్నాము. 88 లక్షల గొర్రెలను రెండు సంవత్సరాలకు కొనిస్తున్నాము. దానికి ఆల్‌రెడీ ఎంక్వైరీ చేశాము. మనకు బార్డర్‌లో ఉన్న 6, 7 రాష్ట్రాల నుంచి పుష్కలంగా అందుబాటులో ఉన్న గొర్రెలను తీసుకు రాబోతున్నాము. గతంలో గొర్రెల యూనిట్లను ఇస్తే దందాలు చేసే వారు. ఈ ఊరి గొర్రెలను ఈ ఊరిలోనే ఇస్తారు. ఈయన అమ్మినట్టు, ఆయన కొన్నట్టు ఫోటోలు దిగాలి. అవినీతి చోటుచేసుకోవాలి, డబ్బులు జేబులో వేసుకొని పోవాలి. మన రాష్ట్రం గొర్రెలను మనం కొనము. కచ్చితంగా ఈ గొర్రెలను ప్రక్క రాష్ట్రాల నుంచి కొంటాము. అడిషనాలిటీ రావాలి. ఇంపోర్ట్ తగ్గాలి. పూర్తిగా దీన్ని పారదర్శకంగా పెట్టి ఎక్కడా ఒక్క రూపాయి కూడా అవినీతి జరగకుండా చూడాలనేది మంత్రి గారి ఆలోచన. ఆ కార్యక్రమాలు వివరిస్తున్నారు. ఆ విధంగా కొని పంపిణీ చేస్తాము. అలా మల్టిప్లై అయిన గొర్రెలు ఇప్పుడున్న 50 లక్షలు, మేము కొనిచ్చే 88 లక్షల గొర్రెలు మొత్తం కోటీ ముప్పై ఐదు లక్షల పై చిలుకు గొర్రెలు అయితే రెండు సంవత్సరాల తరువాత ఈ తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కోట్ల యాభై లక్షల గొర్రెలు తయారౌతాయి. యాభై లక్షలు పక్కకు పెట్టినా నాలుగు కోట్ల గొర్రెలు. ఐదు వేల రూపాయలకు ఒక్క గొర్రె అమ్ముకున్నా తెలంగాణ యాదవుల కులం దగ్గర రూ.20 వేల కోట్ల ఆస్తి సమకూరుతుంది. This is the way of stirring up of the Rural Economy of Telangana. This is the Vision of Economy of Government of Telangana. మానవ వనరులకు కొంచెం ఆర్థిక వనరులను జత చేసి పాలసీని తీసుకువస్తే అంత పెద్ద మొత్తంలో సంపద ఈ రాష్ట్రంలో సృష్టించబడుతుంది. ఇది చెప్పడానికి సాహసం కావాలి. We should be dare enough to dream. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి నేను ఢిల్లీకి వెళుతున్నా కచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలోనే అడుగు పెడతానని ఒకనాడు నేను చెప్పాను అలాగే అడుగు పెట్టాను. ఈరోజు తమరి ద్వారా గౌరవ సభ్యులకు, గౌరవ ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలోని యాదవులు భారతదేశంలోనే అత్యంత ధనిక యాదవులుగా అభివృద్ధి చెందుతారు. ఈ టి.ఆర్.ఎస్. ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం భారత దేశానికి ఒక రోల్‌మోడల్ కాబోతోందని నేను తెలియజేస్తున్నాను. ఆ లక్ష్యాన్ని సాధించి చూపిస్తాము. ఆ లక్ష్య సాధనకు యంగ్ అండ్ డైనమిక్ మినిస్టర్ కూడా ఉన్నారు, కచ్చితంగా ప్లాన్‌ను ఇంప్లిమెంట్ చేసి చూపిస్తాము.

**2.50 మ.** మత్స్యపరిశ్రమ నిమిత్తము ఆర్థిక శాఖ మంత్రి బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు చేయబోతున్నారు. గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మత్స్య శాఖకు నిధులు కేటాయింపుచేసి, చేపలు పడతారనే చిన్న మాటను మత్స్య పరిశ్రమగా కనపడే విధంగా చేయబోతున్నామని తెలియజేస్తున్నాను. గంగపుత్రులు, బెస్తవాళ్లు, గూన్లోళ్లు, ముదిరాజులు అందరూ కలిసి నలభై లక్షల మంది ఉన్నారు. వీరందరికీ మత్స్యపరిశ్రమలో ఉపాధి పరిపూర్ణంగా కలిగే విధంగా, కొన్ని వేల కోట్ల రూపాయలు ఆదాయం తెచ్చిపెట్టే విధంగా ఆ పరిశ్రమను తీర్చిదిద్దబోతున్నాము. బడ్జెట్ కేటాయింపుల విషయాలను మంత్రి గారు సభ ముందు ప్రతిపాదించబోతున్నారని తెలియజేస్తున్నాను.

తమరు, ఆర్థిక శాఖమంత్రి గారు ఇద్దరూ బి.సి వర్గానికి చెందినవారు, అదే విధంగా బిసి వర్గాలకు సంబంధించిన రెప్రజెంటేషన్స్‌ను నాకు పంపారు. రజక, నాయి బ్రాహ్మణులు, ఒక ఆధునాతనమైన పద్ధతుల్లో అనాగరికంగా కాకుండా గ్రామీణ దృశ్యాలను మార్చే విధంగా అనేక పథకాలను రేపు ఆర్థిక శాఖమంత్రి సభ ముందుకు తేబుతున్నారని తెలియజేస్తున్నాను. ఎమ్.బి.సి. (మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాస్)ల వారు సుమారు డెబ్బై నుంచి ఎనభై లక్షల మంది జనాభా ఉన్నారు. దీనిలో నలభై నుంచి యాభైవేల కులాలు ఉన్నాయి. వీరిని స్వతంత్ర్యం వచ్చిన నాటి నుంచి పట్టించుకున్న

వారు లేరు. వారు మనల్ని కోట్లు ఇవ్వమని అడగడం లేదు. ఆర్థిక శాఖమంత్రిగారు ఈటల రాజేందర్ తమరి అనుమతి తీసుకుని శాసనసభలో మరియు సెక్రటేరియట్‌లోని వారి ఛాంబర్‌లో అన్ని కులాల వారితో మాట్లాడారు. తమ వద్ద కూడా వారి గోడు వెళ్లబోసుకున్నారు. దేశ, రాష్ట్రచరిత్రలో మొట్టమొదటిసారి ఎమ్.బి.సి వారి కోసం ప్రభుత్వం ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, వెయ్యి కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించామని ప్రకటించడం జరిగింది. అన్ని కులాల వారు ఎంతమంది ఉన్నారో, బ్యాంకు టైఅప్ చాలా తక్కువ చేసి ఆదుకోబోతున్నాము. గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రుల వద్దకు వీరు వెళ్లి మొరపెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి గారు ఇన్ని కులాలు ఉంటాయాని వీరిని అవమానం చేశారు. ఉదయంలోపు ప్రెస్ కన్ఫరెన్స్ పెట్టి వారికి నోటీస్ ఇచ్చారు. ఆ పేపర్ కటింగ్స్ కూడా ఉన్నాయని తెలియజేస్తున్నాను. ఆ విధంగా గతంలో వీరిని పట్టించుకోలేదని తెలియజేస్తున్నాను. కాని ఈ రోజు తమరి సూచనల మేరకు, ఆర్థికశాఖ మంత్రి గారి రిక్వెస్ట్ మేరకు అన్ని విజ్ఞాపనలను స్వీకరించి ఒక అవగాహనకు వచ్చాము. వందశాతం ఎమ్.బి.సిలకు న్యాయం జరిగే విధంగా అద్భుతంగా చేస్తామని తెలియజేస్తున్నాను. మా ప్రభుత్వం చెప్పిన విషయాలను చెప్పినట్టు చేసుకు పోతున్నాము.

తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత పరిశ్రమ ఉందనే విషయం అందరికీ తెలుసు. స్వచ్ఛమైన తాటికల్లు తాగితే క్యాన్సర్ రాదని పత్రికల్లో చదువుతున్నాము. ఆంధ్ర ప్రాంతంలో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే దీనిని తాగుతారు. తెలంగాణలో రోజంతా పనిచేసి ఇంటికి వచ్చిన తరువాత ప్రత్యేక ప్రాంతంలో రెండు గ్లాసుల కల్లు త్రాగి పడుకుంటారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చీప్ లిక్కర్ లాబీలకు తలవగ్గి మొత్తం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల గౌడ సోదరుల నోట్లో మన్నుకొట్టి నూరు నుంచి నూటయాభై కల్లు దుకాణాలు మూసివేశారు. ఆనాడు ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం వస్తే వాటిని మరల పునరుద్ధరిస్తామని తెలిపాము. ఆ మాటను నిలబెట్టుకుని వాటిని తెరిపించాము. కాని ఆనాడు వారు చేసిన తప్పుడు ప్రచారమేమంటే, కల్తీ కల్లు తాపి మనుషులను చంపుతున్నారని అన్నారు. రెండు సంవత్సరాల వ్యవధిలో హైదరాబాద్ ప్రాంతంలో ఎవరూ చావలేదు. అంటే లేని అనుమానాన్ని పెట్టి, బద్నామ్ చేసి తెలంగాణలోని ప్రజల నోటి వద్ద కూడు కొట్టేస్తే, ఈ తెలంగాణ కాంగ్రెస్ నాయకులు మౌనం పాటించి, ముఖ్యమంత్రులకు డబ్బాకొట్టారే తప్ప, ప్రజల రిస్క్‌కి రాలేదని తెలియజేస్తున్నాను. కాని మా ప్రభుత్వం వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, అద్భుతంగా దీనిని తీర్చిదిద్దాము. గీత కార్మికులకు కావలసిన వ్యవస్థ గురించి రేపు సభలో ఆర్థిక శాఖమంత్రి తెలుపబోతున్నారు.

ఉద్యమ సమయంలో కరీంనగర్ జిల్లాలో పాదయాత్ర చేసి సిరిసిల్ల ప్రాంత పట్టణం దాటుతున్నప్పుడు, సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని, చావకండని గోడలపై నినాదాలు ఉన్నాయి. సిరిసిల్లలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు చూసి జిల్లా కలెక్టరు రాయించిన నినాదం అధ్యక్షా. 58 సంవత్సరాల స్వతంత్ర్య దేశంలో ఇటువంటి రాతలు గోడలపై రాస్తున్నారని మేము ఏడ్చినాము. ఆ సందర్భంలో నేను కరీంనగర్ ఎమ్.పిగా ఉన్నాను. ఒకే రోజు సిరిసిల్లలో పదకొండు ఆత్మహత్యలు జరిగాయని పత్రికలో వచ్చింది. ఈ ప్రాంతంలో ఎమ్.పి అయినందుకు, నేను సిగ్గు పడుతున్నాను, మనం ఇంతమంది బ్రతికి ఉండి ఏమి చేయలేనందుకు సిగ్గు పడుతున్నానని తెలిపాను. వారి కోసం నిధిని పెడదామని యాభైలక్షల రూపాయలు మా పార్టీ ఫండ్‌లో నుంచి చెక్ ఇచ్చి వారికోసం నిధిని ఏర్పాటు చేశామని తెలియజేస్తున్నాను. ఈ రోజుకి కూడా రివాల్వింగ్ ఫండ్‌లాగా సిరిసిల్లకు వస్తున్నది.

భూదాన్ పోచంపల్లిలో చేనేత కార్మికులు ఒకేరోజు ఏడుగురు చనిపోయారు. నేను పరామర్శించడానికి వెళ్లాను. ఆరోజు తెలుగుదేశం గవర్నమెంట్ ఉంది. రాజకీయాలు పక్కన పెట్టమని చేతులు జోడించి దండం పెట్టి, చనిపోయిన కుటుంబాలకు యాభైవేల రూపాయలు ఇవ్వమని అడిగాను. కాని వారు కనికరించలేదు. మీరు ఇవ్వకపోతే నేను భిక్షాటన చేసిస్తానని తెలిపి, నేను నిజామాబాద్ జిల్లా పర్యటనలో భిక్షాటన చేస్తే మూడు లక్షల యాభైవేల రూపాయలు వచ్చింటే, వాటిని ప్రతి కుటుంబానికి యాభైవేల రూపాయలు అందించి ఆ కుటుంబాలను ఆదుకున్నామని, కాని ఈ తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఆదుకోలేదని తెలియజేస్తున్నాను. కాని వారు ఈ రోజు పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. ఇవన్నీ వాస్తవాలు కావా, ఆనాడు మంత్రి పదవుల్లో ఉండి మౌనం పాటించలేదా? ఈ విషయం నిజం కాదా, ప్రజలకు ఈ విషయాలు తెలియవా అని అడుగుతున్నాను. చేనేత కార్మికుల కోసం అన్ని విషయాలను సంపూర్ణంగా అధ్యయనం చేశాము. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా నిధులను ఆర్థికశాఖ మంత్రి గారు సమకూర్చబోతున్నారు. కార్యక్రమాలను వారు ప్రకటించబోతున్నారు. చేనేత కార్మికులు ఎట్టి పరిస్థితుల్లో ఆత్మహత్యలు చేసుకోకుండా చేనేత, పవర్‌లూమ్స్

సంబంధిత శాఖమంత్రితో, ఆర్థికశాఖమంత్రి గారు విస్తృత చర్చలు జరిపి నిర్ణయాలు తీసుకున్న వాటిని సభ ముందు పెడుతున్నారు. చేనేత కార్మికులకు నా మనవేమిటంటే, మంచి కార్యక్రమాన్ని ఆర్థిక శాఖమంత్రి తీసుకురాబోతున్నారు. అందరూ ధైర్యంగా ఉండండి, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి లేకుండా ఆత్మగౌరవంతో బ్రతికే విధంగా కార్యాచరణ మీ ముందుకు రాబోతోందని, రేపు తీపి కబురు వినబోతున్నారని చేనేత కార్మికులకు మనవి చేస్తున్నాను.

మా ప్రభుత్వం ఏమి మాట్లాడినా, ఏ పనులను చేసినా విమర్శలు చేస్తూ విచిత్రంగా మాట్లాడుతున్నారు. మేము ఇంత క్రియాశీలంగా వెళుతున్నా కూడా ఆ విధంగా మాట్లాడితే అది శోభను, గౌరవాన్ని పెంచుతుందా అని అడుగుతున్నాను. ప్రతిపక్షాలకు ఇష్యూలు లేకుండా పోయాయి. శాసన సభ సమావేశం అంటేనే ఎండిపోయిన వరికంకులు తేవాలి, కరెంటు సమస్యలు తేవాలి, మంచినీళ్లకు బిందెలు పెట్టాలి అది ఒక కథ. విత్తనాల కొరతపై, ఎరువుల కొరతపై మాట్లాడడం గురించి ఒక కథ. కల్తీ విత్తనాలు వస్తే వ్యవసాయ మంత్రి గారు తీవ్రంగా చర్యలు తీసుకుంటున్నారు. కాబట్టి, ఇప్పుడు విత్తనాల కొరత లేదు, కల్తీ విత్తనాలను నివారించాలంటే పి.డి.యాక్ట్ తీసుకురమ్మని నేనే చెప్పాను. ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తాము. తెలంగాణ ఏర్పడి, మా ప్రభుత్వం వచ్చే నాటికి ఈ రాష్ట్రంలో ఉన్న గిడ్డంగులు, గోదాముల యొక్క సామర్థ్యం నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు అధ్యక్షా. దాని వల్ల ప్రొక్యూర్‌మెంట్ ముందు చేయాలి. గతంలో ఎరువుల, విత్తనాలు దుకాణాల ముందు చెప్పుల లైన్లు ఉండేవని పత్రికల్లో వచ్చేవి. రైతులు దాడిచేస్తారని పోలీస్ స్టేషన్లలో ఎరువులు అమ్మారు, విత్తనాల కోసం లాఠీలు వేయడం, వంటి తప్పుడు వ్యవహారాలు మీరు చేశారు. ఈ రోజు మేము ఆ లోపాన్ని సరిదిద్దాము.

3.00 మ.

ఆనాడు రాష్ట్రంలో గోదాముల సంఖ్య 176 ఉంటే ఇప్పుడు రాష్ట్రంలో గోదాముల సంఖ్య 330 ఉన్నాయి. ఆనాడు వాటి సామర్థ్యం 4 లక్షల మెట్రిక్ టన్నులుండేది. మేం నాబార్డ్ నుంచి రూ.1000 కోట్లు అప్పు తీసుకొని వాటి నిర్మాణాలను ఏప్రిల్ మాసానికల్లా పూర్తి చేసుకుని మరొక 17 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని కలుపుకొని ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని గోదాముల సంఖ్య పాతవి, కొత్తవి మొత్తం కలుపుకొని 21 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములు ఉన్నాయి. ఇంత క్వాంటమ్ జంప్ తీసుకున్నాం కాబట్టి ఎండాకాలంలో దేశంలో ఎక్కడా ఒత్తిడి లేని సమయంలో ఎరువులను బఫర్‌స్టాక్ పెడుతున్నాము. వారం, పది రోజుల క్రితమే పోచారం శ్రీనివాస్ రెడ్డి గారికి ఫోన్‌చేసి ఎరువుల గురించి అలసత్వం వహించకుండా బఫర్ స్టాక్ రెడీ చేయమని చెప్పాను. This should become a practice అని కూడా చెప్పాను. అందుకే మా ప్రభుత్వంలో ఎరువుల కొరత లేదు. ప్రతిపక్షాలకు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కనిపించవు. నిన్న ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు మాట్లాడుతూ గ్రోత్ మీద అనుమానం ఉన్నదని అన్నారు. నేను దీని గురించి గత సమావేశాలలో కూడా చెప్పాను. My humble request to all the political friends let us not curse our youngest State. చిల్లర రాజకీయాల కోసం మన రాష్ట్రానికి శాపాలు పెడితే అది లాంగ్‌రన్‌లో మంచిది కాదని చెప్పాను. మళ్లీ వారికి నేను అప్పీల్ చేస్తున్నాను. వారు ఏం చేస్తారనేది వారి విజ్ఞతకు వదిలేస్తున్నాను.

కులవృత్తులకు సంబంధించి అనేక రకాల పథకాలను సిద్ధం చేశాం, వాటిని సభలో ఆర్థిక శాఖామంత్రిగారు చెబుతారు. అదే విధంగా సంక్షేమ రంగం కింద పెన్షన్‌లు ఇస్తున్నామని చాలాసార్లు చెప్పుకున్నాం, నిన్న గవర్నర్ గారు కూడా చెప్పారు. ప్రజల సంక్షేమం మీద ఎవరికెంత ప్రేమ ఉన్నదంటే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 29 లక్షల మందికి ఇస్తే మా ప్రభుత్వం వచ్చాక 36 లక్షల మందికి పెన్షన్‌లు ఇస్తున్నాము. అంటే మా ప్రభుత్వం 7 లక్షల మందికి అదనంగా పెన్షన్‌లను చెల్లిస్తున్నంటే వారి దృష్టిలో ఇది సంక్షేమం కాదా అని అడుగుతున్నాను.

కాంగ్రెస్ ప్రభుత్వ 58 సంవత్సరాల పరిపాలనలో బీడి కార్మికులకు భృతి ఇవ్వాలని ఎప్పుడూ ఆలోచించలేదు. కానీ మా ప్రభుత్వం మాత్రం 3 లక్షల 70వేల మంది బీడి కార్మికులకు భృతి అందిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్‌ల కోసం ఖర్చు పెట్టింది రూ.835 కోట్లయితే ఇప్పుడు రూ.4వేల 729 కోట్లు ఖర్చు పెడుతున్నాము.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

కేజి టు పీజి పథకం కింద సుమారు 400 మిషనరీ స్కూళ్లను ప్రారంభించడం జరిగింది. ప్రతిపక్షాలు మాట్లాడితే కేజి ఏది అని అంటారు. అధ్యక్షా, ఒక మొక్క నాటితే అది సంవత్సరానికి సుమారు ఒక ఫీటు పెరగాలి కానీ అలా కాకుండా ఒకటే సంవత్సరంలో పది ఫీట్లు పెరిగితే అది మొక్క కాదు రాక్షసి అవుతుంది. బాధ్యత ఉన్న వ్యక్తులయితే బాధ్యతతో మాట్లాడతారు. కేజి ఏదంటే అంగన్‌వాడీ స్కూళ్లు, ప్రైమరీ స్కూళ్లు కేజి విద్య కాదా అని అడుగుతున్నాను. రెసిడెన్షియల్ స్కూల్‌కి వచ్చే అమ్మాయి గానీ అబ్బాయి గానీ ఏ

తరగితిలో వస్తారనేది కూడా ప్రతిపక్షాలు ఆలోచించుకోవాలి. మేం బాధ్యతతో ఉన్నాం కాబట్టే వీటన్నింటి గురించి విచారించి చేశాము. విద్యార్థులు హోంసిక్ కావద్దు, అనారోగ్యానికి గురికావద్దంటే వారిని ఒక సర్టెన్ ఏజి నుంచి రెసిడెన్షియల్ స్కూల్‌కి తీసుకురావాలి. చిన్న పిల్లలప్పుడు అంగన్‌వాడీ సెంటర్లు మొదటి కేర్ తీసుకుంటాయి. ఆ తరువాత ప్రైమరీ స్కూళ్లు కేర్ తీసుకొని కోచింగ్ ఇంప్రూవ్ చేస్తాయి. ఆ తరువాత అయిదవ తరగతి నుంచి వాళ్లు రెసిడెన్షియల్ స్కూళ్లకి వస్తారు. కానీ ఈ రాష్ట్రాన్ని 40 సంవత్సరాలు పరిపాలించిన పార్టీ మాట్లాడాల్సిన మాటలేనా అనేది ప్రజలు గుర్తించాలి.

బిసి సబ్‌ప్లాన్‌ను 40 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలులోకి తేలేకపోయింది? నిన్న గవర్నర్ గారు ప్రసంగిస్తుంటే ఒకాయన వెనకనుంచి కూస్తున్నాడు. బిసిల మీద కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు వలకబోసిన ప్రేమ ఎంత అంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మొత్తం బిసి రెసిడెన్షియల్ స్కూళ్లు వానాకాలం బాపతే కాకుండా కేవలం 19 స్కూళ్లు మాత్రమే ఏర్పాటు చేశారు. కానీ మా మంత్రి జోగురామన్నగారి ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకొని ఒకటే సంవత్సరంలో 119 రెసిడెన్షియల్ స్కూళ్లు అంటే ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఈ అకడమిక్ సంవత్సరం నుంచే ప్రారంభించబోతున్నాము.

అదే విధంగా అంబేద్కర్ గారి 125వ జయంతిని పురస్కరించుకొని ఎస్.సి రెసిడెన్షియల్ స్కూళ్లు గతంలో మొత్తం 134 ఉంటే ఈ సంవత్సరం 161 కొత్త రెసిడెన్షియల్ స్కూళ్లను కడియం శ్రీహరిగారి ఆధ్వర్యంలో అనౌన్స్ చేసి కొన్ని ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి. మరి కొన్ని ఈ అకడమిక్ ఇయర్‌లో ప్రారంభించబోతున్నాము. ఇందులో 131 గురుకుల పాఠశాలలు, 30 మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలను ప్రారంభించడం జరిగింది. సమాజంలో ఇప్పటికి కూడా కొంత మంది దుర్మార్గులు దళిత అమ్మాయిలు చదువుకుందామంటే పట్టణాలలో వారికి రూములు అద్దెకు ఇవ్వడం లేదనే బాధను గమనించి ఆ దళిత అమ్మాయిలు చదువుకోవాలనే ఉద్దేశంతో 30 మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు అంటే ప్రతి రెవెన్యూ డివిజన్‌కు ఒక కళాశాల ఉండే విధంగా ఇప్పటికే ప్రారంభించాము. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో 68 రెవెన్యూ డివిజన్లున్నాయి. ప్రతి రెవెన్యూ డివిజన్‌కొక మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ఉండే సీట్లు కాకుండా అదనంగా ఇంకొక 50 సీట్లు ఇతర కళాశాలలో చదువుకునే దళిత అమ్మాయిలు కూడా అక్కడ ఉండేందుకు హాస్టల్ వసతి కల్పించాలని నిర్ణయించి అమలు చేయబోతున్నాము. ఎస్.టిల కోసం గతంలో ఉన్నవాటికి అదనంగా 51 రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేశాము.

మైనారిటీలకు సంబంధించి గత పాలకులు వారి ఓట్లు ఉపయోగించుకున్నారు తప్ప వారిని పట్టించుకోలేదు. చరిత్రలోనే మొదటిసారిగా 201 రెసిడెన్షియల్ పాఠశాలలను మైనారిటీల కోసం ప్రారంభించిన ఘనత టీఆర్ఎస్ పార్టీకే దక్కుతుంది. వారి పిల్లలు మంచి భోజనం తింటూ, మంచి మ్యాట్రెస్ మీద పడుకొని, హై స్టాండర్డ్ ఇంగ్లీష్ మీడియంలో చదువుతారని వారి జీవితంలో అనుకోలేదు, తెలంగాణ ప్రభుత్వం గొప్ప వరం ప్రసాదించిందని మైనారిటీలు కళ్లలో నీళ్లు పెట్టుకొని చెబుతున్నారు. అదే విధంగా ముస్లిం మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్, ఎస్.టిల కోసం చెప్పిన రిజర్వేషన్‌లకు సంబంధించి కమిషన్‌లు వేశాం. మతపరమైన రిజర్వేషన్‌లు ఇవ్వలేం, రిలీజియస్ బేస్ రిజర్వేషన్ ఉండదు. ఆర్థిక,సామాజిక వెనుకబాటుతనంతోనే రిజర్వేషన్‌లు కల్పించబడతాయని మన రాజ్యాంగం చెబుతున్నది. ముస్లింల విషయంలో అధ్యయనం చేయమన్నాం. సుధీర్ఘ కాలం అధ్యయనం చేసి సుధీర్ కమిటీ రిపోర్టు ఇచ్చింది. గతంలో సచార్ కమిటీ రిపోర్టు ఇచ్చింది. ఇంకా చాలా రిపోర్టులు ఉన్నాయి. వెనుకబాటుతనాన్ని అధికారికంగా బిసి కమిషన్ తేల్చాలి కాబట్టి సుధీర్ కమిషన్ ఇచ్చిన రిపోర్టును బిసి కమిషన్‌కి అప్పజెప్పాము. వారొక వరుస అధ్యయనం కూడా చేశారు. ప్రస్తుతం అది జిల్లాల పర్యటనలో ఉన్నది. బహుశా రాబోయే వారం రోజులలో వారు రిపోర్టు ఇవ్వబోతున్నారు.

3.10 ప. అన్ని జిల్లాలు తిరిగి అక్కడి పరిస్థితులను కమిషన్ గమనించింది. ఈ శాసన సభ సమావేశాలు ముగిసేలోపు, ఎస్టీ రిజర్వేషన్, ముస్లిమ్ వెనుకబాటుతనానికి సంబంధించిన బిల్లులను పాస్ చేయబోతున్నామని సంతోషంగా మనవిచేస్తున్నాను. ఇక్కడ చట్టం చేసి, భారత రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో పెట్టమని, తమిళనాడుకు ఎటువంటి వసతి కేంద్రప్రభుత్వం ఇచ్చిందో, అదే వసతిని మనకు కూడా కల్పించే విధంగా కేంద్రంపై పోరాటం చేయబోతున్నాము. అందుకు అన్ని రాజకీయ పార్టీలు కలిసిరావాలని మనవిచేస్తున్నాను. జాతీయ రహదారులకు సంబంధించి, మేము చాలా చేశాము, మీరేమి చెయ్యలేదని మాట్లాడారు. మేము చేశామో లేదో ప్రజలు నిర్ణయించాలి. 58 సంవత్సరాల సమైక్య రాష్ట్రపాలనలో, కాంగ్రెస్, తెలుగు దేశం ప్రభుత్వాల హయాంలో సాధించిన నేషనల్ హైవేస్ 2527 కిమీ అధ్యక్షా. మేము కేవలం రెండున్న సంవత్సరాలలో 2872 కిమీ మేరకు నేషనల్ హైవేస్ సాధించాము. అప్పుడు సగటు

రేటు 2.80 కిమీ ఉంటే ఇప్పుడు 4.70 కిమీ ఉంది. నేషనల్ ఆవరేజ్ రేట్ చూస్తే, 3.81 కిమీ ఉంది. అప్పుడు, నేషనల్ ఆవరేజ్ కంటే ఒక్క శాతం బిలో ఉన్నాము. ఇప్పుడు, నేషనల్ ఆవరేజ్ కంటే వన్ పర్సెంట్ అబౌ ఉన్నాము. 4.7 పర్సెంట్‌కి మన ఆవరేజ్ రేటు పెరిగింది. ఇవన్నీ మనం చేసినట్లా చేయనటా? 2500 కిమీ మేరకు జాతీయ రహదారులు 58 సంవత్సరాలలో వస్తే, కేవలం రెండున్నర సంవత్సరాలలో 2872 కిమీ మేరకు నేషనల్ హైవేస్ సాధించాము. ఇంకొక 1500 కిమీలకు సంబంధించి ప్రతిపాదనలు పంపించాము. అందుకు సంబంధించి పోరాటాలు చేస్తామని మనవిచేస్తున్నాను. పుణ్యాత్ములు చాలా పుణ్యం కట్టుకొని వెళ్లారు. అర్ధాకలితో కాంట్రాక్ట్ లెక్చరర్లతో, కాంట్రాక్ట్ డాక్టర్లతో, కాంట్రాక్ట్ నర్సులతో, సెకెండ్ ఏఎన్ఎమ్‌లతో పనిచేయించుకున్నారు. ఎంటెంటో పేర్లు పెట్టారు, ఆ పేర్లకు మొక్కాలి. అవుట్ సోర్స్ అని, ఇన్‌సోర్స్ అని, మన్ను సోర్స్ అని, మశానం సోర్స్ అని పేర్లు పెట్టారు. నిజంగా, టెంపరరీగా, వారం పది రోజుల్లో లేక నెల రోజుల్లో పని చేయించుకున్నారంటే ఫరవాలేదు. సంవత్సరాల తరబడి పనిచేయించుకున్నారు. మనం చిన్నగా ఉన్నప్పటి నుండీ చూస్తున్నాము. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో ఎన్ఎమ్ఆర్‌లు అని అనేవాళ్లు. లైన్లు గుంజే వాళ్లు, వైర్లు గుంజేవాళ్లు, పోల్స్ ఎక్కే వాళ్లు ఉండేవారు. జూనియర్ లైన్ మ్యాన్లని, లైన్ మ్యాన్లని, సబ్‌స్టేషన్లలో పనిచేసే వాళ్లు, ఆపరేటర్స్ ఈ విధంగా రకరాల జాబ్స్ చేసే వాళ్లున్నారు. అట్లాంటి వాళ్లు మొత్తం 24 వేల మంది ఉద్యోగస్తులున్నారు. నేను విద్యుత్ సంస్థల అధికారులతో మాట్లాడాను. సగం కడుపుకే అన్నం పెట్టే విధంగా పనిచేయించుకోవడం కరెక్ట్ కాదు. వాళ్లను రెగ్యులరైజ్ చేయమని చెప్పాను, చేస్తున్నారు, వాళ్ల రెగ్యులరైజ్ కాబోతున్నారు. మనం ఉద్యమం చేసే కాలంలో హోమ్ గార్డులకు రూ. 3000 జీతం ఉండేది. ఆ రోజు నేనే ఒక సభలో అన్నాను. హోమ్‌గార్డుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. మినిమమ్ వేజ్ కూడా ఇవ్వకుండా పనిచేయించుకుంటున్నందుకు ముఖ్యమంత్రి మీద ఎందుకు మినిమమ్ వేజెస్ యాక్ట్ ప్రకారం కేసు ఎందుకు పెట్టకూడదని అన్నాను. దానితో అప్పుడున్న ప్రభుత్వం ఆగమేఘాల మీద వాళ్ల జీతాన్ని ఆరు వేల రూపాయలకు పెంచారు, మళ్లీ తరువాత ఎనిమిది వేల రూపాయలకు పెంచారు. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే, నేను, వాళ్ల జీతాలను పన్నెండు వేల రూపాయలకు పెంచాను. ఆ జీతం కూడా సరిపోదు. 22 వేల మంది హోమ్‌గార్డులలో 9-10 వేల మంది హైదరాబాదులో పనిచేస్తున్నారు. ఆ జీతంతో వారు ఎలా బతకాలి? ఇంటి కిరాయి కట్టుకోవాలి, బస్‌పాస్ తీసుకోవాలి, ఇంక భార్యకేమి పెట్టాలి, ఎట్లా బతకాలి అధ్యక్షా? అందుకోసమే హోంగార్డులను కూడా రెగ్యులరైజ్ చేయబోతున్నాము. రెగ్యులర్ ఎంప్లాయిస్‌కి ఇచ్చే జీతాలు త్వరలోనే వారిని ఇవ్వబోతున్నాము. నేను డీజీపి గారికి చెప్పాను. పోలీసు ఉన్నతాధికారులు ఈ విషయంలో సమీక్ష చేస్తున్నారు. షార్ట్ పీరియడ్‌లో ఒక డెసిషన్ తీసుకుంటాము. బహుశ : ఈ అసెంబ్లీ సమావేశాలలోనే నేను ప్రకటన చేస్తాను. ఇక వీఆర్ఏలు అధ్యక్షా. ఘనత వహించిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వాళ్లకు వెట్టి అని డెసిగ్నేషన్ పెట్టారు. దానిని నిర్మూలించాము, ఆ పేరు తీసేసాము, ఆదేశాలిచ్చాము. ఇప్పుడు వెట్టి లేదు, బిట్టి లేదు. గౌరవ ప్రదంగా వీఆర్ఏలు అని పిలమని చెప్పాము. వాళ్ల జీతాలు కూడా పెంచాము. అంగన్ వాడీ వర్కలకు, ఐకెపి సూపర్‌వైజర్లకు జీతాలు పెంచాము. మన మహిళా సంఘాలు పటిష్టంగా పనిచేస్తున్నాయి. వాళ్లకు సహకరించే సహాయకులున్నారు. మహిళా సమాఖ్యలకు సహకరించే సహాయకులకు అయిదు వేల రూపాయల జీతం వచ్చే విధంగా వాళ్ల జీతాలను కూడా పెంచాము. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తున్నాము. కాంగ్రెస్ నాయకులు పైకి ఒకటి మాట్లాడతారు, చేసేది ఇంకొకటి చేస్తారు. సింగరేణి డిపెండెంట్ ఎంప్లాయిస్‌కు ఉద్యోగాలిచ్చే పద్ధతిని కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు కలిసి ముంచేసాయి. తెలుగుదేశం గవర్నమెంట్, కాంగ్రెస్ గవర్నమెంట్ డిపెండెంట్ ఉద్యోగాలను రద్దు చేశారు. కార్మిక సంస్థల సాక్షిగా వాళ్ల సహకారంతో సింగరేణి సంస్థలోని డిపెండెంట్ ఉద్యోగాలకు కతం పట్టిన ఘనత కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలది. వాళ్లు సమ్మెలు చేశారు, ఎమి చేసినా వినలేదు. మొన్న మేము ఈ ప్రభుత్వంలో వాటిని పునరుద్ధరించాము. పునరుద్ధరిస్తే, దాని మీద ఇన్‌డైరెక్ట్‌గా కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు. వాళ్లకు ఉద్యోగాలు వస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది కాబట్టి ఆ విధంగా చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగస్తులను రెగ్యులరైజ్ చేస్తున్నాము. కడియం శ్రీహరి గారు ఆదేశాలిచ్చారు. రెగ్యులరైజేషన్ ప్రక్రియ మొదలుపెట్టారు. దాని మీద కూడా కాంగ్రెస్ పార్టీకి చెందిన అనుబంధ సంస్థలు కోర్టుకు వెళ్లి స్టే తెస్తారు. ఆ కాంట్రాక్ట్ లెక్చరర్లు గాంధీ భవన్ ముందు ధర్నాలు చేస్తారు. అమ్మ పెట్టద్దు, అడుక్కు తిననివ్వదు అన్నట్లుంది. మీరున్ననాడేమో సగం కడుపుకి పెట్టారు, మేము రెగ్యులరైజ్ చేస్తామంటే, దాన్ని అవ్వనివ్వకుండా స్టేలు తీసుకొస్తున్నారు. ఇది వీళ్ల నీతి. రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టకూడదు. ప్రాజెక్టులు కడితే, నీళ్లు వస్తే మాకు పుట్టగతులు ఉండవని వాళ్లకి తెలుసు. అడుగడుగునా ఇవ్వాళ ప్రాజెక్టులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. మేము అపీల్ చేశాము,

ఇరిగేషన్ మినిస్టర్ గారు కూడా అపీల్ చేశారు. హౌస్‌లో అపీల్ చేశాము, బయట కూడా అపీల్ చేశాము. కాని, అడుగడుగునా అడ్డుకుంటున్నారు. ఎందుకు అడ్డుకుంటున్నారు? ఏమి ఆశించి అడ్డుకుంటున్నారు? మీరు పెట్టిన అడ్వొకేట్లు కాంగ్రెస్ పార్టీ వాళ్లే. కేసులు వేసే వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ వాళ్లే. వాళ్లంతా కాంగ్రెస్ పార్టీ టికెట్ తీసుకొని పోటీ చేసి ఓడిపోయిన వాళ్లు అధ్యక్షా. మా దగ్గర ఇంత పెద్ద లిస్టు ఉంది. నీళ్లు తొందరగా రావాలని, కొన్ని అనుమతులు తీసుకొచ్చి ప్రాజెక్టులు స్టార్ట్ చేస్తాము. వీలైనంత తొందరగా ప్రాజెక్టులు పూర్తి చేసకోవాలని ఆదుర్దగా రైతులకు మేలు జరగాలని ప్రాజెక్టులు స్టార్ట్ చేస్తాము. గ్రీన్ ట్రైబ్యునల్‌కి పెళ్తున్నారు కాంగ్రెస్ పార్టీ వాళ్లు. గ్రీన్ ట్రైబ్యునల్‌కి వెళ్లడంలో మీ ఉద్దేశ్యం ఏమిటి? సదుద్దేశమా? సాంకేతిక అంశం మీద కోర్టుకి వెళ్లి స్టే తెస్తున్నారంటే, టెక్నికల్ గ్రౌండ్ మీద ప్రాజెక్టులు ఆపే ప్రయత్నం చేస్తున్నారంటే మీకు రైతుల మీద ప్రేమ ఉన్నట్లా, రైతుల గొంతు నొక్కుతున్నట్లా? ఏ విధంగా మేము అర్థం చేసుకోవాలి? ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాము. ఫస్ట్ టైమ్ నేను గర్వంగా చెబుతున్నాను. గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రులు నెపాలు పెట్టి, చిన్న కారణాలు పెట్టి పర్యావరణ అనుమతులు రాకుండా, లోప భూయిష్టమైన ప్రతిపాదనలు పెట్టారు. అందువల్లే కదా కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా ప్రాజెక్టులు దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. వీళ్లేమో ఇప్పుడు టెక్నికల్ గ్రౌండ్స్ మీద వాటిని ఆపాలని చూస్తున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొట్టమొదటి సారి,water came on to the land of Mahaboobnagar. నాలుగున్నర లక్షల ఎకరాలకు మహబూబ్‌నగర్‌లో నీళ్లు పారుతున్నాయి. వెయ్యికి పైచిలుకు చెరువులలో నీళ్లు నిండాయి. బీమాకు అంతర్భాగమైన సంగం బండ రిజర్వాయర్ జలకళతో తళతళలాడుతోంది. నేను ఎంఎల్ఏ రామ్మోహన్ రెడ్డి గారి కొడుకు రిసెప్షన్‌కి మక్తల్‌కి వెళ్లినప్పుడు చాలా ఆనందపడ్డాను. బీమా ప్రాజెక్ట్ చరిత్రలో ఊట్కూరు, సంగంబండ రిజర్వాయర్లను ఫస్ట్ టైమ్ నింపాము. నీళ్లు భూమి మీదకు వచ్చాయి. బ్రహ్మాండంగా చెరువులు నింపుకున్నాము. డౌన్‌సౌత్ మహబూబ్‌నగర్ జిల్లాలో ఏడు నియోజకవర్గాలలో ప్రజలు పండుగ చేసుకుంటున్నారు. చెరువులు కళకళలాడుతున్నాయి. నేను చెప్పే మాట అబద్ధమైతే ఏడు నియోజకవర్గాల ప్రజలు శిక్షవహిస్తారు.

3.20 మ. పాలమూరు జిల్లాలో రివర్స్ మైగ్రేషన్ వస్తున్నది. కొల్లాపూర్ మరియు వనపర్తి ప్రాంతంలో చేపలు పట్టడానికి ఇతర రాష్ట్రాల నుంచి కూలీలు వస్తున్నారు. అంటే పాలమూరు జిల్లా నుంచి వలసలు వెళ్లే పరిస్థితి నుంచి ఇతర ప్రాంతాల నుంచి ఉపాధి కోసం వలసలు రావడం జరుగుతున్నది. ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను? రాష్ట్రంలో 80 శాతం ప్రాజెక్టులు వారే కట్టారని కాంగ్రెస్ నాయకులు అంటారు. మరి నీళ్లు ఎక్కడికి పోయాయి? తెలంగాణ రాష్ట్రంలోని కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌ని పండబెట్టి భీమాను ఎండబెట్టి, నెట్టెంపాడును నిర్రనీల్లగబెట్టి భయంకరంగా హంద్రీనీవాను అనంతపురందాకా తీసుకుపోయేందుకు రఘువీరారెడ్డి నడుస్తుంటే ఇదే మహబూబ్‌నగర్ నాయకులు వెళ్లి మంగళహారతులు పట్టారు. వారి జిల్లాలోని కల్వకుర్తి, నెట్టెంపాడును పండబెట్టి రఘువీరారెడ్డి గారు బ్రహ్మాండంగా హంద్రీనీవాకు నీళ్లు తీసుకపోయేందుకు విజయపాదయాత్ర చేపట్టినప్పుడు కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి డి.కె.అరుణగారు మంగళహారతి పట్టగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క గారు ఆ సమావేశంలో పాల్గొన్నారు. వీటికి సంబంధించిన వీడియో ఫుటేజీలు కూడా ఉన్నాయి. ఆనాడు మేం ప్రాజెక్టుకు అడ్డం పడుతున్నామని వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు మమ్మల్ని అవమానిస్తుంటే ఒక్కరైనా నోరు తెలరిచారా? రాజీనామాలు చేశామని చెప్పి ఇండ్లకి ఫైళ్లు తెప్పించుకొని సంతకాలు చేశారు. ఇవన్నీ వాస్తవాలు కావా అని అడుగుతున్నాను? చివరికి ఈరోజు నేను నిల్చున్న స్థానంలో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిగారు ఇదే స్థానంలో నిలబడి మా టీఆర్ఎస్ ఎమ్మెల్యేల మొఖం మీద "తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వను, ఏం చేసుకుంటారో చేసుకోండి అని అహంకారపూరితంగా మాట్లాడితే టీఆర్ఎస్ వాళ్లు ఫైట్ చేశారు కానీ పౌరుషం ఉన్న ఒక్క కాంగ్రెస్ సభ్యుడు కూడా ఆరోజు రాజీనామా చేయలేదు. ఈ విషయం శాసనసభ రికార్డులలో లేదా? ఈ విధంగా కాంగ్రెస్ సభ్యులు ప్రవర్తించి, మౌనంగా ఉండటం వల్ల, వారియొక్క చేతగానితనం వల్ల వారి పదవుల కోసం ఆత్మాభిమానం చంపుకొని ఉన్నారు కాబట్టే అప్పుడు ఆ పరిస్థితి ఏర్పడింది.

అసత్య ఆరోపణలు, అలవికాని అవినీతి ఆరోపణలు చేసి వారేదో సాధిస్తారనుకుంటే వారేం చేయలేరు. ఆ రకమైన విధానాన్ని ప్రతిపక్షాలు ఇప్పటికైనా మానుకోవాలి. వాస్తవాలను గమనించుకొని ముందుకు సాగాలి. ప్రాజెక్టులు కట్టకుండా ఆపుతామని కోర్టులకు వెళ్లి స్టేలు తెస్తే ఆ స్టేలు కొంత కాలం స్పీడ్ బ్రేకర్‌లాంటివి మాత్రమే. It can be like a small speed breaker. కేవలం వేగాన్ని

తగ్గిస్తాయి కానీ మొత్తం ప్రాజెక్టును ఆపలేదు. ఆరు నూరైనా సరే వందకు వంద శాతం ప్రతిపక్షాలు ఎన్ని హర్డిల్స్ క్రియేట్ చేసినా సరే ప్రాజెక్టులను పూర్తి చేస్తాము. ప్రతిపక్షాల సంగతి ప్రజలకు ఇప్పటికే అర్థమైంది. ఇంకా బడ్జెట్ చర్చలలో ప్రతిపక్షాల బండారం పూర్తిగా బయటపెడతాం. ఎవరు ఏ కేసు ఏ కోర్టులో వేశారు, కేసు వేసిన వ్యక్తి ఎవరనే వివరాలన్నీ మా దగ్గర ఉన్నాయి. ఇరిగేషన్ శాఖ మంత్రిగారు అన్ని విషయాలను చెబుతారు. ఇటువంటి చర్యల ద్వారా ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి పొందడం సాధ్యం కాదు.

డబుల్ బెడ్‌రూం ఇండ్లు మేం చెప్పిన ప్రకారం కచ్చితంగా రెండు లక్షల ఇండ్లు వందశాతం కట్టిస్తాము. ఇప్పుడు నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. దీని గురించి ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి లేదు. కచ్చితంగా డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు జరుగుతాయని ప్రజలకు నేను ఈ సభ ద్వారా హామీనిస్తున్నాను. ఏదైనా చేయాలంటే కల్పన ఉండాలి, చేయగలగాలి, సాహసం కూడా కావాలి. అద్భుతమైన పరిపాలనా సంస్కరణలను మా ప్రభుత్వం తీసుకొచ్చింది. నాకు తెలిసి 21 కొత్త జిల్లాలను ఏ రాష్ట్రంలో కూడా ఒకేసారి చేయలేదు. విడతలు విడతలుగా చేస్తారు. 21 కొత్త జిల్లాలు, 28 కొత్త రెవెన్యూ డివిజన్లు, 127 కొత్త మండలాలు, 5 పోలీస్ కమీషనరేట్లు, 23 పోలీస్ సబ్ డివిజన్లు, 28 సర్కిల్ కార్యాలయాలు, 94 నూతన పోలీస్ స్టేషన్‌లు కూడా ప్రభుత్వం ప్రారంభించింది. ప్రజలకు పరిపాలన చేరువకు తీసుకెళ్లాలని, సుపరిపాలన అందించాలనే ఉద్దేశంతో అద్భుతమైన పరిపాలనా సంస్కరణలు తీసుకున్నాం, దీనికి బ్రహ్మాండమైన ప్రజాదరణ, ప్రజల ఆశీస్సులు లభిస్తున్నాయి.

అధ్యక్షా, ఖమ్మం జిల్లాలోని భక్తరామదాసు ప్రాజెక్టే మా ప్రభుత్వ పనితీరుకు, చిత్తశుద్ధికి నిదర్శనం. ఒకటే సంవత్సరంలో అద్భుతమైన పద్ధతిలో ప్రాజెక్టును పూర్తి చేశాం. కరువుతో మలమలలాడిన పాలేరు నియోజకవర్గంలో బ్రహ్మాండమైన ఆదరణ కనబడుతున్నది. ఇప్పుడు మన డిజిపిగా మరియు హైదరాబాదు నగర పోలీస్ కమీషనర్‌గా ఉన్న మహేందర్ రెడ్డిగారు ఆ ప్రాంతవాసి. ఆ ప్రాంతం ఎంత కరువుతో అల్లాడిందనేది చూసిన వ్యక్తి. కాబట్టి నేను ఆ ప్రోగ్రాం ఇనాగ్యురేషన్‌కి వెడుతుంటే వారు కూడా నాతో వస్తానని అడిగినప్పుడు ఎందుకు మహేందర్‌రెడ్డి గారూ అని అడిగితే నా సొంతూరు కూడా అక్కడే. 40 సంవత్సరాలలో 35 సంవత్సరాలు కరువును అనుభవించిన ఆ ప్రాంతవాసుల గోస నాకు తెలుసు. కాబట్టి మా కోసం కట్టిన ప్రాజెక్టును ఇనాగ్యురేషన్ చేస్తుంటే నేను కూడా మీతోబాటు వచ్చి మా ప్రజల మధ్య ఆనందాన్ని పంచుకుంటానని వారు కూడా నాతో వచ్చారు. అంటే ఆ పాలేరు నియోజకవర్గ ప్రజలు ఎంత తహ,తహలాండింద్రో, ఎంత కరువుతో అల్లాడింద్రో ఈరోజు వాళ్ల కరువు దరిదాపుల్లో లేకుండా పోయిందని తెలియజేస్తున్నాను. ఇది మా ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం.

ఇరిగేషన్‌కి సంబంధించి ప్రతిపక్షాలు ఎక్కడ ఏది దొరికితే అది అబద్ధాలు చెబుతున్నారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పేరే రంగారెడ్డి ఎత్తిపోతల పథకం. పాత రంగారెడ్డి జిల్లాలో లక్ష్మీదేవిపల్లిలో ఉన్నటువంటి కొందుర్తి మండలం 670 మీటర్ల ఎత్తులో ఉంటుంది. ఆ కొందుర్తి మండలాన్ని పట్టుకొని కొందుర్గు, షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, ఇతర మండలాలు 600 మీటర్ల ఎత్తులో ఉన్నాయి. కాబట్టి వాళ్లకి పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా పోయేటటువంటి డిండి ప్రాజెక్టు ద్వారా శివన్నగూడెం నుంచి ఇబ్రహీంపట్నం చెరువు నింపడానికి మహేశ్వరం, కందుకూరు మండలాలకు సాగునీరు తెచ్చేందుకు ఇరిగేషన్ మంత్రిగారు సమగ్రమైన ప్రణాళికను సిద్ధం చేశారు. టెండర్ల ప్రక్రియ కూడా త్వరలోనే ప్రారంభించబోతున్నాము. అనంతసాగర్ ప్రాజెక్టు కట్టి ప్రస్తుతం వికారాబాద్ జిల్లాగా ఉన్నటువంటి తాండూరు, వికారాబాద్, పరిగి, చేవెళ్ల నియోజకవర్గాలకు కూడా నీళ్లు తీసుకొస్తున్నాము. వెరసి తెలంగాణ రాష్ట్రం చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా ప్రతి నియోజకవర్గానికి నీళ్లొచ్చే విధంగా ఒక అద్భుతమైన ప్రయత్నం జరుగుతున్నది. రంగారెడ్డి జిల్లా ప్రజలు గానీ వికారాబాద్ జిల్లా ప్రజలు గానీ కాంగ్రెస్ మరియు ఇతర పక్షాలు చెబుతున్న మోసపూరిత ప్రచారాలను నమ్మొద్దు. కచ్చితంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు నీళ్లు రాబోతున్నాయి. ప్రతిపక్షాలు ఎన్ని ఆటంకాలు సృష్టించినా ఇరిగేషన్ ఫలాలు ప్రజలకు త్వరలోనే అందబోతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయి. వీలైనంత తొందరలో పూర్తి చేస్తాము. ప్రతిపక్షాలు కొన్ని ప్రాజెక్టుల నిర్మాణాలకు సంబంధించి స్టేలు తెచ్చారు. వాటిని తప్పకుండా అధిగమిస్తాము. పాలమూరు ఎత్తిపోతల పథకంలో కూడా స్టేలు తెచ్చి ఇబ్బందులు పెడుతున్నారు. I have to place it on record. స్టేలు తెచ్చినా కేవలం కొన్ని మాసాలు మాత్రమే అడ్డుకోగల్గుతారు తప్ప పూర్తిగా ఆపలేరు.

రాష్ట్ర ప్రజానీకానికి నేను చేసే మనవి ఏమిటంటే నిబద్ధతతో రాజకీయ అవినీతిరహితంగా వందశాతం రాష్ట్రం యొక్క అన్ని రకాల అభ్యున్నతే ధ్యేయంగా కోటి ఎకరాలు సస్యశ్యామలమై పచ్చని పంటలతో కుకులాడే విధంగా తెలంగాణ రాష్ట్రం ఉండటంతోబాటు 24 గంటలు

వెలుగుజిలుగులతో కరెంట్ సప్లై చేసే దిశగా కార్మిక, కర్షక సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆర్థికమంత్రిగారు బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారు. చిత్తశుద్ధితో దానిని మేం నెరవేర్చబోతున్నాం. ఏది ఏమైనా కష్టపడి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం కాబట్టి ఇష్టపడి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో మేం ఉన్నాము. మాకు ప్రజల ఆశీస్సులు ఉన్నంతవరకు అదే నిబద్ధతతో కొనసాగుతాం.

ముఖ్యంగా నిరుద్యోగ యువతకు చెప్పేదేమిటంటే తెలంగాణ రాష్ట్రం సాధించింది నా ఒక్కడి కోసం కాదు. యువత కోసమే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. రాబోయే రోజులలో లక్ష ప్రభుత్వోద్యోగాలు తప్పనిసరిగా రాబోతున్నాయి. ఈ ఒక్క సంవత్సరమే బడ్జెట్ కేటాయింపులలో 50వేల కొత్త ఉద్యోగులను రిక్రూట్ చేసుకుంటే వారికి జీతాలు చెల్లించే విధంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేశాము. కాబట్టి 2019లోపే నిరుద్యోగులకు లక్ష ఉద్యోగాలు సమకూర్చబడతాయి, అనవసరంగా యువకులు నిరాశకు గురి కావద్దని మనవిచేస్తూ గౌరవ శాసనసభ్యులు గవర్నర్ గారికి ధన్యవాదాలు తెలిపే ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

## 3.30 మ. | గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానమునకు సవరణల గురించి

**MR. SPEAKER:-** There are 11 amendments given notice of by Sri Sunnam Rajaiah on Motion of Thanks to the Governor's Address and they are deemed to have been moved.

**SRI SUNNAM RAJAIAH:-** Sir, I beg to move:

Add the following at the end —

"It is, however, regretted that no mention has been made in the address about the trampling of basic democratic right of the citizens to protest in the State capital by not permitting any protest action at "Dharna chowk" near Indira Park and public meetings in places like Nizam College ground; and shifting the venues to the outskirts of the Hyderabad city within a radius of 20 km from the Legislative Assembly".

**SRI SUNNAM RAJAIAH:-** Sir, I beg to move:

Add the following at the end —

"It is, however, regretted that no mention has been in the address about earmarking of funds for the welfare of Backward Classes, Minority Communities and handicapped based on their proportion in the state population by special arrangement as in case of SCs/STs under the new budget dispensation".

**SRI SUNNAM RAJAIAH:-** Sir, I beg to move:

Add the following at the end —

"It is, however, regretted that no mention has been made in the address about the proposed action for comprehensive social development including women in the State".

**SRI SUNNAM RAJAIAH:-** Sir, I beg to move:

Add the following at the end —

"It is, however, regretted that no mention has been made in the address about the action taken or proposed to be taken to implement legislation for debt relief of farmers and rural artisans in the State in view of their continuing distress and suicides, on the model of Kerala Farmer's Debt Relief".

**SRI SUNNAM RAJAIAH:-** Sir, I beg to move:

Add the following at the end —

"It is, however, regretted that no mention has been made about the payment of drought relief funds released by the Central Government".

**SRI SUNNAM RAJAIAH:-** Sir, I beg to move:

Add the following at the end —

"It is, however, regretted that no mention has been made about the redesigning of ongoing Irrigation projects and its consequences and failure of the Government to complete Land acquisition for the projects as per the 2013 Central Land Acquisition, Rehabilitation and Resettlement of Displaced persons Act in view of reluctance of Hon'ble President to accord approval for the Amendment Bill passed by the State Legislature".

**SRI SUNNAM RAJAIAH:-** Sir, I beg to move:

Add the following at the end —

"It is, however, regretted that no mention has been made in the address about the action contemplated to create social reservations as substantial public finances and Government concessions are involved".

**SRI SUNNAM RAJAIAH:-** Sir, I beg to move:

Add the following at the end —

"It is, however, regretted that no mention has been in the address about the demonetization of high value currency and its adverse effects on state revenues and people in the state including on the informal sector and on unorganized wage workers in the state".

**SRI SUNNAM RAJAIAH:-** Sir, I beg to move:

Add the following at the end —

"It is, however, regretted that no mention has been made about the action taken and time frame to regularize the services of temporary, contract and outsourced workers in the state".

**SRI SUNNAM RAJAIAH:-** Sir, I beg to move:

Add the following at the end —

"It is, however, regretted that no mention has been made about the steps contemplated to regulate fee charged by the corporate hospitals and in private educational institutions in the state to protect people from unbridled collection of exorbitantly high charges".

**SRI SUNNAM RAJAIAH:-** Sir, I beg to move:

Add the following at the end —

"It is, however, regretted that no mention has been made in the address about sickness of industries in a large measure and consequential loss of employment".

**MR. SPEAKER:-** Amendments moved. The question is:

Add the following at the end —

"It is, however, regretted that no mention has been made in the address about the trampling of basic democratic right of the citizens to protest in the State capital by not permitting any protest action at "Dharna chowk" near Indira Park and public meetings in places like Nizam College ground; and shifting the venues to the outskirts of the Hyderabad city within a radius of 20 km from the Legislative Assembly".

Add the following at the end —

"It is, however, regretted that no mention has been in the address about earmarking of funds for the welfare of Backward Classes, Minority Communities and handicapped based on their proportion in the state population by special arrangement as in case of SCs/STs under the new budget dispensation".

Add the following at the end —

"It is, however, regretted that no mention has been made in the address about the proposed action for comprehensive social development including women in the State".

Add the following at the end —

"It is, however, regretted that no mention has been made in the address about the action taken or proposed to be taken to implement legislation for debt relief of farmers and rural artisans in the State in view of their continuing distress and suicides, on the model of Kerala Farmer's Debt Relief".

Add the following at the end —

"It is, however, regretted that no mention has been made about the payment of drought relief funds released by the Central Government".

Add the following at the end —

"It is, however, regretted that no mention has been made about the redesigning of ongoing Irrigation projects and its consequences and failure of the Government to complete Land acquisition for the projects as per the 2013 Central Land Acquisition, Rehabilitation and Resettlement of Displaced persons Act in view of reluctance of Hon'ble President to accord approval for the Amendment Bill passed by the State Legislature".

Add the following at the end —

"It is, however, regretted that no mention has been made in the address about the action contemplated to create social reservations as substantial public finances and Government concessions are involved".

Add the following at the end —

"It is, however, regretted that no mention has been in the address about the demonetization of high value currency and its adverse effects on state revenues and people in the state including on the informal sector and on unorganized wage workers in the state".

Add the following at the end —

"It is, however, regretted that no mention has been made about the action taken and time frame to regularize the services of temporary, contract and outsourced workers in the state".

Add the following at the end —

"It is, however, regretted that no mention has been made about the steps contemplated to regulate fee charged by the corporate hospitals and in private educational institutions in the state to protect people from unbridled collection of exorbitantly high charges".

Add the following at the end —

"It is, however, regretted that no mention has been made in the address about sickness of industries in a large measure and consequential loss of employment".

(PAUSE)

The motion was negatived and the amendments were lost.

**MR. SPEAKER:-** The question is:

"That an Address be presented to the Governor as follows:-

That the Members of Telangana Legislative Assembly assembled in this Seventh Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Legislative Assembly on 10-03-2017."

(PAUSE)

The Motion was adopted and the Address was presented.

**MR. SPEAKER:-** The House is adjourned to meet at 11.30 a.m., on the Monday, the 13th March, 2017.

(Then the House adjourned at 3.32 p.m., to meet again at 11.30 a.m., on the Monday, the 13th March, 2017.)

**“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**